www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 16- 12 - 2024 | సంపుటి : 21 | సంచిక : 88 | పేజీలు : 12 + 12 | వెల : రూ. 7/-


Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## వైసీపీ హయాంలో రాష్ట్రం తిరోగమనం

### ఏపీ సీఎం చంద్రబాబు

**అమరావతి, (నినాదం:**

ప్రజలకు మంచి చేసే వ్యక్తులను, చెడు చేసే నాయకులను ఎప్పుడూ గుర్తించుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలను కోరారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం తిరోగమనంలో పయనించిందని ఆరోపించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.



AP CM CBN

స్ఫూర్తినిచ్చిన నాయకులను గుర్తుపెట్టుకుంటూనే 2014-19లో టీడీపీ అందించిన పాలనను గుర్తించుకోవాలని సూచించారు. 2019-24వరకు ఉన్న వైసీపీ అన్ని రంగాలను నిర్వీర్యం చేయడంతో పాటు టీడీపీ చేపట్టిన అభివృద్ధిని ప్రభుత్వం పక్కనపెట్టిందని విమర్శించారు. అమరావతిని, పోలవరాన్ని వైసీపీ నాశనం చేసిందని పేర్కొన్నారు.

2019లో వైఎస్ జగన్ ప్రజల నెత్తిన చెయ్యిపెట్టి, ఆస్తులే రాయించుకునే పరిస్థితి తీసుకొచ్చారని ఆరోపించారు. గత ఐదేళ్లు రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కేంద్రంలో ఏపీ పరపతి పెరిగింది కాబట్టి అప్పుడప్పుడు ఆర్థికంగా సహాయం చేస్తూ ఆక్సిజన్ అందిస్తున్నారని వివరించారు. ఆ సహాయం కూడా లేకపోతే అనేక ఇబ్బందులు వచ్చేవని అన్నారు. ఇంకా పేదవానికి ఏవిధంగా న్యాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. త్యాగాలు చేసిన నాయకులను చూసినప్పుడు ఇబ్బందులు అధిగమించడం కష్టం కాదని అన్నారు. దేశాన్ని ఐకమత్యంగా ఉంచడం కోసం పోరాడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్, సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో చిరుత సంచారం

**శ్రీశైలం:** శ్రీశైలంలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. శ్రీశైలం జలాశయం సమీపంలో రోడ్డు పక్కన గోడపై కూర్చొని చిరుత కనిపించింది. అటువైపుగా వెళ్తున్న వాహనదారులు ఒక్కసారిగా చిరుతను చూసి ఉలిక్కిపడ్డారు. మరికొందరు ప్రయాణికులు రోడ్డుపై కూర్చున్న చిరుతపులిని వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు.



2

## ప్రముఖ తబలా ప్లేయర్ జాకీర్ హుస్సేన్ ఇక లేరు

ప్రముఖ తబలా వాద్యకారుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ఇకలేరు. అనారోగ్యంతో అమెరికా శాన్ ఫ్రాన్సిస్కోలోని ఓ ఆసుపత్రిలో చేరిన ఆయన తాజాగా మరణించారు. గత వారం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఇన్నాళ్లు సంగీత ప్రపంచంలో యాక్టివ్‌గా ఉన్న జాకీర్ హుస్సేన్‌కు కోట్లాది మంది అభిమానులు ఉన్నారు.

2



## 2027లోనే ఎన్నికలు..

### అందరూ సిద్ధంగా ఉండాలి : వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి



**అమరావతి, (నినాదం):**

వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి జమిలి ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికల్లో భాగంగా 2027లోనే ఎన్నికలు వస్తాయని, వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపుని చ్చారు. విశాఖ నగరంలో వైసీపీ కార్యాలయం ప్రారంభించిన సంద ర్భంగా పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయని, అసెంబ్లీ, ఎంపీ స్థానాలు పెరుగుతాయన్నారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తారని వెల్లడించారు. గత ఆరు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో ఓడిపోయా మన్న ఆందోళన అవసరం లేదని అన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నాయకులను ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. ఆరు నెలల్లో చంద్రబాబు ప్రభుత్వం 72 వేల కోట్లు అప్పు తెచ్చి సంక్షేమానికి 200 కోట్లు ఖర్చు చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, అరకు ఎంపీ తనూజ రాణి, వరుదు కల్యాణి, బుడి ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.



02

## తిరుమల లడ్డూ కల్తీ కేసులో ...

**హైదరాబాద్ :** తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న కేసులో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. అసలు ఆ నెయ్యి ఏఆర్ డెయిరీ తయారు చేసింది కాదని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తేల్చింది. లడ్డూ ప్రసాదం తయారీకి అవసరమైన నెయ్యిని సరఫరా చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)తో ఒప్పందాన్ని కుదుర్చుకున్న ఏఆర్ డెయిరీ నిర్వాహకులు ఆ ఒప్పందానికి విరుద్ధంగా వైష్ణవి డెయిరీ నుంచి నెయ్యి సేకరించారని, అనంతరం ఆ నెయ్యిని ఏఆర్ డెయిరీ ట్యాంకర్ల ద్వారా టీటీడీకి సరఫరా చేశారని సిట్ అధికారులు గుర్తించారు.

## మొబైల్ నంబర్‌ను బ్లాక్ చేసిందని..

మహిళను హత్య చేసి మూడు ముక్కలుగా నరికిన వ్యక్తి

- పాలిథిన్ బ్యాగ్‌లో గమనించిన స్థానికులు
- అతిఉర్ రెహమాన్ లస్కర్ నిందితుడిగా గుర్తింపు



**కోల్‌కతా:** లైంగిక కోరిక తీర్చలేదన్న ఆగ్రహంతో ఒక వ్యక్తి మహిళను హత్య చేశాడు. ఆమె తల నరకడంతోపాటు మృతదేహాన్ని మూడు ముక్కలుగా కోశాడు.శరీర భాగాలను పలుచోట్ల పడేశాడు. తెగిన తలను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో దర్యాప్తు చేసి చివరకు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం రీజెంట్ పార్క్ ప్రాంతంలో తెగిన మహిళ తల పాలిథిన్ బ్యాగ్‌లో ఉండటాన్ని స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అలాగే శనివారం చెరువు సమీపంలో మహిళ మొండెం, దిగువ భాగాన్ని పోలీసులు కనుగొన్నారు.

కాగా, ఆ ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న 35 ఏళ్ల అతిఉర్ రెహమాన్ లస్కర్ నిందితుడిగా గుర్తించారు. సొంతూరుకు పారిపోయిన అతడ్ని అరెస్ట్ చేశారు. లస్కర్‌ను ప్రశ్నించగా లైంగిక కోరిక తీర్చనందుకు ఆ మహిళను హత్య చేసినట్లు పోలీసులకు చెప్పాడు.మరోవైపు రెండేళ్ల కిందట భర్తను వీడిన 30 ఏళ్ల మహిళ కూలీగా పని చేస్తున్నదని పోలీసులు తెలిపారు. బావ వరుసైన లస్కర్‌తో కలిసి రోజూ పనికి వెళ్లేదని చెప్పారు. అయితే తన కోరిక తీర్చాలని అతడు వేధిస్తుండటంతో అతడి మొబైల్ నంబర్‌ను ఆమె బ్లాక్ చేసిందని అన్నారు. ఆ మహిళ తిరస్కరణ అతడికి కోపం తెప్పించిందని వెల్లడించారు.కాగా, డిసెంబర్ 12న గురువారం సాయంత్రం పని ముగిసిన తర్వాత నిర్మాణంలో ఉన్న భవనంలోకి రావాలని ఆ మహిళను లస్కర్ బలవంతం చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. అక్కడ ప్రతిఘ టించిన ఆమె గొంతు నొక్కి హత్య చేశాడని చెప్పాడు. ఆ తర్వాత మహిళ తల నరకడంతోపాటు శరీరాన్ని మూడు భాగాలుగా కోసి వేర్వేరు ప్రాంతాల్లో పడేశాడని వివరించారు. మహిళ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## చంద్రబాబు విజన్ -2047

## డాక్యుమెంట్ పేరిట మరో డ్రామా



### వైఎస్ జగన్ ట్వీట్

**అమరావతి, (నినాదం:**

ఏపీ సీఎం చంద్రబాబు మరో డ్రామాకు తెర తీశారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడానికి, మాయచేడానికి ఇదొక ఎత్తుగడ వేశారని ట్వీటర్‌లో ఆరోపించారు. చంద్రబాబు విడుదల చేసిన పత్రంలో రాష్ట్రం అవసరాలకు, ప్రజల అవసరాలకు చోటేలేదని, వాస్తవిక దృక్పథం అంతకన్నా లేదని విమర్శించారు. తన మేనిఫెస్టోలో చెప్పినవాటి అమలు మీద ఎప్పుడూ ధ్యాస ఉండదని, ఎప్పుడూ ప్రజలను మోసం చేయడం, ప్రజలను మాయ చేయడం మీదనే తన ధ్యాసంతా ఉంటుందని ఎద్దేవా చేశారు.

1998లో విజన్-2020 పేరిట డాక్యుమెంట్ విడుదల చేయడం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో అదొక చీకటి అధ్యాయమని అన్నారు. రైతుల ఆత్మహత్యలు, పనులకోసం వల సలు,ఉపాధిలేక, ఉద్యోగాల్లేక అష్టక ష్టాలు, వీటన్నింటినీ దాచేసి చంద్రబాబు తన విజన్ చుట్టూ నడిపించిన ప్రచారం అంతా ఇంతా కాదని వెల్లడించారు.స్విట్జర్లాండ్‌కు చెందిన అప్పటి ఆర్థికమంత్రి పాస్కల్ హైదరాబాద్ వచ్చిన సందర్భంలో విజన్ డాక్యుమెంట్లు పేరిట ఇలా అబద్ధాలు చెప్పేవారిని మా దేశంలో అయితే జైలుకో, లేకపోతే ఆస్పత్రికో పంపిస్తామని కామెంట్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 2014లో కూడా విజన్-2029 డాక్యుమెంట్ ప్రచార

➢ 2వ పేజీలో..

## 42 మందితో కొలువు దీరిన ఫడ్నవీస్ క్యాబినెట్..!

02



మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సారథ్యంలోని ప్రభుత్వం 42మంది మంత్రులతో కొలువు దీరింది. ఆదివారం నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. బీజేపీ నుంచి కొత్తగా 19 మంది, ఏక్ నాథ్ షిండే సారథ్యంలోని శివసేన నుంచి 11 మంది, అజిత్ పవార్ ఆధ్వర్యంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నుంచి తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేశారు.

## ఇంట్లో ఆ బాధ్యత తల్లులదే: హోంమంత్రి

**పాలకొల్లు :** ప్రతి ఇంట్లో తల్లి పోలీస్‌గా మారి కుటుంబాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు లో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ ఆడపిల్లలకు చెప్పే జాగ్రత్తలు.. ఇళ్లలో మగపిల్లలకు కూడా చెప్పాలని, అప్పుడే మహిళలపై ఆగడాలు, అరాచకాలు తగ్గిపోతాయని చెప్పారు. గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకోవడం హీరోయిజం కాదని, ఆడపిల్లలను రక్షించిన వాళ్లే అసలైన హీరోలని అనిత పేర్కొన్నారు. పాదయాత్రలో గంజాయి బాధితుల గోడు విన్నప్పుడే నారా లోకేష్ ఉక్కుపాదం మోపాలన్న నిర్ణయం తీసుకున్నారని అనిత వ్యాఖ్యానించారు. గంజాయి, మాదకద్రవ్యాల నివారణకు దేగకన్ను కోసం వేసేందుకే 'ఈగల్' తెచ్చామన్నారు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా దాని వెనుక గంజాయి ఉంటోందని చెప్పారు. యువత కూడా ఆడపిల్లల్లో తల్లిని, చెల్లిని చూడాలని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు.



## పవన్‌కల్యాణ్‌కు వివాహా ఆహ్వానం

పత్రికను అందజేసిన పీవీ సింధు

**అమరావతి, (నినాదం:**



ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కలిశారు. ఆదివారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్‌కల్యాణ్‌ను కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆమె వెంట తండ్రి పి.వి. రమణ ఉన్నారు. పీవీ సింధూ ఈనెల 22న ఉదయ్‌పూర్‌లో వివాహం చేసుకోనున్నారు. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త వెంకట దత్తసాయిని ఆమె వివాహం చేసుకోనున్నారు. ఈ సందర్భంగా ఆమె దేశంలోని ప్రముఖ క్రీడాకారులకు, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులకు , ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## న్యూఢిల్లీ నుంచి కేజ్రీవాల్ పోటీ

ఆప్ తుది జాబితా విడుదల

➢ 2వ పేజిలో..

## సచివాలయంలో మద్యం బాటిళ్లు

మద్యం బాటిళ్లతో ఉన్న బ్యాగ్‌ను లాగుతున్న సిబ్బంది

ఇద్దరు వీఆర్వోల నిర్వాకం


➢ 2వ పేజిలో..

## తేనెటీగల దాడిలో డీఎస్పీకి తీవ్ర గాయాలు..

### ఆస్పత్రికి తరలింపు

02

**అమరావతి :** ఏపీ సీఎం చంద్రబాబు సోమవారం పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా బందోబస్తు కోసం ఆ ప్రాంతానికి వెళ్లిన పోలీసులపై తేనెటీగలు దాడి చేశాయి. ఆదివారం బాంబ్‌స్క్వాడ్ బృందం డీఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.



# 42 మందితో కొలువు దీరిన ఫడ్నవీస్ క్యాబినెట్..!

మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సారథ్యంలోని ప్రభుత్వం 42మంది మంత్రులతో కొలువు దీరింది. ఆదివారం నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. బీజేపీ నుంచి కొత్తగా 19 మంది, ఏక్ నాథ్ షిండే సారథ్యంలోని శివసేన నుంచి 11 మంది, అజిత్ పవార్ ఆధ్వర్యంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నుంచి తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ నెల ఐదో తేదీన సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే..

బీజేపీ నుంచి చంద్రశేఖర్ బవాంకులే, రాధాకృష్ణ విఖే పాటిల్, చంద్రకాంత్ పాటిల్, గిరిష్ మహాజన్, గణేష్ నాయక్, మంగళ్ ప్రభాత్ లోధా, జయ్ కుమార్ రావల్, పంకజ్ ముండే, అతుల్ సేవ్, అశోక్ యూకే, ఆశిష్ షెలార్, శివేంద్ర రాజే భోసలే, జయకుమార్ గోరె, సంజయ్ సావాకరే, నితేష్ రాణే, ఆకాష్ ఫండ్కర్ క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. సహాయ మంత్రులుగా మాధురి మిసాల్, డాక్టర్ పంకజ్ భోయర్, మేఘనా బోర్డికర్ సాకోర్ ప్రమాణ స్వీకారం చేశారు.

నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ- అజిత్ పవార్) నుంచి హసన్ ముశ్రీఫ్, ధనంజయ్ ముండే, దత్తాత్రేయ భార్నే, అదితి తాత్కారే, మాణిక్ రావ్ కొకాటే, నరహరి జీర్వాల్, మాకరాండ్ జాదవ్ పాటిల్, బాబా సాహెబ్ పాటిల్ క్యాబినెట్ మంత్రులుగా, ఇంద్రనీల్ నాయక్ సహాయ మంత్రిగా ప్రమాణం చేశారు.

శివసేన (ఏక్ నాథ్ షిండే) పార్టీ నుంచి గులాబ్ రావ్ పాటిల్, దాదా భుసే, సంజయ్ రాథోడ్, ఉదయ్ సామంత్, శంభురాజె దేశాయ్, ప్రతాప్ సర్నాయక్, భారత్ గోగావాలే, ప్రకాశ్ అబిత్కార్ క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఆశీష్ జైస్వాల్, యోగేశ్ కదమ్ సహాయ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

## ఇంట్లో నిద్రిస్తున్న అక్కాచెల్లెళ్లు.. తొక్కి చంపిన ఏనుగు



భువనేశ్వర్: ఒక పూరిగుడిసెపై ఏనుగు దాడి చేసింది. భయపడిన పెద్దలు అక్కడి నుంచి పారిపోయారు. అయితే ఆ ఇంట్లో నిద్రిస్తున్న అక్కాచెల్లెళ్లను ఆ ఏనుగు తొక్కి చంపింది. ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బోనాయి అటవీ డివిజన్ తామడ పరిధిలో ఒక ఏనుగు సంచరిస్తున్నది. ఆదివారం తెల్లవారుజామున కాంతపల్లి గ్రామంలోని పూరింటిపై అది దాడి చేసింది. కొంత భాగాన్ని ధ్వంసం చేసింది. ఆ ఏనుగును చూసి ఆ ఇంట్లోని పెద్దలు భయంతో అక్కడి నుంచి పారిపోయారు. అయితే ఇంట్లో నిద్రిస్తున్న అక్కాచెల్లెళ్లను ఆ ఏనుగు తొక్కి చంపింది.

## మద్యం మత్తులో బ్లేడుతో దాడి.. ఇద్దరికి తీవ్ర గాయాలు



**కృష్ణా:** మద్యం సేవించిన ఓ వ్యక్తి బ్లేడుతో దాడి చేయగా.. ఇద్దరు వ్యక్తులు గాయపడిన ఘటన కృష్ణా జిల్లాలో చోటు చేసుకుంది. పెడన పట్టణంలో పేరిశెట్టి చరణ్ అనే వ్యక్తి మద్యం మత్తులో బ్లేడు తో ఇద్దరు వ్యక్తులపై దాడికి తెగబడ్డాడు. అదే గ్రామానికి చెందిన బెనర్జీ, శివలతో ఘర్షణ పడిన చరణ్ తాగిన మత్తులో బ్లేడుతో ఇద్దరిపై దాడి చేశాడు. ఇది చూసిన స్థానికులు చరణ్ ను అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని.. గాయపడిన వారిని అంబులెన్స్ లో స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం నిందితుడు చరణ్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని పెడన పోలీసులు తెలిపారు.

## న్యూఢిల్లీ నుంచి కేజ్రీవాల్ పోటీ


### ఆప్ తుది జాబితా విడుదల



**న్యూఢిల్లీ,** త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) 38 మంది అభ్యర్థులతో ఆదివారం తుది జాబితాను విడుదల చేసింది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ స్థానం నుంచి పోటీ చేస్తుండగా ముఖ్యమంత్రి అతిశీ గతంలో పోటీ చేసిన కల్కాజీ స్థానం నుంచే పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ ఎక్స్ ద్వారా బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఆ పార్టీకి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరూ లేరని ఆయన ఎద్దేవా చేశారు. తమ పార్టీ పూర్తి విశ్వాసంతో, పూర్తి సన్నద్ధతతో ఎన్నికల్లో పోటీ చేస్తోందని కేజ్రీవాల్ తెలిపారు. బీజేపీకి అవే కొరవడ్డాయని ఆయన విమర్శించారు.

## సచివాలయంలో మద్యం బాటిళ్లు

### మద్యం బాటిళ్లతో ఉన్న బ్యాగ్‌ను లాగుతున్న సిబ్బంది ఇద్దరు వీఆర్వోల నిర్వాకం



**రాజమహేంద్రవరం రూరల్:** మద్యం బాటిళ్లు బ్యాగ్‌లో పెట్టుకుని సచివాలయానికి తీసుకెళ్లిన ఘటన సంఘటన తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం శాటిలైట్ సిటీ గ్రామసచివాలయంలో జరిగింది. ఇద్దరు వీఆర్వోలు వారి క్యాబిన్‌లో మద్యం బాటిళ్లు కలిగి ఉన్నారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి వెళ్లి తనిఖీ చేయగా వాటిని రైతులు తెచ్చారని బుకాయించే ప్రయత్నం చేశారు. రైతులే మద్యం బాటిళ్లు తెచ్చి ఉంటే వారికి ఏ పని చేయడానికి వీఆర్వో లు మద్యం బాటిళ్లు లంచంగా తెప్పించుకున్నారో వారికే తెలియాలి. బాధ్యత గల వీఆర్వోలు మద్యం బాటిళ్లు కలిగి అది కూడా సచివాయలంలో ఉండడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఈ విషయం తెలిసి తహశీల్దార్ వివరణ అ డిగినట్టు తెలిసింది. వీఆర్వోలపై కలెక్టర్ ఎ టువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## బీసీ భవన నిర్మాణాలపై మంత్రి సవిత కీలక ప్రకటన



రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో బీసీ భవనాలు నిర్మిస్తామని మంత్రి( సవిత తెలిపారు. తిరుపతి లో బీసీ బాలిక హాస్టల్ ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం బీసీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఆ భవనాలన్నీ 70 నుంచి 80 శాతం పూర్తయ్యాయని తెలిపారు. అయితే ఆ తరవాత వచ్చిన వైఎస్ జగన్ ప్రభుత్వం ఆ నిర్మాణాలను పట్టించుకోలేదని తెలిపారు. హాస్టళ్ల మరమ్మతులు నిధులు మంజూరు చేయలేదని మండిపడ్డారు. చివరికి విద్యార్థుల డైట్ బిల్లులు కూడా చెల్లించలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

రంగుల రెడ్డికి భవనాలకు రంగుల వేయడంపై ఉన్న శ్రద్ధ హాస్టళ్ల నిర్వహణపై చూపలేదని మంత్రి విమర్శించారు. హాస్టల్ భవనాలకు రంగు మార్చే... పేరు మార్చే...నిర్మాణాలు పూర్తి చేసి ఉంటే బీసీ విద్యార్థులకు ఎంతో మేలు జరిగేదని చెప్పారు. బీసీ ద్రోహిగా జగన్ చరిత్రలో నిలిచిపోయారని మంత్రి సవిత విమర్శించారు. గత ప్రభుత్వం వల్ల అసంపూర్తిగా నిలిచిపోయిన అన్ని బీసీ భవనాలను పూర్తి చేస్తామన్నారు. అలాగే కొత్త జిల్లాల్లోనూ నూతన భవనాలు నిర్మిస్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు.

## ఆ నెయ్యి తయారైంది ఏఆర్ డెయిరీలో కాదు

### తిరుమల లడ్డూ కల్తీ కేసులో కీలక విషయం వెల్లడి

**హైదరాబాద్ :** తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న కేసులో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. అసలు ఆ నెయ్యి ఏఆర్ డెయిరీ తయారు చేసింది కాదని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తేల్చింది. లడ్డూ ప్రసాదం తయారీకి అవసరమైన నెయ్యిని సరఫరా చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)తో ఒప్పందాన్ని కుదుర్చుకున్న ఏఆర్ డెయిరీ నిర్వాహకులు ఆ ఒప్పందానికి విరుద్ధంగా వైష్ణవి డెయిరీ నుంచి నెయ్యి సేకరించారని, అనంతరం ఆ నెయ్యిని ఏఆర్ డెయిరీ ట్యాంకర్ల ద్వారా టీటీడీకి సరఫరా చేశారని సిట్ అధికారులు గుర్తించారు. ఆ ట్యాంకర్లు వెళ్లిన మార్గాలు, టోల్‌గేట్ వద్ద ఆగిన సమయాలు సహా అన్ని ఆధారాలను పక్కాగా సేకరించారు. ఆ వివరాలను ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీబీఐ డైరెక్టర్‌కు వివరించారు. అంతకుముందు వారు తిరుమలలో విస్తృత తనిఖీలు నిర్వహిం చారు. ప్రసాదం తయారీకి సేకరిస్తున్న నెయ్యి, శనగపప్పు తదితర సరుకులతోపాటు వాటి నాణ్యతను పరీక్షించేందుకు ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను పరిశీలించారు. పోటు ఏఈవో మునిరత్నంతో మాట్లాడి రోజువారీ విక్రయాలు, సరుకుల పంపిణీ వివరాలను తెలుసుకున్నారు.

## ప్రముఖ తబలా ప్లేయర్ జాకీర్ హుస్సేన్ ఇక లేరు



ప్రముఖ తబలా వాద్యకారుడు ఉస్తాక్ జాకీర్ హుస్సేన్ ఇకలేరు. అనారోగ్యంతో అమెరికా శాన్ ఫ్రాన్సిస్కోలోని ఓ ఆసుపత్రిలో చేరిన ఆయన తాజాగా మరణించారు. గత వారం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఇన్నాళ్లు సంగీత ప్రపంచంలో యాక్టివ్‌గా ఉన్న జాకీర్ హుస్సేన్‌కు కోట్లాది మంది అభిమానులు ఉన్నారు.

జాకీర్ హుస్సేన్ ఎవరు?

జాకీర్ హుస్సేన్ ప్రసిద్ధ తబలా వాద్యకారుడు, ఆయన మార్చి 9, 1951న బొంబాయిలో (ప్రస్తుతం ముంబై) జన్మించారు. ఆయన తండ్రి ఉస్తాద్ అల్లా రఖా ఖాన్. ఆయన ప్రసిద్ధ తబలా వాద్యకారుడు. తండ్రి దగ్గర తబలా వాయించే కళ నేర్చుకున్నాడు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ఏడేళ్ల వయసులో కచేరీలలో తబలా వాయించడం ప్రారంభించాడు. ముంబైలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. జకీర్ యూనివర్శిటీ ఆఫ్ వాషింగ్టన్ నుంచి సంగీతంలో డాక్టరల్ డిగ్రీని పూర్తి చేశారు.

అవార్డులు, ప్రశంసలు

ఆ తర్వాత జాకీర్ 1991లో ప్లానెట్ డ్రమ్ కోసం డ్రమ్మర్ మిక్కీ హార్ట్‌తో కలిసి పనిచేశాడు. ఇది గ్రామీ అవార్డును గెలుచుకుంది. తరువాత సంవత్సరాల్లో హుస్సేన్ అనేక చిత్రాల సౌండ్‌ట్రాక్‌లకు సహకరించారు. జాకీర్ హుస్సేన్‌కు 1991లో సంగీత నాటక అకాడమీ అవార్డు లభించింది. అట్లాంటాలో జరిగిన సమ్మర్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలకు సంగీతం అందించిన బృందంలో ఆయన కూడా సభ్యుడు. ఆల్-స్టార్ గ్లోబల్ కాన్సర్ట్‌లో పాల్గొనేందుకు 2016లో అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వైట్‌హౌస్‌కి ఆహ్వానించిన తొలి భారతీయ సంగీతకారుడు కూడా. జాకీర్ హుస్సేన్‌కు 1988లో పద్మశ్రీ, 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్‌ను కూడా భారత ప్రభుత్వం ప్రదానం చేసింది.

సినిమాల్లో కూడా..

శశికపూర్‌తో కలిసి హాలీవుడ్ సినిమాలో నటించిన జాకీర్ హుస్సేన్ పలు సినిమాల్లో నటించారు. ఆయన 1983 బ్రిటీష్ చిత్రం హీట్ అండ్ డస్ట్‌లో యాక్ట్ చేశారు. శశికపూర్ కూడా ఈ సినిమాలో పనిచేశారు. జాకీర్ హుస్సేన్ 1998లో సాజ్ చిత్రంలో కూడా యాక్ట్ చేశారు. ఈ చిత్రంలో ఆయన సరసన షబానా అజ్మీ నటించింది. ఈ చిత్రంలో షబానా ప్రేమికుడి పాత్రలో జాకీర్ హుస్సేన్ నటించారు. మొఘల్-ఎ-ఆజం (1960) చిత్రంలో సలీం తమ్ముడిగా జాకీర్ హుస్సేన్‌కు కూడా ఆఫర్ వచ్చింది. ఆ సమయంలో అతని తండ్రి దానిని ఆమోదించలేదు. తన కొడుకు సంగీతంపై మాత్రమే దృష్టి పెట్టాలని అనుకున్నాడు.

## శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

### ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**నివాళులర్పించిన నాయకులు, అధికారులు... పలుచోట్ల సేవా కార్యక్రమాలు, విద్యార్థులకు పోటీల నిర్వహణ**

పొట్టి శ్రీరాములు ప్రాణార్పణతో ఉభయ రాష్ట్రాలలో తెలుగు ప్రజలంతా ఒక్కటిగా స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం కొవ్వూరు ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడు మట్టే ప్రసాద్ అధ్యక్షతన మెయిన్‌రోడ్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటి సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణారావు ముఖ్యఅతిథులుగా పాల్గొని జాతిపిత మహాత్మగాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాలలతో నివాళు లర్పించారు.

'అమరజీవి' వర్ధంతి

కొవ్వూరు, : పొట్టి శ్రీరాములు ప్రాణార్పణతో ఉభయ రాష్ట్రాలలో తెలుగు ప్రజలంతా ఒక్కటిగా స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం కొవ్వూరు ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షుడు మట్టే ప్రసాద్ అధ్యక్షతన మెయిన్‌రోడ్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటి సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణారావు ముఖ్యఅతిథులుగా పాల్గొని జాతిపిత మహాత్మగాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు.



అనంతరం వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మా ట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరా ములు చేసిన త్యాగం ఎన్నటికి మరువరానిది. 1952లో మద్రాసులో బలుసు సాంబమూర్తి నివాసంలో శ్రీరాములు చేపట్టిన దీక్ష ఫలితంగానే ఆం ధ్రప్రదేశ్ ఏర్పాటు అయ్యిందన్నారు. పొట్టి శ్రీరా ములు, మహాత్మగాంధీ, అల్లూరి సీతారామరాజు, బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయులంతా జాతీ య నాయకులని, వారందరికీ కులాల ముద్ర వేయడం దురదృష్టకరమన్నారు. ఆర్యవైశ్య సం ఘం నాయకుడు మద్దుల సత్యనారాయణ మా ట్లాడుతూ పొట్టి శ్రీరాములు మరణించిన రోజు డిసెంబరు 15ను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, దాయన రామకృష్ణ, పెనుమాక జయరాజు, కొల్లేపర శ్రీనివాస్, తుమ్మలపల్లి రమేష్, మద్దుల నాని, కోణాల కిషోర్, నాళం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విజయవంతంగా విశాఖ నేవీ మారథాన్

### 15వేల మంది హాజరు



**అమరావతి :** భారత నౌకాదళం ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో విశాఖ ఆర్కే బీచ్‌రోడ్‌లో ఆదివారం నిర్వహించిన 9వ వైజాగ్ నేవీ మారథాన్ 2024 విజయ వంతం అయ్యింది. ఈ మారథాన్‌లో సుమారు 15 వేల మంది స్థానికులు, ఇతర రాష్ట్రాలు, 9 దేశాల నుంచి వచ్చిన మారథాన్ క్రీడకారులు పాల్గొన్నారు. నిర్వాహ కులు నాలుగు విభాగాల్లో 42, 21,10,5 కి. మీల మారథాన్ నిర్వహిం చగా క్రీడాకారులు ఉత్సా హంగా పాల్గొన్నారు. ఈస్టర్న్ నేవల్ కమాండ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్ జెండాను ఊపి మారథాన్ ప్రారంభించారు. మార థాన్‌లో గెలిచిన విజేతలకు రూ. 10 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ అడ్మిర్ రాజేశ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య జీవన ప్రమాణాలు పెంచేందుకు మారథాన్ లాంటీ పోటీలు ఎంతగానో ఉపయోగపడు తాయని అన్నారు. అందరూ ఆరోగ్య కరంగా ఉన్నప్పుడు ఆరోగ్య సమాజాన్ని తయారు చేసుకోవచ్చని సూచించారు.

## శ్రీశైలంలో చిరుత సంచారం



**శ్రీశైలం:** శ్రీశైలంలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. శ్రీశైలం జలాశయం సమీపంలో రోడ్డు పక్కన గోడపై కూర్చొని చిరుత కనిపించింది. అటువైపుగా వెళ్తున్న వాహనదారులు ఒక్కసారిగా చిరుతను చూసి ఉలిక్కిపడ్డారు. మరికొందరు ప్రయాణికులు రోడ్డుపై కూర్చున్న చిరుతపులిని వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. చిరుత సంచారం నేపథ్యంలో స్థానికులు, శ్రీశైలం క్షేత్రానికి వచ్చే భక్తులు భయాందోళనలకు గురవుతున్నారు.శ్రీశైలంలో ఇటీవల చిరుత సంచారం ఎక్కువైంది. ఇటీవల ఆర్టీసీ బస్టాండ్, ఏఈవో నివాసానికి సమీపంలో కూడా చిరుత కనిపించిందనే వార్తలు వైరల్‌గా మారాయి. ఈ క్రమంలో భక్తులతో పాటు స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ, దేవస్థానం ఉన్నతాధికారులు సూచించారు. స్థానికులు రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లొద్దని సలహానిచ్చారు. మరోవైపు నంద్యాల జిల్లా మహానంది క్షేత్రంలోనూ చిరుత సంచరం కలకలం రేపుతోంది. గాజులపల్లి సమీపంలో స్థానికులకు చిరుత కనిపించింది. దీంతో వారు వెంటనే పోలీసు సమాచారం అందించారు. దీనిపై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించామని.. అధికారులు బోను ఏర్పాటు చేసే వరకు స్థానికులు, యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒంటరిగా తిరగవద్దని హెచ్చరించారు.

## తేనెటీగల దాడిలో డీఎస్పీకి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు

**అమరావతి :** ఏపీ సీఎం చంద్రబాబు సోమవారం పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా బందోబస్తు కోసం ఆ ప్రాంతానికి వెళ్లిన పోలీసులపై తేనెటీగలు దాడి చేశాయి. ఆదివారం బాంబ్‌స్క్వాడ్ బృందం డీఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.పోలీసులు పోలవరం స్పిల్‌వే గేట్ వద్ద తనిఖీ చేస్తుండగా తేనెటీగలు డీఎస్పీపై దాడి చేశాయి. దీంతో అతడికి తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. కాగా ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది.ఎన్నికల్లోనూ ప్రధాన హామీలో ఒక్కటైన పోలవరం జాతీయ ప్రాజెక్టు పోలవరానికి కేంద్రం అత్యధికంగా నిధులు ఇస్తుండడంతో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకుంది.ప్రతి వారం ప్రాజెక్టును సందర్శిస్తానని అధికార పగ్గాలు చేపట్టిన చంద్రబాబు ఆరు నెలల కాలంలో రెండోసారి సోమవారం ప్రాజెక్టుకు వెళ్లనున్నారు. జనవరి 2 నుంచి ప్రారంభించబోయే కొత్త డయాఫ్రం వాల్ పనుల గురించి ప్రాజెక్టు వద్ద అధికారులను అడిగి తెలుసుకోనున్నారు. 2016 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఇదివరకే ప్రభుత్వం ప్రకటించింది

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ..

### శ్రీవారి దర్శనానికి 18 గంటల సమయం



**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీవారి దర్శనానికి 18 గంటలకు పైగా సమయం పడుతోంది. ఉచిత సర్వదర్శనం కోసం 22 కపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టైమ్‌స్లాటెడ్ దర్శనాల కోసం 9 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉండగా.. దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. నిన్న తిరుమల శ్రీవారిని 72,962 మంది భక్తులు దర్శించుకున్నారు. 30,645 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక్కరోజులో 3.37 కోట్ల హుండీ ఆదాయం వచ్చింది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం తెలుగు విద్యార్థిని మృతి మరో ఇద్దరికి గాయాలు



**వాషింగ్టన్:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భారత్‌కు చెందిన తెలుగు విద్యార్థిని మరణించగా, మరో ఇద్దరు గాయపడ్డారు. టెనస్సీ రాష్ట్రంలోని మెంఫిస్ నగరంలో శుక్రవారం అర్థరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వారి వాహనం, మరో వాహనం ఢీకొనడంతో భారత్‌కు చెందిన 26 ఏండ్ల నాగ శ్రీ వందన పరిమళ గాయపడింది. ఆమెను దవాఖానలో చేర్చగా అక్కడ మృతి చెందింది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా తెనాలికి చెందిన ఆమె యూనివర్సిటీ ఆఫ్ మెంఫిస్‌లో ఎంఎస్ చేస్తున్నది. గాయపడిన పవన్, నిఖిత్‌ల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. రెండు వాహనాల్లో ఒకటి వేగాన్ని నియంత్రించుకోలేక మరో వాహనాన్ని ఢీకొనడంతోనే ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు తెలిపారు.

## చంద్రబాబు విజన్ -2047

ఆర్భాటంగానే మిగిలిపోయిందని విమర్శించారు.తన పరిపాలనలో మొత్తం 3 విజన్లు ప్రకటించిన చంద్రబాబు చిరస్థాయిగా నిలిచిపోయే పని ఒక్కటంటే ఒక్కటి కూడా చేయలేదని దుయ్యబట్టారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను గంగలో కలిపిన పాలకుడిని చీటర్ అంటారు కాని, విజనరీ అంటారా? అని ప్రశ్నించారు. విజన్-2047 ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లు చేస్తానంటూ చంద్రబాబు కట్టుకథ చెబుతున్నాడని ఆరోపించారు.రాష్ట్రంలో నెలకొన్న సమస్యలకు వైసీపీ దీర్ఘకాలిక పరిష్కారం చూపుతూ అసమానతలు రూపుమాపి, అందరికీ సమాన అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధి దిశగా అనేక చర్యలు తీసుకుందని వెల్లడించారు. పేదలకు ప్రవేశపెట్టిన పథకాలు తొలగించి మరింత పేదవాళ్లుగా చంద్రబాబు తయారు చేస్తున్నాడని విమర్శించారు.

# అప్పుడు ప్రణబ్‌ని ప్రధానిని చేసి ఉంటే..

# మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు..!



కాదని వ్యాఖ్యానించారు. తన రాజకీయ జీవితం, జాతీయ పరిణామాలపై కొత్తగా పుస్తకం రాసిన మణిశంకర్ అయ్యర్..

**హైదరాబాద్, డిసెంబర్15 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్.. సొంత పార్టీ నాయకత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మలి విడత యూపీఏ ప్రభుత్వంలో ప్రణబ్ ముఖర్జీని ప్రధానిగా, డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను రాష్ట్రపతిని చేయాల్సిందని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రణబ్ ముఖర్జీని ప్రధానిని చేసి, మన్మోహన్ సింగ్‌ను రాష్ట్రపతిని చేసి ఉంటే 2014లో అవమానకర రీతిలో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలయ్యేది సంచలన విషయాలు పేర్కొన్నారు. 2013లో దేశంలో సుపరిపాలన లేనందు వల్లే 2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దారుణ ఓటమితోపాటు కేవలం 44 సీట్లకు పరిమితమైందన్నారు. 2012లో రెండు విషాదకర ఘటనలు జరిగాయి. సోనియాగాంధీ అనారోగ్యానికి గురి కావడం ఒకటి. డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు ఆరు బైపాస్ సర్జరీలు జరిగాయి. ప్రభుత్వ సారథి, పార్టీ సారథి లేకపోవడంతో మేమంతా చేష్టలుడిగి ఉన్నాం' అని మణిశంకర్ అయ్యర్ పేర్కొన్నారు. అప్పట్లో పూర్తి శక్తి సామర్థ్యాలు గల నేత ప్రణబ్ ముఖర్జీ అని వ్యాఖ్యానించారు. దేశాభివృద్ధికి భారీ భాగస్వామ్యం అందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను రాష్ట్రపతిని చేసి గౌరవించాల్సిందన్నారు. ప్రణబ్ ముఖర్జీ ప్రధాని అయి ఉంటే 2014 ఎన్నికల్లో ఓటమి పాలైనా కాంగ్రెస్ పార్టీ బలం 144 స్థానాలకు తగ్గేదన్నారు. 2013లో 2జీ కుంభకోణం కేసులో డీఎంకే నేతలు ఏ రాజా, కే కనిమొళి అరెస్టయి జైల్లో ఉన్నారని గుర్తు చేశారు.

# బావతో ప్రేమ వ్యవహారం

- **పెళ్లైన నాలుగు రోజులకే భర్తను చంపిన మహిళ**



**అహ్మదాబాద్, డిసెంబర్15 (నినాదం న్యూస్) :** ఒక మహిళకు తన బావతో ప్రేమ సంబంధం ఉంది. అయితే తల్లిదండ్రుల బలవంతంతో మరో వ్యక్తితో పెళ్లి జరిగింది. ఈ నేపథ్యంలో పెళ్లైన నాలుగు రోజులకే ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించింది. (%ఔశీఎవఅ ఎఱశ్రీశ్రీం చీవఱశ్రీఎ ఖవఎ ఎబంఎ్ఘఅఎ%) దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఈ సంఘటన జరిగింది. అహ్మదాబాద్‌కు చెందిన భావిక్‌కు, గాంధీనగర్‌కు చెందిన పాయల్‌తో ఇటీవల వివాహం జరిగింది. భార్యను తన ఇంటికి తీసుకువచ్చేందుకు శనివారం బైక్‌పై అత్తవారింటికి బయలుదేరాడు. కాగా, భావిక్ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం, ఇంటికి చేరకపోవడంతో అతడి తండ్రికి పాయల్ తండ్రి ఫోన్ చేశాడు. తమ ఇంటికే అతడు బయలుదేరినట్లు తెలిసి ఆ కుటంబమంతా వెతికారు. ఒకచోట రోడ్డుపై పడి ఉన్న భావిక్ బైక్‌ను గుర్తించారు. అయితే వాహనంలో వచ్చిన వ్యక్తులు అతడి బైక్‌ను ఢీకొట్టి కిడ్నాప్ చేసినట్లు స్థానిక వ్యక్తి తెలిపాడు. దీంతో పాయల్ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. మరోవైపు పెళ్లైన నాలుగు రోజులకే భావిక్ కిడ్నాప్ కావడంతో పాయల్‌పై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఆమె మొబైల్ కాల్ డేటా పరిశీలించిన తర్వాత గట్టిగా ప్రశ్నించారు. దీంతో బావ కల్పేష్‌తో ప్రేమ వ్యవహారం ఉన్నట్లు పాయల్ తెలిపింది. తన తల్లిదండ్రులు భావిక్‌తో పెళ్లి చేయడంతో ప్రియుడితో చెప్పి కిడ్నాప్ చేయించి చంపించినట్లు చెప్పింది. కాగా, పాయల్ సమాచారంతో కల్పేష్ ఆచూకీని ట్రాక్ చేసిన పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. మరో ఇద్దరితో కలిసి భావిక్‌ను కిడ్నాప్ చేసి, వాహనంలో గొంతునొక్కి హత్య చేసినట్లు అతడు తెలిపాడు. ఆ తర్వాత సమీపంలోని కాలువలో మృతదేహాన్ని పడేసినట్లు చెప్పాడు. దీంతో భావిక్ మృతదేహాన్ని పోలీసులు వెలికి తీశారు. కల్పేష్, మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. పాయల్‌ను అదుపులోకి తీసుకున్నారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీజేపీ నేత పర్వేశ్ వర్మ కీలక వ్యాఖ్యలు


**- కేజ్రీవాల్‌పై పోటీకి సిద్ధమని స్పష్టీకరణ..!**



ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ కూడా పోటీ చేస్తామని ప్రకటించడంతో ఆ సీటుపై భారీ అంచనాలు నెలకొంటాయని భావిస్తున్నారు.

**ఢిల్లీ, డిసెంబర్15 (నినాదం న్యూస్) :** త్వరలో జరిగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మీద పోటీ చేస్తానని బీజేపీ నేత, మాజీ ఎంపీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ చెప్పారు. న్యూఢిల్లీ సీటు నుంచి తనను అభ్యర్థిగా ఎంపిక చేయాలని బీజేపీని కోరారు. ఇప్పటికే కేజ్రీవాల్‌పై ఢిల్లీ మాజీ సీఎం షీలా దీక్షిత్ కొడుకు సందీప్ దీక్షిత్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధం అని ప్రకటించారు. మరో మాజీ అరవింద్ కేజ్రీవాల్‌ను 11 ఏండ్లుగా ఢిల్లీ ప్రజలు నమ్మి ఆయనకు ఓటేశారు. కానీ వారికి ఆయన ద్రోహం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు డిపాజిట్ గల్లంతయ్యేలా ఢిల్లీ ప్రజలు గుణపాఠం నేర్పనున్నారు' అని పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ తెలిపారు. ఆదివారం ఆప్ తన తొలి అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. న్యూఢిల్లీ సీటు నుంచి అరవింద్ కేజ్రీవాల్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా పోటీ చేస్తానని పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకున్నది. అరవింద్ కేజ్రీవాల్ తనను తాను సామాన్యుడినని చెప్పుకోవద్దన్నారు. అరవింద్ కేజ్రీవాల్ తన బంగళా మరమ్మతుల కోసం రూ.100 కోట్లు ఖర్చు చేశారని గుర్తు చేశారు. మురికివాడల ప్రజలకు వసతులు కల్పిస్తేనే ఆమ్ ఆద్మీ అవుతారని పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ అన్నారు. 2013, 2015 ఎన్నికల్లో షీలా దీక్షిత్‌ను ఓడించిన అరవింద్ కేజ్రీవాల్.. 2020 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సునీల్ కుమార్ యాదవ్‌ను ఓడించారు. వచ్చే ఏడాది ప్రారంభంలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి.

# కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయడం ఇష్టం లేక.. చేతి వేళ్లు నరుక్కున్న వ్యక్తి



**అహ్మదాబాద్, డిసెంబర్15 (నినాదం న్యూస్) :** బంధువుకు చెందిన సంస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఆ జాబ్ పట్ల విసిగిపోయాడు. పని మానేయడంపై తన బంధువుకు చెప్పే ధైర్యం చేయలేకపోయాడు. దీంతో కంప్యూటర్ ఆపరేటర్ పనికి అనర్హుడయ్యేందుకు తన చేతి వేళ్లను నరుక్కున్నాడు. చేతబడి కోసం ఎవరో ఈ పని చేసినట్లు నమ్మించేందుకు ప్రయత్నించాడు. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. 32 ఏళ్ల మయూర్ తారాపరా తన బంధువుకు చెందిన వజ్రాల సంస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఆ పని పట్ల విసిగిపోయిన అతడు జాబ్ మానేయాలనుకున్నాడు. అయితే ఈ విషయాన్ని బంధువుకు చెప్పే ధైర్యం చేయలేకపోయాడు. కాగా, డిసెంబర్ 8న రాత్రి పది గంటల సమయంలో బైక్‌పై స్నేహితుడి ఇంటికి తారాపరా బయలుదేరాడు. అమ్రోలిలోని వేదాంత సర్కిల్ సమీపంలోని రింగ్‌రోడ్ వద్ద బైక్ ఆపాడు. కొనుగోలు చేసిన పదునైన కత్తితో ఎడమ చేతిలోని నాలుగు వేళ్లను నరుక్కున్నాడు. నరుక్కున్న వేళ్లను, కత్తిని ఒక సంచిలో ఉంచి దూరంగా విసిరేశాడు. రక్తం కారకుండా మోచేతి దగ్గర తాడు కట్టుకున్నాడు. ఫ్రెండ్స్‌కు ఫోన్ చేయగా అక్కడకు వచ్చి అతడ్ని హాస్పిటల్‌కు తరలించారు. మరోవైపు బైక్‌పై వెళ్తున్న తనకు కళ్లు తిరగడంతో అక్కడ అచేతనంగా పడిపోయినట్లు పోలీసులకు తారాపరా తెలిపాడు. పది నిమిషాల తర్వాత స్పృహలోకి వచ్చినప్పుడు ఎడమ చేతి నాలుగు వేళ్లు నరికివేయడాన్ని గమనించినట్లు చెప్పాడు. చేతబడి కోసం ఎవరో ఈ పనిచేసినట్లు అనుమానం వ్యక్తం చేశాడు. తారాపరా ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును క్రైమ్ బ్రాంచ్‌కు అప్పగించారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. సాంకేతిక, నిఘా ఆధారాలు సేకరించారు. దీంతో తారాపరానే తన చేతి వేళ్లను నరుక్కున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయడం ఇష్టం లేక ఇలా చేశాడని పోలీస్ అధికారి తెలిపారు. ఒక బ్యాగ్‌లో మూడు వేళ్లు, మరో బ్యాగ్‌లో కత్తిని కనుగొని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

Chola
Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ క్రెడిటార్) **అధీకృత అధికారి** అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) సారాంశం దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేదీ & చెల్లించవల్సిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం.(లు).: LAP1GAO000034612<br>1. శ్రీ/శ్రీమతి జలంధర్ కలకుంట్ల<br>2. శ్రీ/శ్రీమతి ఉమారాణి కలకుంట్ల<br>3. శ్రీ/శ్రీమతి భానుప్రసాద్ కలకుంట్ల<br>ఇరువురి నివాసం: ఇం.నెం. 10-27/5/ఎ/1, రెడ్డి గూడెం, ఆలేరు, ఆలేరు, యాదాద్రి, తెలంగాణ, ఆలేరు-508101 మరియు సర్వే నెం. 1047/సి, ఇం.నెం. 10-27/5/ఎ/1, బ్లాక్ నెం. 10, ఆలేరు గ్రా।। & మం।।, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ, జెఎంజె స్కూల్ దగ్గర, ఆలేరు,-508101. | రూ. 18,00,000/- | 08.12.2024<br>తేది: 26.11.2024 నాటికి రూ. 20,17,895/- (రూపాయలు ఇరవై లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల తొంభై ఐదు మాత్రమే) | జిల్లా పరిషత్ యాదాద్రి భువనగిరి, మండల పరిషత్ ఆలేరు, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా యాదగిరిగుట్ట న్యాయపరిధి క్రింద ఆలేరు మున్సిపాలిటీ పరిధి క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మం।।, ఆలేరు గ్రా।। వద్ద సర్వే నెం. 1047/ఇ, బ్లాక్ నెం. 10 (కొత్త మున్సిపాలిటీ)లోని 637 చ।।గ।।లు లేదా 532.59 చ।।మీ।।ల విస్తీర్ణము కలిగిన ఓపెన్ ప్లాట్ యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** కె. సురేందర్ యొక్క ప్లాటు, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** 20' వెడల్పు రోడ్డు, **పడమర:** 20' వెడల్పు రోడ్డు. |
| 2. | రుణ ఖాతా నం.(లు).: HL02HBD000027844<br>1. శ్రీ/శ్రీమతి సుజాత కుమ్మరిపల్లి<br>2. శ్రీ/శ్రీమతి విఠల్ కుమ్మరిపల్లి<br>ఇరువురి నివాసం: పి.నెం. 525, ఎస్‌పిఎస్ టౌన్‌షిప్, ఎస్‌పిఎస్ టౌన్‌షిప్, హైదరాబాద్, తెలంగాణ-501101 మరియు పి.నెం. 525/పి, దక్షిణం వైపు, సూర్య ప్రకాష్ శాటిలైట్ టౌన్‌షిప్, సర్వే నెం. 108/1 & 108/4, ఎన్నేపల్లి గ్రా।।, వికారాబాద్, వికారాబాద్ ఎస్‌పిఎస్ టౌన్ షిప్, హైదరాబాద్-501101. | రూ. 26,00,000/- | 08.12.2024<br>తేది: 28.11.2024 నాటికి రూ. 28,52,954/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల యాభై రెండు వేల తొమ్మిది వందల యాభై నాలుగు మాత్రమే) | సర్వే నెం. 54 ప్రక్కనే గల ఎల్.పి. నెం. 308/2006/హెచ్‌ఆర్‌ఓ నందు ఉత్తరం నుండి దక్షిణం వరకు: 18.0 అడుగులు మరియు తూర్పు నుండి పడమర వరకు: 55.0 అడుగులు, మొత్తం ఏరియా 990.0 చ।।అ।।లు (110.0 చ।।గ।।లు)కు సమానమైన 91.96 చ।।మీ।।ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 19 యొక్క దక్షిణము భాగము మరియు ఖాళీ ప్లాట్ నెం. 20 ఉత్తర భాగములో 760.0 చ।।అ।।ల నిర్మించబడి ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో కవర్ చేయబడి కొత్త ఆర్‌సిసిడి సగం పూర్తైన గృహం యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఉత్తరంవైపు పోర్షన్ యొక్క ఖాళీ ప్లాట్ నెం. 19, **దక్షిణం:** దక్షిణంవైపు పోర్షన్ యొక్క ఖాళీ ప్లాట్ నెం. 20, **తూర్పు:** పొరుగువారి ప్లాటు, **పడమర:** 40-0 అడుగుల వెడల్పు రోడ్డు. |

**ఈ నోటీసు 20.02.2023 తేదీ గల మునపటి నోటీసుకు బదులుగా పంపబడినది. దీని ద్వారా 20.02.2023 తేదీన SARFAESI చట్టంలోని 13(2) క్రింద జారీ చేయబడిన మునుపటి నోటీసు తక్షణమే ఉపసంహరించబడిందని తెలియజేయడమైనది.**

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే సదరు రుణ మొత్తమును వసూలు చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనఖా పెట్టిన ఆస్తులను స్వాధీనము చేసుకొనడమే కాకుండా అట్టి సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుటకు లేదా సదరు చట్టము మరియు రూల్స్ అనుసరించి అన్ని పరిష్కారములు వినియోగించుకొనుటకు హక్కు కలిగియున్నారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు లేదా సీలు చేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించగలరు మరియు చట్టంలోని తదుపరి సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన ఆస్తులను వారి యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) వ్యవహరించుట నుండి నిరోధించబడినారు /నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పనివేళలో పొందవచ్చును.

**ప్రదేశం:** భువనగిరి, వికారాబాద్, తెలంగాణ
**తేది:** 08.12.2024

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

# ఇంట్లో నిద్రిస్తున్న అక్కాచెల్లెళ్లు..

## - తొక్కి చంపిన ఏనుగు



**హైదరాబాద్, డిసెంబర్15 (నినాదం న్యూస్) :** ఒక పూరిగుడిసెపై ఏనుగు దాడి చేసింది. భయపడిన పెద్దలు అక్కడి నుంచి పారిపోయారు. అయితే ఆ ఇంట్లో నిద్రిస్తున్న అక్కాచెల్లెళ్లను ఆ ఏనుగు తొక్కి చంపింది. ఒక పూరిగుడిసెపై ఏనుగు దాడి చేసింది. భయపడిన పెద్దలు అక్కడి నుంచి పారిపోయారు. అయితే ఆ ఇంట్లో నిద్రిస్తున్న అక్కాచెల్లెళ్లను ఆ ఏనుగు తొక్కి చంపింది. ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బోనాయి అటవీ డివిజన్ తామడ పరిధిలో ఒక ఏనుగు సంచరిస్తున్నది. ఆదివారం తెల్లవారుజామున కాంతపల్లి గ్రామంలోని పూరింటిపై అది దాడి చేసింది. కొంత భాగాన్ని ధ్వంసం చేసింది. ఆ ఏనుగును చూసి ఆ ఇంట్లోని పెద్దలు భయంతో అక్కడి నుంచి పారిపోయారు. అయితే ఇంట్లో నిద్రిస్తున్న అక్కాచెల్లెళ్లను ఆ ఏనుగు తొక్కి చంపింది. కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏనుగు దాడిలో మరణించిన అక్కాచెల్లెళ్లను 12 ఏళ్ల సమియా, మూడేళ్ల చాందినిగా గుర్తించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని అటవీశాఖ అధికారులు తెలిపారు. మంద నుంచి తప్పించుకున్న ఆ ఏనుగును ట్రేస్ చేసి తిరిగి అడవిలోకి పంపేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

# భార్యతో కలిసి ఆప్‌లో చేరిన.. బీజేపీ నేత రమేష్ పెహల్వాన్



**న్యూఢిల్లీ, డిసెంబర్15 (నినాదం న్యూస్) :** బీజేపీ నేత రమేష్ పెహల్వాన్ తన భార్య కుసుమలతతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో ఆదివారం చేరారు. ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వం తీసుకున్నారు. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నేతలు ఆప్‌లో చేరారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు పోటీలో ఉన్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం నాలుగో జాబితాను ఆప్ ఆదివారం విడుదల చేసింది. తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ప్రజాకోర్టు' తీర్పు తర్వాత మాత్రమే తిరిగి ఆ పదవి చేపడతానని అన్నారు. అలాగే కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని తేల్చిచెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

## ఫడ్నవీస్ క్యాబినెట్‌లోకి ధనుంజయ్ ముండే.. పంకజ్ ముండే..

**- నాగ్‌పూర్‌లో మంత్రివర్గ విస్తరణ..!**



**నాగ్‌పూర్, డిసెంబర్15 (నినాదం న్యూస్) :** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. ఆదివారం నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బావంకులె, రాధాకృష్ణ విఖె పాటిల్, ఎన్సీపీ నేత హసన్ ముష్రిఫ్ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణం చేశారు. ఫడ్నవీస్ క్యాబినెట్ మంత్రులుగా బీజేపీ నేతలు అశీష్ షెలార్, పంకజ్ ముండే, గణేష్ నాయక్, గిరిష్ మహాజన్ తదితరులు ప్రమాణం చేశారు. శివసేన ఏక్ నాథ్ షిండే గ్రూప్ నుంచి ఉదయ్ సామంత్, గులాబ్ రావు పాటిల్, దాదాజీ భుసే, సంజయ్ రాథోడ్, సంజయ్ శిర్సాత్, భరత్ గొగావాలె, ఎన్సీపీ నుంచి హసన్ ముష్రిఫ్, ధనుంజయ్ ముండే, దత్తాత్రే భార్నె, అదితి తాత్కారే, మాణిక్ రావ్ కొకాటే, నరహరి జిర్వాల్ తదితరులు కూడా మహారాష్ట్ర మంత్రులుగా ప్రమాణం చేయించారు. మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వంలోకి కొత్త ముఖాలకు చోటు కల్పిస్తారని తెలుస్తున్నది. మంత్రులుగా సరిగ్గా పని చేయని వారిని ఏక్ నాథ్ షిండే గ్రూప్ నుంచి నలుగురు, బీజేపీ నుంచి ముగ్గురు, అజిత్ పవార్ గ్రూప్ నుంచి ఇద్దరిని తప్పిస్తారని సమాచారం. అంతకు ముందు మహారాష్ట్ర క్యాబినెట్ విస్తరణపై ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో చర్చించారని సమాచారం.

## ఫలితాలు రానప్పుడు మాత్రమే.. ఈవీఎంలను ప్రశ్నించడం తప్పు: ఒమర్ అబ్దుల్లా



**శ్రీనగర్, డిసెంబర్15 (నినాదం న్యూస్) :** జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రానప్పుడు మాత్రమే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్స్ (ఈవీఎం)పై ప్రశ్నించడం తప్పని అన్నారు. ఓటింగ్ యంత్రాంగంపై నమ్మకం లేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయకూడదని సూచించారు. ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్న 'ఇండియా' బ్లాక్ పార్టీలకు తన వ్యాఖ్యలతో షాక్ ఇచ్చారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్‌కు డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష కూటమిలో భాగమైన ఒమర్ అబ్దుల్లా పీటీఐ వార్తా సంస్థకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఓటింగ్ పద్ధతిని ప్రశ్నించడంలో 'స్థిరంగా' ఉండాలని తెలిపారు. గెలిచినప్పుడు ఒక విధంగా, ఓడినప్పుడు మరో విధంగా మాట్లాడకూడదని హితవు పలికారు. కాగా, ఫలితాలు అంచనాలకు అందనప్పుడు మాత్రమే ఈవీఎంలను ప్రశ్నించడం తప్పు అని కాంగ్రెస్‌కు ఒమర్ అబ్దుల్లా చురక వేశారు. 'అవే ఈవీఎంలతో మీరు (కాంగ్రెస్) వంద మందికి పైగా పార్లమెంటు సభ్యులను పొందారు. మీ పార్టీ విజయంగా దానిని సెలబ్రేట్ చేసుకున్నారు. కొన్ని నెలల తర్వాత ఆశించిన విధంగా ఫలితాలు రానప్పుడు ఈవీఎంలకు వ్యతిరేకంగా మాట్లాడకూడదు. ఓటింగ్ యంత్రాంగంపై నమ్మకం లేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయకూడదు' అని అన్నారు. మరోవైపు ఓటర్లు ఒకసారి ఎన్నుకుంటారని, మరోసారి ఎన్నుకోరని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. దీనికి తానే ఉదాహరణ అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిన తాను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచినట్లు చెప్పారు. అయితే తాను ఎప్పుడూ కూడా ఈవీఎంలను నిందించలేదని అన్నారు.

# ఈ ఎలుకలు డ్యామ్ కట్టేస్తాయి!



**హైదరాబాద్, డిసెంబర్15 (నినాదం న్యూస్) :** ఇదిగో ఇక్కడ కనిపిస్తుందే ఆ డ్యామ్ కట్టేసరికి తలప్రాణం తోకకి వచ్చిందనుకో%ౌ% అన్నది తోకను నిమురుకుంటూ ఓ పెద్ద ఎలుక. ముఖ్యంగా పిల్లర్ల కోసం ఆ పెద్ద దుంగలు నరికే సరికి.. సారీ కొరికే సరికి దుంప తెగిందనుకో అంది మరో మధ్య వయసు నారింజ పండ్ల ఎలుక. ఏదేమైనా అందరం కట్టగట్టుకొని ఆనకట్ట కట్టడం భలే ఆనందం అబ్బా%ౌ% ఇంక మన ఇండ్లకు ఏ కాలమైనా సమస్యే లేదు అంది ఓ చిట్టి ఎలుక. ఇదేం కార్టూన్ సినిమా కథ కాదండీ. నిజంగానే ఈ ఎలుకలు సమష్టిగా పనిచేసి నదుల దగ్గర డ్యామ్‌లు కడతాయి. జీవావరణ ఇంజినీర్లుగా వీటికి పేరుంది. ఇంతకీ ఇవి ఎందుకిలా చేస్తాయా ఇక్కడి చిత్రాల్లో కనిపిస్తున్న ఎలుకలను బీవర్‌లుగా పిలుస్తారు. అమెరికాతో పాటు, యురేషియా ప్రాంతంలో అంటే ఉత్తరార్ధగోళంలో ఎక్కువగా నివసించే వీటి నైపుణ్యాలు అచ్చెరువొందిస్తాయి. పారే నదులు, నదీ పాయలు, సెలయేళ్లలో ఇవి నివసిస్తాయి. డోమ్‌ల ఆకృతిలో ఉండే వీటి ఇండ్లను నిర్మించుకోవడం కోసం తామే ఆ ధారలో ఓ చోట మడుగులను ఏర్పాటు చేసుకొంటాయి. అందుకోసం నదీ ప్రవాహ వేగాన్ని తగ్గించేందుకు ముందుగా నీటి ప్రవాహం అంచున ఉన్న పెద్దచెట్లను తన బలమైన నారింజ రంగు పండ్లతో కొరికి నేల కూలుస్తాయి. ఇవి తమ పళ్లతో 148 అడుగుల ఎత్తు, 45 అంగుళాల చుట్టుకొలత కలిగిన పెద్ద చెట్లను సైతం పడేసినట్టు రికార్డులున్నాయి. వీటి పళ్లలో ఇనుము ఎక్కువగా ఉండటం వల్ల వీటికా రంగు వస్తుందట. ఆ తర్వాత అన్నీ కలిసి ఆ దుంగలను నీటి ప్రవాహం వైపు నెట్టుకొస్తాయి. దుంగలు నిలబడటానికి తమ రెండు చేతులతో గుండ్రాళ్లు, మట్టిని పోగుచేసి ఒక దగ్గరికి తెస్తాయి. అవన్నీ కుదురుకుని నీటి ప్రవాహం నెమ్మదించాక చెట్ల కొమ్మలు, గులక రాళ్లు, ఇసుక, పుల్లలు, గడ్డి ఇలా అన్నింటినీ వేస్తూ ఒక ఆనకట్టను నిర్మిస్తాయి. దీంతో ఆ భాగం ఇండ్లు కట్టుకోవడానికి అనుకూలంగా మారుతుంది. ఇందులో పుల్లలు, రాళ్లూ ఏరుకొచ్చి బోర్లించిన గూడులా తమ ఇండ్లను కట్టుకుంటాయి. తినడానికి, ఉండటానికి, చలికాలం ఆహారం నిల్వ చేసుకునేందుకు వీలుగా విడివిడి భాగాలుగా నిర్మించుకుంటాయి. వీటి ద్వారాలు మాత్రం నీటిలోపలి నుంచి వెళ్లగలిగేలా మాత్రమే ఉంటాయి. అంటే నేల మీది వీటి శత్రువుల నుంచి తప్పించుకోవడానికన్నమాట. ఇక, ఇలా ఆనకట్ట కట్టి నీటి కొలను ఏర్పరచుకోవడం వల్ల నీటి మట్టం నియంత్రణలో ఉంటుంది. దాంతో గడ్డకట్టే చలిలోనూ అడుగున నీరు ఉండి వీటి రాకపోకలకు ఇబ్బంది ఉండదు. ఇవి ఇలా ఆనకట్ట కట్టడం వల్ల ఆ ప్రాంతంలో చేపలు, కప్పలు, పురుగులతో చక్కటి జీవావరణ వ్యవస్థ కూడా ఏర్పడుతుందట. చలికాలం ముందు డ్యామ్ మెయింటెనెన్స్ పనులను చేసుకుంటాయట బీవర్లు. ప్రకృతిలో ఎన్ని వింతలో కదూ

# వలసల వరదలు - ఒడువని దుఃఖాలు



మానవ వలసలు ఒక ప్రమాదకర అంతర్జాతీయ సమస్యగా రోజు రోజుకు ప్రపంచ మానవాళిని వేధిస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా 2014 నుంచి నేటి వరకు కనీసం 70,000 మంది వలసదారులు తమ ప్రాణాలను కోల్పోయారని లేదా ఆచూకీ తెలియకుండా పోయిందని, వాస్తవానికి ఈ సంఖ్య అనేక రెట్లు అధికంగా ఉండవచ్చని అధ్యయనాలు స్పష్టంగా చేస్తున్నాయి. ఒక్కొక్క వలసదారుల మరణాలు ఒక్కో కుటుంబానికి తీరని వ్యథను మిగిల్చిందని గమనించాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా పలు కారణాలతో మానవ వలసలు క్రమంగా పెరగడం రానున్న కాలంలో ఒక భయానక మానవీయ సంక్షోభంగా మారనుందని స్పష్టం చేస్తున్నారు. దేశాల మధ్య యుద్ధాలు, అంతర్గత ఘర్షనలు, విపత్తులు, వాతావరణ ప్రతికూల మార్పులు, నిరంకుశ పాలనలు, ఆహార అభద్రత, మానవీయ సంక్షోభాలు, ఆర్థిక అసమానతలు లాంటి పలు కారణాలు వలసదారుల సంక్షోభానికి ఆజ్యం పోస్తున్నాయి. 2023లో ప్రపంచవ్యాప్తంగా వలస దారుల వేధనలు పెరగడం, వలసల వరదలు పారడం, వలసదారుల కన్నీటి తుఫానులు ప్రవహించడం చూసాం. ఇజ్రాయిల్ – పాలస్తీనా, ఉక్రెయిన్ – రష్యా యుద్ధాలు, బంగ్లాదేశ్‌లో అంతర్గత రాజకీయ సంక్షోభం, ప్రకృతి విపత్తులు, ఆకలి కేకలు లాంటి కారణాలతో మానవ వలసల వరదలు పారడం, ఇరుగు పొరుగు దేశాల్లోకి లేదా సురక్షిత ప్రాంతాల్లోకి శరణార్థులుగా చేరడం, యుద్ధాలు లేదా అల్లరులతో ప్రాణాలు అరచేతుల్లా పెట్టుకొని ఇండ్లు వదిలి వలసదారులు పట్టడం చూసాం. వలసదారుల శ్రమ శక్తి, నైపుణ్య లక్షణాలు, ఆవిష్కరణ ఆలోచనలు,, ఔత్సాహిక ప్రవృత్తులు నేటి సమాజానికి ఎంతో ఉపకరిస్తాయని మరువరాదు. వలసదారులతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక ప్రగతి కనిపిస్తుందని, వారికి అవకాశాలు కల్పిస్తే సమాజాభివృద్ధికి కూడా ఎంతగానో దోహదపడతారని తెలుసుకోవాలి. మిలియన్ల కొద్ది వలసదారుల తమ గృహాలను వదిలి ప్రాణాలు కాపాడుకోవడానికి పిల్లలతో సహా సురక్షిత ప్రాంతాలను వెతుక్కుంటూ ఇతర దేశాలు లేదా ప్రాంతాలకు పరుగులు తీయడాన్ని ఒక అమానవీయ చర్యగా భావించిన ఐరాస సభ్య దేశాలు 2000 నుంచి ప్రతి ఏట 18 డిసెంబర్ రోజుల " అంతర్జాతీయ వలసదారుల దినం లేదా ఇంటర్నేషనల్ మైగ్రంట్స్ డే" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. వలసదారుల పట్ల మానవ హక్కుల ఉల్లంఘనలకు సమాధానాలు, వారి దయనీయ పేదరికాలు, సమ్మిళిత అభివృద్ధి ఆశయాలు, వలసదారుల పరిరక్షణ పాలసీలు, వారి భద్రత, వారి శాంతి సురక్షలు, మానవీయ హక్కుల కల్పనలు, ఆకలి చావులను అడ్డుకోవడం, గౌరవంగా జీవించే హక్కులను కల్పించడం, స్వేచ్ఛను కలిపించడం, వివక్ష కోరల్లో చిక్కడం, హింసల పాలు కావడం, క్రూర మానవ అక్రమ రవాణా వలలో చిక్కడం, వారి అభిప్రాయాలు/కన్నీళ్లకు విలువ లేక పోవడం లాంటివి పలు అంశాలను చర్చించి సరైన సమాధానాలు వెతకడానికి ఈ వేదికలు ఉపకరిస్తున్నాయి. అంతర్జాతీయ వలసదారుల దినం–2024 థీమ్‌గా "వలసదారుల సకారాత్మక పాత్రను, వారి హక్కులను కాపాడుదాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. వలసదారుల కుటుంబాలను కాపాడడం, వారి సురక్షకు గొడుగులు పట్టడం మనందరి కనీస ధర్మం అని తెలుసుకోవాలి. వలసదారుల శ్రమ దోపిడీ ఒక ప్రధాన సమస్యగా మారడం విచారకరం.

**భారత్‌లో అంతర్గత వలసలు:**

తెలుగు రాష్ట్రాల్లో నిర్మాణ రంగం, వ్యవసాయరంగాలు, వ్యాపారాలు, నైపుణ్య రంగాల్లో బీహార్, యూపీ, రాజస్థాన్ లాంటి రాష్ట్రాలకు చెందిన ప్రజలు వలసలు రావడం చూస్తున్నాం. నిస్సహాయ పరిస్థితుల్లో కుటుంబాలు లేదా వ్యక్తులు పలు కారణాలతో తమ గృహాలను వదిలి ఇతర దేశాలకు లేదా ప్రాంతాలకు వెళ్లడాన్ని మానవ వలసలుగా పిలుస్తారు. భారత్ లాంటి దేశాల్లో పని, ఆహార భద్రత, పేదరికం లాంటి కారణాలతో పట్టణాలు లేదా ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం చూస్తున్నాం. బలవంతంగా అయినా లేదా మరో దారి లేనపుడు వలసలు పెరుగుతున్నాయి. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, పర్యావరణ కారణాలతో భారతదేశంలో వలసలు కనిపిస్తున్నాయి. 2011 వివరాల ప్రకారం భారతదేశ వ్యాప్తంగా 45.6 కోట్ల ప్రజలు ఇతర రాష్ట్రాలు లేదా ప్రాంతాలకు వలసలు వెళ్లారని, వీరిలో 54 శాతం మంది పట్టణాలకు వలసలు వెళ్లినట్లు తెలుస్తున్నది. యూపీ, బీహార్ లాంటి రాష్ట్రాల నుంచి దాదాపు 88 శాతం ఇతర రాష్ట్రాలకు వలసల వరదలు పారడం చూస్తున్నాం. వలసదారుల సమస్య ఫలితంగా పౌర సమాజంపై సానుకూల, ప్రతికూల ఫలితాలు కనిపిస్తున్నాయి. ఆర్థిక, జనాభాపరమైన, సామాజిక, పర్యావరణ కోణాల్లో పలు సమస్యలు లేదా అనుకూల ఫలితాలు గమనించవచ్చు. మానవ హక్కులను కోల్పోవడం, సామాజిక అభద్రత, కనీస అవసరాల కొరత, గౌరవమైనా పని దొరక్కపోవడం, వైద్య ఆరోగ్య అభద్రత, కనీస వేతనాలు దొరక్కపోవడం, మురికి కూపాల్లో జీవనాలు లాంటి పలు సమస్యలు వలసదారులు వేధిస్తున్నాయి. వలసదారులు మనలాంటి సాధారణ మానవులే అని, వారికి కూడా గౌరవంగా జీవించే హక్కు ఉంటుందని తెలుసుకొని వారిని నవ సమాజంలో భాగంగా చూసుకుందాం, మానవీయ విలువలను కాపాడుదాం.

**– డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**

# జాతీయ పానీయం టీ(చాయ్)కి ఎంతగానో గుర్తింపు

యేచాయ్ చటుక్కున తాగరాబాయి .అంటూ ప్రముఖ పాటల రచయిత చంద్ర బోస్ ఒక సినిమాలో టీ యొక్క ప్రాముఖ్యంని వర్ణించడం జరిగినది.నలుగురు మిత్రులు స్వేచ్ఛగా కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేసేది టీ కొట్టు దగ్గరే.మన ఇంటికి స్నేహితులు, బంధువులు వచ్చినా వారికి అందిచే పానీయం చాయ్ మాత్రమే. వేడి వేడి టీ తాగుతూ వుంటే అదొక అనుభూతి.కొంత మంది బెడ్ టీ తాగితే,మరి కొంత మంది ముఖం కడగగానే ఫస్ట్ టీ తాగిన తరువాత నే మిగతా పనులు చేస్తూ ఉంటారు. ప్రపంచ వ్యాప్తంగా యేటా లక్షల కోట్ల రూపాయల వ్యాపా రము టీ ఉత్పత్తి ద్వార జరుగుతూ వుందని సర్వేలు చెబుతున్నాయి.పేద,ధనిక తారతమ్యం లేకుండా అందరు తాగేది టీ మాత్రమే. నిద్ర లేచింది మొదలు నిద్ర పోయే వరకు మనిషి జీవితంలో చాయ్ (టీ) పాత్ర ఎనలేనిది. అలసటగా వున్నా, సోమరితనం, తల నొప్పి తో వున్నా ఓ సింగిల్ టీ కొడితే అన్ని మటు మాయం. నేడు దేశ ప్రధాని గా వున్న మోడి ఒకప్పుడు చాయ్ వాలానే. టీ ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగంగా మారింది.సగటు భారతీయుల ల్లో సగానికి పైగా టీ తాగుతూ వున్నారు.మూడు దశాబ్దాల క్రితం ఎక్కువగా కాఫీ తాగే అలవాటు మాత్రమే వుండేది.ఫిల్టర్ కాఫీ బాగ వాడుకలో వున్న రోజుల్లో యిన్ స్టంటు కాఫీ లు రావడం ,వాటితో పాటు పలు రకాల టీ పొడర్లు మార్కెట్ లోకి రావడం, జన సామాన్యం లో టీ కి అధిక ప్రాధాన్యత ఏర్పడటం, ప్రతి ఒక్కరికి టీ ధర అందు బాటు లోకి రావడం వల్ల టీ కి తగిన గుర్తింపు వచ్చింది. నేడు ప్రపంచ వ్యాప్తంగా టీ తాగని ఇల్లు లేదు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 15 న అంతర్జాతీయ టీ దినోత్సవంని నిర్వహిస్తూ వుంటారు.పశ్చిమ బెంగాల్ లోని డార్జిలింగ్ ప్రాంతంటీ కి అనువయిన ప్రదేశం గా భావిస్తారు. ఈ ప్రదేశం శీతలముగా వుండి ,మంచు చేత కప్పబడడం వల్ల ఇక్కడ ఉత్పత్తి అయ్యే టీకి ప్రత్యేక రుచి, వాసన వుంటుంది.టీ తోటలలో లక్ష లాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తూ వున్నాయి.అనేక మంది మహిళలు ఉపాధి పొందుతూ వున్నారు. కత్తిరించిన టీ ఆకులను ప్రాసెస్ చేయడం జరుగుతుంది. తర్వాత టీ పొడర్‌గా మరుస్థారు.నాలుగవ శతాబ్దం లో ఒక చైనా వైద్యుడు తేయాకు ఆకులను తుంచి ,ఎండ బెట్టి ఒక ప్రత్యేక ఉష్ణోగ్రతలో వేడి చేసి నాన బెట్ట గా వచ్చిన చేదు ద్రావకంని తాగినాడు.ఈ టీ డికాశన్ తాగడము వలన ఉత్తేజం పొంధినారని ,టీ తాగడము వల్ల మొదటి సారిగా ఆనందం,అనుభూతి పొంధినారని తెలిసినది. 15వ శతాబ్దంలో టీ తాగడము ప్రారంభమయినధి. 17వ శతాబ్దంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వినిమయ పద్ధతిలో బట్టలు, వెండికి అనధికారముగ నల్ల మందుకు బదులు టీని చైనా నుండి దిగుమతి చేసుకోవడం జరిగేది.చాల కాలం తర్వాత 1823 లో బ్రిటన్‌కి చెందిన బ్రూస్ సోదరులు అస్సాం లో దేశీయంగ టీని క నిపెట్టినపుడు మన దేశం లో టీ ఉత్పాదన ప్రారంభం అయినది.1793 లో చైనా నుండి బ్లాక్, గ్రీన్ రకాల విత్త నములను తెప్పించి కలకత్తా బొటానికల్ గార్డెన్ లో లార్డ్ అనే వ్యక్తి నాటించాడు.ఇవి బెంగాల్ లోని నీలగిరి,కాచార్ ప్రదేశాలలో నాటినారు. నేడు మన దేశం లోని సగానికి పైగా టీ మొక్కలు ఇక్కడివే. 1860 తర్వాత అనతి కాలం లోనె చైనా టీ మన వాతావరణ పరిస్థితులకు అనుగుణం గా వృద్ది చెందినది. నేడు అస్సాం,కేరళ,తమిళ నాడు,వెస్ట్ బెంగాల్ అధికముగా టీని ఉత్పత్తి చేసే రాష్ట్రాలుగా గుర్తింపు పొంది నాయి.ఈ రాష్ట్రములు సుమారు 98 శాతం టీ ని ఉత్పత్తి చేస్తూ వున్నాయి. కర్నాటక, త్రిపుర, మణిపూర్, సిక్కిం రాష్ట్రముల్లో తక్కువ గా టీ ని ఉత్పత్తి చేస్తూ వున్నారు.సతత హరిత మొక్క అయిన టీ కి వర్షపాతం అధికముగా వుండాలి.అప్పుడే మొక్క యేపుగా పెరుగుతూ వుంటుంది .దిగుబడి అధికంగా వుంటుంది.సముద్ర మట్టముకి ఎత్తుగా వుండే ప్రదేశాలలో ఈ మొక్కలు బాగా పెరుగుతాయి. 'ఒక్కో దేశం లో ఒక్కో తీరు" బీ అమెరికా, రష్యా, జపాన్, చైనా దేశాల్లో టీ డికాక్షన్ ని కాచి పంచదార, పాలు కలప కుండా తాగుతారు. ఒక్కోసారి నిమ్మరసం, పంచదార కలిపి తాగుతారు. అమెరికాలో టీ లో ఐస్ వేసి తాగుతారు. టిబెటియన్లు గ్రీన్ టీ ని ఉప్పు,వెన్నతో కలిపి కొయ్య కప్పుల్లో తాగుతారు. ఆఫ్రికా లో డికాక్షన్ ని చిలికి నురగగా తయారు చేసి తాగుతారు. మన దేశం లో గుజరాతీలు మసాల టీ తాగుతారు. బ్లాక్ లేదా గ్రీన్ టీని యేలకులు,కొట్టిన బాదం పప్పు ను కలిపి కహ్వ పేరుతో కాశ్మీరీలు తాగుతారు. తెలుగు రాష్ట్ర ములలో అల్లం టీ ప్రసిద్ధమైనది.ప్రస్తుతం టీ ధర పది నుండి ఇరవయి రూపాయలు వుంది.ధంటీ కి గిరాకీ పెరిగింది.

**కామిడి సతీష్ రెడ్డి, 9848445134.**

## ప్రజాసేవే పరమార్థమైన
# మహా దాత మూర్తి రాజు



చింతలపాటి సీతా రామచంద్ర వరప్రసాద మూర్తిరాజు ప్రముఖ గాంధేయవాది. స్వాతంత్ర్య సమర యోధులు. వందలాది ఎకరాలు దానం చేసిన దాత...సర్వోదయ ఉద్యమానికి చేయూత...ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక...ఆక్వా పరిశ్రమకు ఆద్యుడు.. విద్యాదాత, అభినవ భోజుడు, గాంధేయవాది, సర్వో దయ నాయకుడు. పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ ప్రముఖుడు. ఆయన కొల్లేరు రాజుగా గుర్తింపు పొందారు. చిన్ననాటనే రాజకీయాల్లో ప్రవేశించి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1952 నుంచి 1982 వరకు తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, పెంటపాడు నియో జకవర్గాల నుంచి పోటీ చేసి గెలుపొందారు. పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్కెటింగు, గిడ్డంగులు, దేవాదాయ శాఖ మంత్రిగా పని చేశారు. ప్రోటెం స్పీకరుగా కూడా పనిచేశారు. మూర్తిరాజు తణుకు తాలూకా సత్య వాడలో 1919వ సంవత్సరం డిసెంబరు 16వ తేదీన . బాపిరాజు, సూరాయమ్మ దంపతులకు జన్మిం చారు. మగపిల్లలు పుట్టలేదని శ్రీరాముడిని వేడుకుంటూ భద్రా చలం శ్రీరాముని దర్శించారు.. భక్తి ప్రపత్తుల ఫలితంగా పుట్టినందున ఈయనకు సీతారామచంద్ర వర ప్రసాద మూర్తిరాజు అని నామ కరణం చేశారు. మూర్తిరాజు బాల్యం కొంతమేర సత్యవాడలోనే గడిచింది. తరువాత నారాయణ పురంలో ఉండేవారు. ఇంటికి సమీపంలో గోదావరి ఏలూరు కాలువ పక్కనే పాకలు వేయించి, వాటిలో వివేకా నంద మాధ్యమిక పాఠశాలను బాపిరాజు తమ స్వంత యాజ మాన్యంలో నిర్వహించేవారు. మూర్తిరాజు ఆ పాఠశాలలోనే మాధ్యమిక విద్య పూర్తిచేసారు. ఎనిమిదవ తరగతి వరకు అక్కడే చదివారు. మిడిల్ స్కూల్లో పిల్లలు ఎవరూ చేరలేదు. ఊరూరు తిరిగి,పాఠశాలను నిలబెట్టడానికి బాపిరాజు చాలా శ్రమించారు. ప్రభుత్వ అనుమతిని కూడా తెప్పించారు. అందునిమిత్తం 40ఎకరాల భూమిని హామీ ఇవ్వ వలసి వచ్చింది. స్కూల్ లో లక్ష్మీపతి ప్రధానోపా ధ్యాయులుగా, నరసింహాచార్యుల మంచి టీచర్లుగా ఉండేవారు. పాఠాలతోపాటు అనేక విషయాలు చెప్పేవారు. గాంధీ గురించి, ఆయన సిద్ధంతాల గురించి హృదయానికి హత్తుకునేలా చెప్పేవారు. వాస్త వానికి వారివల్ల దేశభక్తి అంటే ఏమిటో, ప్రజాసేవ అంటే ఏమిటొ మూర్తిరాజుకి తెలిసింది. మూర్తిరాజు తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారు. చిన్నతనంలోనే మహాత్మాగాంధీ ప్రభావం ఆయనపై పడి, చివరి వరకు నిజమైన గాంధేయవాదిగానే ఉన్నారు. మహాత్మాగాంధీ దేశ పర్యటనలో భాగంగా 1929లో జిల్లాకు వచ్చినప్పుడు చేబ్రోలు రైల్వేస్టేషనులో ఆయనను చూశారు. అప్పటి నుంచి గాంధీ మార్గంలోనే నడిచారు. గాంధేయ వాదిగా ముద్ర వేసుకొని సత్యం, అహింస, స్వదేశీ విధానాలను తాను ఆచరిం చడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా వాటికి విశేష ప్రచారం కల్పించారు. మాంసాహారానికి దూరంగా ఉన్నారు. చిన్నతనం నుంచే ఖద్దరు వస్త్రాలను ధరించడం మొదలు పెట్టారు. అనేక మంది రాజకీయ నాయకుల సభలకు హాజరయ్యేవారు. బాబూ రాజేంద్రప్రసాద్, జయప్రకాశ్ నారాయణ తణుకు వచ్చిన పుడు, టౌన్ హాల్ లో బహిరంగ సభలు జరిగాయి. వారి ఉపన్యాసాలు మూర్తిరాజుని ఎంతగానో ఆకట్టుకోగా స్నేగితులలో కలిసి విద్యార్థి కాంగ్రెస్ ను ఏర్పాటు చేసారు. ఆయనను అధ్యక్షుడుగా ఉండమన్నారు. కార్యదర్శికి బాధ్యత ఎక్కువ కాబట్టి కార్యదర్శి పదవిని ఎంచుకున్నారు. ముళ్ళ పూడి హరిశ్చంద్రప్రసాద్ ను అధ్యక్షుడుగా చేశారు. విద్యార్థి కాంగ్రెస్ లోని వారంతా ఒకే తరగతిలోని విద్యార్థులు. కొవ్వలి గోపాలరావు, పుసులూరి కోదండ రామయ్య (ప్లీడరు), పొతాప్రగడ శ్రీరామారావు (ప్లీడదు), ముదిగంటి జగ్గన్నా శాస్త్రి మొదలైన నాయకులు తణుకు లోని కోమల విలాస్ దగ్గర గాంధీ బొమ్మ వద్ద సభలు జరిపేవారు. మూర్తిరాజు, స్నేహితులు కలసి సమావేశాలు ఏర్పాట్లు చేసేవారు. మూర్తిరాజు తణుకులో 1934 నుండి 1939 వరకు విద్యాభ్యాసం చేసారు. 1939 మార్చి నెలలో స్కూలు ఫైనల్ పరీక్ష జరగగా, అందులో ఫెయిలయ్యారు. దానితో చదువు మాని స్వగ్రామానికి తిరిగివెళ్ళారు. ఆతర్వాత చదువు కొనసాగిం చడానికి ప్రయత్నించలేదు. తన పక్క గ్రామమైన పెదనింద్ర కొలనులో పార్లమెంటు నమూనాలో గాంధీభవనం నిర్మించి ప్రజల స్మృతి పథం నుంచి మహాత్ముని చెరిగి పోకుండా చేశారు. సర్వోదయ ఉద్యమానికి ఊపిరులూదారు. 1955లో వినోభాబావే భూదానో ద్యమంలో భాగంగా జిల్లాకు వచ్చినప్పుడు 100 ఎకరాల భూమిని దానం చేశారు. 1961లో ఉంగుటూరు మండలం నాచు గుంటలో అఖిల భారత సర్వోదయ సమ్మేళనం నిర్వహంచారు. విద్యా రంగంపై తిరుగులేని ముద్ర: విద్యా రంగంలో మూర్తిరాజు తనదైన ముద్ర వేశారు. భీమవరం, ఏలూరు నగరాలకే పరిమితమైన విద్యను గ్రామీణ ప్రాంతాలకు తీసుకొచ్చిన ఘనత ఆయనదే. తాను ఎస్ఎస్ ఎల్‌సీ వరకు చదివినా చదువు విలువ గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యావంతులను చేయాలనే తపన పడేవారు. బాపిరాజు ధర్మసంస్థ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ఏర్పాటు చేశారు. వాటన్నింటికి దేశ నాయకుల పేర్లు పెట్టారు. కుటుంబంలో మహిళ చదువుకుంటే ఆ ఇల్లంతా విద్యావంతులవుతారనేది ఆయన దృఢ విశ్వాసం. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారు. కళల్ని సాహిత్యాన్ని ప్రేమించే మూర్తిరాజు కళాకారులకు ఎందరికో ఉపాధి చూపించారు. భూరి విరాళాలిచ్చి అభినవ భోజుడిగా పేరుపొందారు.. నేడు సినీరంగంలో ప్రముఖ హాస్య నటునిగా కొనసాగుతున్న ఎంఎస్ నారాయణ, పురాణ వ్యాఖ్యాత మైలవరపు శ్రీనివాసరావు ఆయన నెలకొల్పిన పాఠశాలల విద్యార్థులే. ప్రముఖ రచయిత, నటులు పరుచూరి గోపాలకృష్ణ ఆయన స్థాపించిన కళాశాలలో అధ్యాప కులుగా పనిచేశారు. మాజీ మంత్రులు దండు శివరామరాజు, మరో మాజీ మంత్రి కంతేటి సత్యనారాయణ రాజులు ఆయన శిష్యులే. శ్వాసకోశ, గుండె సంబంధ వ్యాధులతో 2012 నవంబర్ 12న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచారు.

# ధనుర్మాసం వైశిష్ట్యం



**బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్**
**మాసానాం మార్గశీర్షోహం ఋతూనాం కుసుమాకరః**


"వేదాలలో సామవేదాన్ని, ఛందస్సుల్లో గాయత్రీ ఛందస్సును, మాసాలలో మార్గశిర మాసాన్ని, రుతువులలో వసంత రుతువును" అంటూ సాక్షాత్తూ శ్రీ కృష్ణ పరమాత్ముడు భగవద్గీతలోని విభూతియోగంలో చెప్పిన శ్లోకమిది. మార్గశిర మాసానికి ఇంకొక ప్రాముఖ్యం ఉంది. పరమ పవిత్రమైన గోదాదేవి వ్రతం ఆరంభించి ఉపనిషత్తుల్యములైన పాశురములను అనుగ్రహించినది. "మార్గళంగల్ మదినిజైన్ద నన్నాళాల్ మార్గశిరము వచ్చినది. పూర్ణ చంద్రునితో కూడిన శుక్లపక్షము – వైష్ణవమాసము – మార్గశీర్షము అనగా భగవంతుని పొందుదారి– "నారాయణనే నమక్కే" అని శరణాగతి. భాగవతం దశమ స్కంధంలోనే భగవంతుని వెదకెడి ద్రోవలో హేమంతంలో ప్రధమ మాసంలో నందవ్రజ కుమారికలు భగవత్ ప్రసాదం "హవిష్యం భుంజాన:" కాత్యాయనీ వ్రతం చేయుటకు పూనుకొన్నారని ప్రమాణం ఉన్నది. భాగవత దశమ స్కందంలో బమ్మెర పోతనామాత్యుడు, గోపభామలు "మార్గశీర్షవ్రతం" జరిపారని పేర్కొన్నాడు. జ్ఞానమును పెంపొందించే ధనుర్మా సంలో ఓంకారాన్ని ధనువుగా, ఆత్మను బాణంగా, బ్రహ్మమును లక్ష్యంగా చేసుకుని, సాధకులు నిర్మల, నిశ్చల మనస్కులై ఏకా గ్రత చిత్తంతో ధ్యానం చేస్తే, త్వరగా లక్ష్య సిద్ధి కలగు తుందనేది విశ్వాసం. కాలాన్ని కొలిచేందుకు అనేక కొలమానాల్ని అనుస రిస్తారు. వాటిలో చాంద్రమాన, సౌర మానాలు ముఖ్యమైనవి. చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటే దానిని బట్టి చాంద్రమానం లెక్కిస్తారు. సూర్యుడు ఒక్కో రాశిని దాటడాన్ని బట్టి సౌరమానాన్ని లెక్కిస్తారు. ఆయా రాశులలో సూర్యుడు సంచరించే కాలమును సౌరమాసం అంటారు. సూర్యుడు ఒక రాశి నుండి మరో రాశిలోనికి ప్రవేశించ డాన్ని రాశి సంక్రమణం అంటారు. ఈ సంక్రమణం ప్రతి నెలలోను జరుగుతుంది. ధనుస్సు రాశిలో ప్రవేశించిన సమయం ధనుస్సంక్రమణం కాగా ధనుస్సులో సూర్యు డుండే కాలము ధనుర్మాసము అంటారు. సూర్యుడు ధనుస్సురాశిలో ప్రవేశించిన రోజు నుండి మకరరాశి లోకి ప్రవేశించు వరకు గల మధ్య రోజులను... సంక్రాంతికి ముందు ముప్పది రోజులను ధనుర్మాసమని అంటారు. సూర్యుడు ధను రాశిలో ప్రవేశించడంతో ధనుర్మాసం మొదలై, తిరిగి సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సంక్రాంతి రోజుతో ధనుర్మాసం ముగుస్తుంది. దక్షిణాయనానికి చివర, ఉత్తరాయ ణాయనానికి ముందుడే ధను ర్మాసం పరమ పవిత్రమైంది. ధనుర్మాసం అంటే దివ్య ప్రార్థనకు అనువైన మాసం అని అర్థం. ధనుర్మాసం తెలుగు సంస్కృతిలో ఒక భాగం. దేవాలయాల్లో జరిగే కైంకర్యాలలో స్థానిక ఆచార వ్యవహారాలు, ఇతర సంప్రదా యాలు కలిసిన అంశాలలో ధనుర్మాసం ఒకటి. సంక్రాంతికి ఒక నెల ముందు నుంచి ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ధనుర్మాసం ప్రారంభాన్నే పల్లె సీమల్లో సంక్రాంతి నెల పట్టడము అంటారు. ధనుర్మాస వ్రతం దీని గురించి మొదట బ్రహ్మదేవుడు నారద మహర్షికి వివరించినట్లు పురాణ కథనం. ధనుర్మాస వ్రతానికి సంబంధించిన అంశాలు బ్రహ్మాండ, ఆదిత్య పురాణాలు, భాగవతం, నారాయణ సంహితాల్లోనూ కనిపిస్తాయి. విష్ణుమూర్తికి ఎంతో ప్రీతికరమైన మాసం ధనుర్మాసం. గోదాదేవి మార్గళి వ్రతం పేరుతో ధనుర్మాసంలో వ్రతాన్ని చేపట్టి నారాయణుని కొలిచింది. సాక్షాత్తు భూదేవి అవతారమైన అండాళ్ రచించిన దివ్య ప్రబంధమే తిరుప్పావై. ద్రవిడ భాషలో తిరు అనగా పవిత్రం, పావై అనగా వ్రతం అని అర్థం. వేదాలు, ఉపనిషత్తుల సారమే తిరుప్పావై అని పురాణాల ఆధారం. విష్ణుచిత్తుడి కుమార్తె గోదాదేవి మానవ మాత్రులని కాక శ్రీరంగ నాథుడినే వివాహం చేసుకుంటానని దీక్ష బూనుతుంది. ఆమె ధనుర్మాసంలో వేకువనే లేచి నిత్యం విష్ణువుని పూజిస్తూ తన అనుభూతిని, భావాలన్ని ఒక పద్యం అనగా పాశురం రూపంలో రచించేది. 30 పాశురాలను ఆ మాసంలో రచించి వాటిని విష్ణువుకు అంకితం చేసింది. ఆమె భక్తికి మెచ్చి విష్ణువు ప్రత్యక్షమై ఆమెను శ్రీరంగం రమ్మని చెపుతాడు. ఆమె ఈ విషయాన్ని తన తండ్రికి చెప్పడంతో ఆయన గోదాదేవిని తీసుకొని శ్రీరంగం చేరుకుంటాడు. రంగనా థస్వామితో వివాహం జరిగినంతనే గోదాదేవి ఆయన పాదాల చెంత మోకరిల్లి స్వామిలో అంతర్లీనమైపోతుంది. ధనుర్మాసం నెల రోజులు బ్రహ్మ ముహూర్తంలో నదీ స్నానాలు, పూజలు, జపాలు చేయడం, వైష్ణవ ఆలయాలను సందర్శిం చడం శుభప్రదం. ప్రతిరోజు సూర్యోదయానికి కంటే ఐదు ఘడియలు ముందుగా నిద్రలేచి కాలకృత్యాలను పూర్తి చేసుకుని, తలస్నానం చేసి నిత్య పూజలు ముగించి, అనంతరం ధనుర్మాస వ్రతాన్ని ఆచరించాలని పురాణాలు తెల్పుతున్నాయి. ఈ నెల రోజుల పాటు బాలికలు, మహిళలు తమ ఇళ్ల ముందు ప్రతి రోజూ అందమైన సంక్రాతి ముగ్గులు వేసి ఆవుపేడతో గొబ్బెమ్మలు చేసి ఆ ముగ్గుల మధ్యలో పెట్టి గొబ్బెమ్మల రూపంలో లక్ష్మీ దేవి రూపంగా పూలతో, పసుపు కుంకుమలతో అమ్మవారిని పూజిస్తారు. నెల రోజులూ హరిదాసుల కీర్తనలతో, జంగమ దేవరలతో, గంగిరెద్దులను ఆడించే వారితో సందడిగా వుం టుంది. ముంగిళ్ళలో కల్లాపి జల్లి, ముగ్గులతో కనుల విందుగా వుంటాయి. ధాన్యపు రాశులను ఇళ్ళకు చేర్చిన రైతుల సంబ రాలతో పల్లెలు "సంక్రాంతి "పండుగ కోసం ఎదురుచూస్తూ ఉండే కాలం ఇది.

**– రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# వచన కవితా పితామహుడు కుందుర్తి

అభ్యుదయ కవిగా, రచయితగా, వచన కవితా ఉద్యమ ఆధ్యునిగా, నయాగరా కవులలో ఒకరిగా తెలుగు సాహితీ ప్రియులకు సుపరిచితుడు వచన కవితా పితామహుడు అనే బిరుదాంకితుడైన కుందుర్తి ఆంజనేయులు. ఆయన అభ్యుదయ కవి, ప్రముఖ తెలుగు రచయిత. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత. తన కవిత్వంతో తెలంగాణా సాయుధ పోరాటానికి అజ్యం పోసిన కవులలో ప్రముఖుడు. పాతకాలం పద్యమైతే, వర్తమానం వచన గేయం....అని ఎలుగెత్తి చాటిన వచన కవితోద్యమకారుడు కుందుర్తి. సాంప్రదాయ పద్యానిదే పై చేయిగా ఉన్నరోజుల్లో ఛందస్సు పై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు కుందుర్తి. ఆంజనేయులు 19 22 డిసెంబర్ 16 న కామయ్య , నరసమ్మ దంపతులకు నర్సారావు పేట సమీపంలోని కోట వారి పాలెంలో వ్యవసాయ బ్రాహ్మణ కుటుంబములో జన్మించాడు. ఆయన వినుకొండలో చదువుకున్న కాలములో గుర్రం జాషువా ఆయనకు తెలుగు మాష్టారుగా బోధించారు. 1936 నుండి 1941 వరకు విజయవాడ పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో చదివాడు. అక్కడే 1937లో కవిత్వం వ్రాయటం ప్రారంభించాడు. విజయవాడ ఎస్.ఆర్.ఆర్.కళాశాలలో అయన కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వద్ద శిష్యునిగా ఉన్నాడు. ఆ తరువాత గుంటూరు ఆంధ్రా క్రైస్తవ కళాశాల నుండి బి.ఏ ఉత్తీర్ణుడు అయినాడు. ఆంజనేయులు నరసరావుపేటలో నవ్యకళా పరిషత్తు స్థాపించాడు. ఆ కాలంలోనే ఆయన కమ్యూనిష్టు భావాలకు ఆకర్షితుడైనాడు. దేవేంద్రపాడు గ్రామములోని రెసిడెన్షియల్ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా, ప్రిన్సిపాలుగా పనిచేశాడు. అనంతరం గుంటూరు పొగాకు మార్కెట్ లో పని చేశాడు. 1956లో కర్నూలులో సమాచార ప్రసారశాఖలో అనువాదకునిగా చేరాడు. ఆ తరువాత హైదరాబాదుకు బదిలీ అయ్యాడు. 1958లో ఫ్రీవర్స్ ఫ్రంట్ స్థాపించాడు. 1967లో యువతలో వచన కవిత్వాన్ని ప్రోత్సహించడానికి ఉత్తమ వచన కవిత్వానికి ఒక బహుమతి అందజేయడం ప్రారంభించాడు. 1977లో ఉద్యోగ జీవితము నుండి విరమణ పొందాడు.

1944లో కుందుర్తి అంజనేయులు... ఏల్చూరి సుబ్రహ్మణ్యం, బెల్లంకొండ రామదాసులతో కలిసి మొట్టమొదటి కవితా సంకలనం నయగారా ప్రకటించాడు. ఈ ముగ్గురూ నయగారా కవులుగా ఆధునిక తెలుగు సాహిత్యములో ప్రసిద్ధి చెందారు. అంజనేయులు సమగ్ర రచనలు 1974లో ప్రచురించబడినవి. తెలంగాణ కవితా సంపుటిలో మొత్తం 26 కవితలున్నాయి. కుందుర్తి అనేక పురస్కారాలు అందుకున్నాడు. వాటిలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డుతో పాటు 1969లో అందుకున్న సోవియట్ లాండ్ నెహ్రూ పురస్కారము ప్రతిష్ఠాత్మకమైనవి. మహా భారతం తరహాలో తెలంగాణా పోరాట కథను 18 పర్వాలు గా విభజించి తొలిసారిగా వచన కవిత్వంలో మహా కావ్యాన్ని రాసిన ఘనత కుందుర్తి కే దక్కుతుంది. సాహిత్యాన్ని పామరులకు సైతం దగ్గరగా తీసుకు వెళ్లిన గొప్పతనం వచనానిదే. అందుకే కుందుర్తి వచన కవిత్వానికి ఆద్యుడైనాడు. కుందుర్తి పేరు జ్ఞప్తికి తెచ్చుకుంటే గుర్తుకు వచ్చే కవిత " నగరంలోని వాన".నగరంలో వాన కవిత్వం నా ఊహాంచలాల్లో కదిలాడుతున్నట్లు జల్లులు జల్లులై కురుస్తుంది " అంటూ మొదలై, నగరంలో కురిసే వాన మనుషులతో ఆడే దాగుడు మూతలు , నగర వాసులకు కలిగించే ఇబ్బందులు, అప్పుడప్పుడు చూపించే కనికరం అన్నింటిని హృద్యంగా వర్ణించాడు కుందుర్తి. గాంధీజీ హతుడైన సందర్భంలో "మహాత్ముడిక లేడు" అనే కవితలో " గౌరీ శంకర శిఖరం యేరుగా పారింది, గంగానది శోక బాష్పములు కాల్వలు కట్టింది, వెన్నెల హృదిలో, తమస్సు తెర విరిసింది, నీవు వాటికి సహోదరుడువు, వాటి కీర్తికి సహోదరుడవు" అంటూ వర్ణిం చాడు.



ఆయన రచనల లో సౌప్తికం, రసధుని, అమావాస్య, నా ప్రేయసి, నయాగరా, తెలంగాణ, దండియాత్ర, ఆషా, నగరంలో వాన, నాలోని వాదాలు, హంస ఎగిరిపోయింది, తీరా నేనుకాస్త ఎగిరిపోయాక, మేఘమాల, ఇది నా జెండా, కుందుర్తి పీఠికలు, కుందుర్తి వ్యాసాలు, బతుకు మాట మొదలైనవి ముఖ్య మైనవి. వచనాన్ని సాహిత్యముగా పరిగణించని రోజులలో కందుర్తి వచన కవిత్వాన్ని ప్రోత్సహించాడు. సాంప్రదాయ పద్య కవిత్వము గతమని, వచన కవిత్వము వర్తమానమని చాటాడు. 1982 అక్టోబర్ 25న మరణించాడు. ఆయన మరణించిన తరువాత ప్రముఖ సాహితీ సమితి రంజని ఆయన పేరిట 1984 నుంచి ఇప్పటి వరకు ఏటేటా వచన కవితల పోటీలు నిర్వహించి అవార్డు లు ప్రకటిస్తూ ఉంది. మరణించిన తరువాత కూడా ఆయన యువ కవులకు ఈ విధంగా స్ఫూర్తి ప్రదాతగా నిలిచే ఉన్నాడు.

**– రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# అంతా తానై మానవత్వం చాటిన రవీందర్ రెడ్డి

- గురుకుల విద్యార్థి అమూల్యకు వైద్యసాకారం
- వైద్యం కోసం నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించిన మంత్రి సీతక్క, మంత్రి తనయుడు ధనసరి సూర్య..



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్15 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పెంటన్నగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి గుమాసు అమూల్య ఇటీవలే తీవ్ర అనారోగ్యానికి గురైంది. పాల్వంచలోని నవభార గురుకుల విద్యాలయంలో అమూల్య 9వ తరగతి చదువుతుంది. వాలీబాల్ ప్లేయర్ అయిన ఈమె ఇటీవలే జరిగిన సీఎం కప్ ఆటల పోటీల్లో పాల్గొంది. అమూల్య జట్టు మండల స్థాయి వాలీబాల్ పోటిల్లో విజయం సాధించి ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంది. అనంతరం తిరిగి తమ గురుకుల పాఠశాలకు వచ్చాక తీవ్ర జ్వరం, జలుబుతో అస్వస్థతకు గురైంది. మూడు రోజుల క్రితం గురుకుల బాధ్యులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన భద్రాచలంలోని కిమ్స్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. ప్లేట్లెట్స్ బాగా పడిపోయి, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ ఎక్కువ ఉండటంతో మూడు రోజుల చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి విషమించింది. ఆర్థిక దుస్థితిలో ఉన్న అమూల్య కుటుంబానికి ఈ ఆసుపత్రిలో కూడా రూ. 45 వేల వరకు వైద్య ఖర్చులు కాగా మొత్తం కట్టారు. కాగా భద్రాచలం కిమ్స్ ఆసుపత్రి వైద్యులు శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులకు సూచన చేస్తూ అమూల్యను హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరిలించాలని చెప్పారు. దింతో చేసేది లేక బిడ్డను బతికించుకోవడం కోసం ఆదివారం తెల్లవారుజామున నిమ్స్ ఆసుపత్రికి చేరుకున్నారు. అయితే నిమ్స్ లో వైద్యం కోసం బెడ్స్ ఖాళీ లేవని ఆసుపత్రి బాధ్యులు తిరస్కరించారు. దీంతో కుటుంబ సభ్యులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు.. బిడ్డను కాపాడుకునే తపన... ఆందోళనలా సమీపంలో వున్న ఒక ప్రైవేట్ ఆస్పత్రిలా చేర్పించారు. ఆ ఆసుపత్రిలో అమూల్యను ఐసియులో ఉంచి వైద్యం ప్రారంభించారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రానికే రూ. 50 వేల వరకు బిల్లు వేశారు. ఈ పరిణామంతో అమూల్య తండ్రి సన్నకారు రైతు అయిన వెంకటేశ్వర్లు వెంట తీసుకెళ్లిన డబ్బులు మొత్తం కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ రోజుల్లో ప్రవేట్ ఆసుపత్రుల్లో మానవత్వం, మనిషి పట్ల కనికరం మచ్చుకైనా కనిపించడం లేదు. చేతుల్లో చిల్లి గవ్వ లేక తండ్రి వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు హైదరాబాద్ లో ఒక్కరోజు గడవకముందే నానా అవస్థలు ఎదుర్కొన్నారు. బీదవాళ్లకు పెద్ద జబ్బులు వస్తే ఇక మరణమే శరణ్యంగా భావించారు. చేతుల్లో డబ్బులు లేక ఆ ప్రైవేట్ ఆస్పత్రిలో గంట గంటకు మందులు, వివిధ పరీక్షల పేర బిల్లులు కట్టలేక దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. ఈ దశలో మంత్రి సీతక్క, ఈమె తనయుడు ధనసరి సూర్య దృష్టికి ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి సీతక్క, సూర్య నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించేందుకు చర్యలు తీసుకుని సహకరించారు. దీంతో అమూల్య కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రి నుంచి ఆమె ను శనివారం రాత్రికి రాత్రి నిమ్స్‌కు తరలించారు. మంత్రి కలగజేసుకుంటే గాని నిమ్స్ ఆసుపత్రిలో బెడ్ , వైద్యం అందలేదు. నిమ్స్ కు తరలించే విషయంలో రవీందర్ రెడ్డి కూడా చాలా సహకరించారు. స్వయంగా ఆసుపత్రికి వెళ్లి అక్కడ వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స కోసం రవీందర్ రెడ్డి కృషి చేసి బాధిత కుటుంబానికి తానున్నానని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. స్వయంగా అమూల్య దగ్గరికి వెళ్లి పరామర్శించి, చికిత్స ఎలా అందిస్తున్నారో వైద్యులతో మాట్లాడి తెలుకున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో వున్న వెంకటేశ్వర్లు కుటుంబానికి రవీందర్ రెడ్డి అందించిన భరోసా, సహకారంతో ఆ కుటుంబానికి స్వాంతాన అభించింది.

## దొంతిరి కార్తీక్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** దొంతిరి నర్సింహా రెడ్డి కుమారుడు బిఆర్ఎస్ యువ నాయకులు దొంతిరి కార్తీక్ రెడ్డి ఇటీవల ప్రమాధవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందగా ఆదివారం దూలపల్లిలోని స్టీల్ సిటీ వద్ద వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంతాప సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై కార్తీక్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కార్తీక్ రెడ్డి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేటితో ముగిసిన బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్)** అతి పురాతనమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నేటితో ముగిసాయి ప్రత్యేక హెూమం, మహా పూర్ణా హుతి. మరియు చక్రస్నానం గావిం చారు. స్వామివారికి రాత్రికి మహా పుష్పా భిషేకంతో ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## వైభవంగా గంట ప్రవీణ్ గౌడ్ నిశ్చితార్థం



**మహేశ్వరం, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం ముద్వేన్ గ్రామపంచాయతీ కు చెందిన ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంట ప్రవీణ్ గౌడ్ నిశ్చితార్థం అత్యంత వైభవంగా నిర్వహించారు. నిశ్చితార్థం వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు షాబుద్దీన్, కిషన్ సెల్ మండల అధ్యక్షులు బాల్ రాజ్, పవన్ కళ్యాణ్, దర్శన్, నవదీప్ గ్రామ పెద్దలు నాయకులు స్థానిక నాయకులతో ఈ వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని వారి బంధువుల, మిత్రుల, కుటుంబం సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అభిమానులు బంధువు మిత్రులు, కుటుంబ సభ్యులు పెద్దలు చిన్నలు పాల్గొన్నారు.

## రహదారి అక్రమణపై కూన శ్రీశైలం గౌడ్ ఆగ్రహం





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరంపేట గ్రామంలోని రైతులతో కలిసి ఆక్రమణకు గురైన రోడ్డు పనులను గ్రామస్తులు, రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అడ్డుకున్నారు. మియాపూర్ గండిమైసమ్మ నుండి డి ఆర్ కె ఇంజనీరింగ్ కళాశాల బోరంపేట గ్రామం వరకు 2007లో 70లక్షలతో మండల్ డెవలప్మెంట్ నిధుల ద్వారా రహదారి నిర్మాణం చేపట్టారు. 2009లో అప్పటి ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ హాయంలో ఇదే రహదారి దెబ్బతినడంతో 40లక్షలతో బీటీ రోడ్డు వేశారు. బిఆర్ఎస్ నాయకులు చౌదరిగారి మహిపాల్ రెడ్డి, రాంరెడ్డిలు కలిసి 100 ఫీట్ల రహదారి తవ్వించి ఆక్రమించారని గ్రామస్తులు శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ బౌరంపేట గ్రామంలో పర్యటించి రహదారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెంటనే అక్కడ జరుగుతున్న పనులను నిలిపివేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి రోడ్డు రవాణా జరుగుతున్నందున ఈ రహదారిని చాలా మంది ప్రజలు ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఈ రహదారిపై స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలు, పాఠశాల విద్యార్థులు, రైతులు కూడా రవాణా కోసం ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. రహదారి ఆక్రమించిన వారిపై కఠినచర్యలు తీసుకొని రహదారిని కాపాడాలని అధికారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, బొంగునూరు కిషోర్ రెడ్డి, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్‌కు సన్మానం

- పాస్టర్ల అభివృద్ధి కెఎల్ఆర్‌తోనే సాధ్యం




**మహేశ్వరం, డిసెంబర్ 15 ( నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇన్ చార్జి మాజీ ఎమ్మెల్యే కె ఎల్ ఆర్ కు బడంగ్ పేట్ కార్పొరేషన్ నాదర్గుల్ పాస్టర్ సాయిలు ఆధ్వర్యంలో మత పెద్దలు భూప ఫ్రీ క్రిస్మస్ వేడుకల్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీక క్రిస్మస్ వేడుకలు భారతదేశంలో అన్ని కుల, మతాలను సమానంగా చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బూప ఫ్రీ క్రిస్మస్ వేడుకల్లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ బాయ్, బాయీ అనే సిద్ధాంతాన్ని దేశానికి హస్తం పార్టీ నేర్పిందని గుర్తుచేశారు. కొన్ని పార్టీలు మత రాజకీయాలు చేస్తూ దేశ పౌరుల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు చేస్తున్నాయని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 25న క్రిస్మస్ వేడుకలను తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి మత సామరస్యాన్ని చాటుతామని చెప్పారు. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినకుండా అందరి దేవుళ్లను సమానంగా గౌరవిస్తామని కిచ్చెన్న తెలిపారు. రంగారెడ్డి జిల్లా నుంచి వచ్చిన క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు కేఎల్ఆర్. భవిష్యత్‌లో ఉన్నత రాజకీయ పదవులు చేపట్టాలని పాస్టర్లు ప్రార్థన చేసి కిచ్చెన్నగారికి దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు సహా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ టెస్ట్‌కు అన్యుహ్యా స్పందన





**అల్వాల్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** శ్రీ శ్రీనివాస రామానుజన్ గారి సేవలు చాలా విశిష్టమైనవని చేసిన కృషి చారిత్రాత్మకమైనదని, మరవలేనిదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. హైదరాబాదులోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో శ్రీ శ్రీనివాస రామానుజన్ గారి స్మారకార్థం నిర్వహించినటువంటి అల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్ 2024 నిర్వహణ ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆల్ఫోర్ట్ ప్రాంగణంలో ఏర్పాటు మాట్లాడుతూ భారతదేశ గర్భించదగ్గ శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామానుజన్ చిన్నతనం నుండే గణిత శాస్త్రంపట్ల శ్రద్ధ చూపెడుతూ గణిత శాస్త్రంలో అనేక విషయాలను కనుగొని గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని రచించారని వారి సేవలను కొనియాడారు.ప్రతి విద్యార్థి రామానుజన్ వలే కృషిచేసి వారి మార్గాన్ని అనుసరించి గణితంలో అద్భుతాలు సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ విధంగా రామానుజన్ గారి విశిష్టతను విద్యార్థులు తెలపడానికై గణిత శాస్త్రంలో పట్టు సాధించే సాదింప చేయడానికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వారి వారు చేసిన సేవలు తెలపడానికై జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ 2024 ను చాలా అట్టహాసంగా తెలంగాణ . మహారాష్ట్రలో అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వివిధ పాఠశాలల కు చెందినటువంటి 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది అని అన్నారు. హైదరాబాద్ జిల్లా కేంద్రంగా నిర్వహించిన ఈ పరీక్షలో సుమారు 1827 విద్యార్థులు పాల్గొని వారు ప్రతిభను చాటారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షకు సుమారు 15809 మంది విద్యార్థులు హాజరై మరియు ప్రతిభను చాటారన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించినటువంటి విద్యాసంస్థల ప్రతినిధులకు మరియు విద్యార్థులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 22వ తేదీన అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చాలా గొప్పగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహించిన తీరు చాలా ఆదర్శనీయంగా ఉందని ప్రశ్నలు చాలా చాకచక్యంగా అడిగారని విద్యార్థులు యజమాన్యాన్ని ప్రశంసించారు. నిర్వహణ చాలా బానిర్వహణ విచ్చేసినటువంటి తల్లిదండ్రులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల యజమాన్యాలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ శ్రేయోభిలాషులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యా సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



**వైరా, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఖమ్మం జిల్లా వైరా మండల మరియు పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ధారా వెంకట కృష్ణారావు మరియు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కొల్లా రాంబాబు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ధారా వెంకట కృష్ణారావు మాట్లాడుతూ భారతదేశంలో అంటరానితనం గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూపోరాడిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని తెలిపారు.అంతేకాక దళితులకు దేవాలయ ప్రవేశం కోసం అందరి తో సంప్రదిస్తూ దళితుల ఉద్ధరణకై పాటు పడ్డారని అదేవిధంగా సబర్మతి ఆశ్రమంలో అజ్ఞాతంలో ఉన్నటువంటి స్వాతంత్ర సమరయోధులకు సేవ చేయటం తో పాటు ఎన్నో సామాజిక సేవలు అందించిన ఇలాంటి మహనీయులను ఒక వర్గానికి ఒక కులానికి పరిమితం చేయటం అనేది దురదృష్టకరం అని అన్నారు అనంతరం మండల కమిటీ కార్యదర్శి కొల్లా రాంబాబు మాట్లాడుతూ మనమందరం ఆ మహనీయుడు యొక్క గొప్పతనం తెలుసుకోవాలని పోరాటపటమిని అలవర్చుకోవాలని అన్నారు వారి ప్రాణార్పణ ద్వారా భారత దేశంలో భాషా ప్రయోక్త ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అవినాష్ చల్లా వెంకటరమణ ఆర్యవైశ్య వైరా మండల మహిళ అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత,రాయల రోజా, మిట్టపల్లి పద్మజ, వైరా పట్టణ అధ్యక్షురాలు అనుమోలు కుమారి, మిట్టపల్లి మంజుల, కొణతం గీత, వజినే పల్లి చక్రవర్తి నూకల ప్రసాదరావు, కొణతాలపల్లి నగేష్,బండారు భాస్కర్ రావు, మిట్టపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## భవానీనగర్‌లో మౌలిక వసతులు కల్పించండి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌కు భవానీనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధుల వినతి




**అల్వాల్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్)** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని భవాని నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి. స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులను కోరారు. ఆదివారం భవాని నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భవాని నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భవాని నగర్ కాలనీలో బోరు వాటర్ తో పాటు మంచిది సమస్య ఇతర మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కార్పొరేటర్ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని భవాని నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, భవాని నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కవచం వినియోగంపై శిక్షణ

- ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్





**మహేశ్వరం, డిసెంబర్ 16 (నినాదం న్యూస్)** కాటమయ్య రక్షణ కవచం వినియోగంపై గీత కార్మికులకు ఈనెల 16 న సోమవారం నుంచి నిర్వహించనున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ అన్నారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆమనగల్ పరిధిలోని ఆమనగల్ కడ్తాల్ తలకొండపల్లి మాడ్గుల మండలాల్లో సొసైటీ లైసెన్స్ కలిగి ఉన్న గీత కార్మికులకు అందరికీ సోమవారం నుంచి కాటమయ్య రక్షణ కవచం వినియోగంపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని లైసెన్సులు కలిగిన గీత కార్మికులు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని ఆయన పేర్కొన్నారు.

## నేడు ఉచిత వైద్యం శిబిరం




**మహేశ్వరం, డిసెంబర్ 15 (నినాదం న్యూస్)** నేడు ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తల కొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, గంప వెంకటేష్ అన్నారు, ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం హన్మస్ పల్లి గ్రామంలో నేడు జరగబోయే సోమవారం రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉప్పల వెంకటేష్ కుమారులు డాక్టర్ అఖిల్ అనిల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని కామినేని ఆసుపత్రి సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య శిబిరం ఏర్పాటు నిర్వహిస్తున్నారు. అవసరమైన మందులు ఉచితంగా అందజేయనున్నారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని అందరూ సద్వినించుకోగలరని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిపి డైరెక్టర్ పిఎసిఎస్ గంప వెంకటేష్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

# పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ











● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** భూమి కోసం, భుక్తి కోసం, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమంతో స్ఫూర్తిని పంచిన చాకలి ఐలమ్మ ఆశయ సాధనను అందరూ కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, విజయ శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ విజయ గోపాల్ రావు, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, జీహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ , పుప్పాల భాస్కర్, నాయకులు వెంకటేష్, మహేష్, నర్సింగ్ గౌడ్, రజక సంఘం సభ్యులు యు.జనార్దన్, సత్తయ్య, రమేష్, రవీందర్, యాదయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నష్ట పరిహారం అందజేత



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద గత రెండు సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్ తో ప్రమాదానికి గురై మృతి చెందిన మహమ్మద్ అబ్దుల్ బాసిత్ (63) తండ్రి అఫ్జల్ కుటుంబానికి విద్యుత్ శాఖ ద్వారా మంజూరు చేయించిన నష్టపరిహారం చెక్కును ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.127 – రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకటరామిరెడ్డి నగర్ కు చెందిన మహమ్మద్ అబ్దుల్ బాసిత్ 2021 నవంబర్ 14న మధ్యాహ్నం 2 గంటల సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురవగా కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ సంఘటనను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రమాద విషయంపై విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఆదేశించారు. కాగా బాధిత కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు విద్యుత్ శాఖ ద్వారా మంజూరు చేయించిన ఐదు లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఈరోజు బాధిత కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విసి.వేమా రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు ఆసిఫా భాను, ఎండి.అబ్దుల్ అజీజ్, ఎండి.అబ్దుల్ అర్ఫాత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాత యోగా అన్నపూర్ణేశ్వరీ దేవి అవతరణ దినోత్సవ వేడుకలు

● ప్రత్యేకపూజలు నిర్వహించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని శ్రీ మాత యోగ అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో అన్నపూర్ణేశ్వరి దేవి అమ్మవారి అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

● మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్‌ను తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.అందులో 126 జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప లో నెలకొన్న నీటి సమస్యను శ్రీశైలం గౌడ్ కు వివరించారు. ఈ వాటర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని శ్రీశైలం గౌడ్ ను కోరారు.పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే కు శుభకార్యాలకు హాజరుకావాలని సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## ఫేమస్ బిరియానివాళ రెస్టారెంట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే




**అల్వాల్, డిసెంబర్ 15( నినాదం న్యూస్):** రుచికరమైన నాణ్యమైన ఆహార పదార్థాలను ప్రజలకు అందించినప్పుడే వ్యాపార అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కామాజిగూడ డైరీ ఫార్మ్ మెయిన్ రోడ్ లో పెట్రోల్ పంప్ ఎదురుగా ఫేమస్ బిర్యానీ వాళ రెస్టారెంట్ ను ప్రారంభోత్సవం చేశారు అనంతరం మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ.ఏ వ్యాపారమైన ప్రజలకు సరసమైన ధరలు నాణ్యమైన రుచికరమైన పదార్థాలను అందించినప్పుడే వ్యాపార అభివృద్ధి చెందుతుందన్నారు. రెస్టారెంట్ ఓనర్ జితేందర్ మాట్లాడుతూ శుభ్రత క్వాలిటీ గల బిర్యానీ అందించాలనే ఉద్దేశంతో బిర్యాని వాళ్ళ రెస్టారెంట్ ను ప్రారంభించామని అన్నారు. బిర్యానీ వాళ రెస్టారెంట్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ అన్న ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం డివిజన్ కాంటెస్ట్ కాండేట్ సంజు కుమార్, సంతోష్, శివ, కృష్ణ గౌడ్, సంతోష్ రెడ్డి, పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే బాలుడు మృతి

● కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్



**కూకట్‌పల్లి, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధి ఇందిరాగాంధీ పురంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే 8 సంవత్సరాల బాలుడు మోజామిల్ మృతి చెందాడని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఇక్కడి నాలాలో పడిన బాలుడి శవం హుస్సేన్ సాగర్ లో లభ్యమయింది. ఆదివారం ఎమ్మెల్యే ఘటనా స్థలాన్ని సందర్శించి, బాధిత కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘటన తెలిసిన వెంటనే జిహెచ్ఎంసి కమిషనర్ కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించలేదని తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేగా తాను ఫోన్ చేస్తేనే స్పందించని అధికారులు సామాన్యులకు ఏం చేస్తారని ప్రశ్నించారు. నిరుపేద కుటుంబంలోని బాలుడు మృతి చెందితే రాష్ట్ర రాజధాని నగరంలో పట్టించుకునే నాధుడే లేడని విమర్శించారు. గత ఆరు నెలలుగా ఈ నాలాకు గోడ నిర్మించాలని చెబుతున్నప్పటికీ అధికారులు స్పందించలేదని సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్లలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని అన్నారు. ఘటన జరిగిన వెంటనే రాత్రికి రాత్రి గోడ నిర్మించారని, ఇదే పని ముందు చేసి ఉంటే బాలుడి ప్రాణం పోయేది కాదని అన్నారు. ప్రజలు తిరగబడతారని మాత్రమే ఇలా గోడ నిర్మించారని విమర్శించారు. వర్షాకాలం లేనప్పుడు ఇలాంటి సంఘటనలు జరిగితే వర్షాకాలంలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. తహసిల్దార్, మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమని ఇలాంటి చర్యలు పునరావృతం అయితే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, బాధ్యత రహితంగా వ్యవహరించిన మున్సిపల్ కమిషనర్ పై రేపటిలోగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## భజన భక్తులకు విరాళం అందజేత



**చేవెళ్ల, డిసెంబర్ 15(నినాదం న్యూస్):** శుక్లపక్షం మోక్ష ఏకాదశి సందర్భంగా పామెన గ్రామంలో 41రోజు భక్తిశ్రద్ధలతో భజన భజన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిదినం ఒకరి ఇంట్లోమొత్తం 41 కుటుంబాలలో భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భజన భక్తులు మోక్ష ఏకాదశి భజనకు ప్రసిద్ధి చెందిందిగా భావిస్తారు. ఆదివారం ముగింపు రోజు సందర్భంగా బిజెపి యువ మోర్చా ఉపాధ్యక్షుడు క్రిష్ణమోహన్ ముదిరాజ్ భజన భక్తులను సన్మానించి వారికి రూ 5వేలు విరాళం అందజేశారు. ఇకముందు భజన భక్తులకు ఇలాంటి సహాయ సహకారాలు కావాలన్నాతమ వంతు సహాయం అందిస్తానన్నారు. ఆధునిక శాటిలైట్ యుగంలో యక్షగానాలు భజన కీర్తనలు కనుమరు వెళ్తున్నాయని రామాయణ మహాభారత చరిత్రలను తెలిపే భజన కీర్తనలనుఆలపించే భజన భక్తులను హిందూ బంధువులుగా నేటి సమాజంలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భజన భక్తులు రాములు నర్సింలు గోపాల్ శేఖర్ రామ్ చంద్రయ్య అంజయ్య శివనాగం ఆత్మలింగం సదానందం శ్రీశైలం ప్రసాద్ కుమార్ విజయ్ రవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వలసల జిల్లాలకే పేరు ప్రఖ్యాతి గాంచిన టాస్క్ సిఓఓ

● వివరాలు వెల్లడించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 15 (నినాదం న్యూస్) :** వలసల జిల్లాకే వన్నె తెచ్చే విధంగా యునైటెడ్ న్యూయార్క్ నగరంలో జరిగిన 1ఎం1బి 8వ ఇంపాక్ట్ సమ్మిట్లో పాల్గొనేందుకు టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికైన యువ ఆవిష్కర్తల బృందం ప్రతిభ చాటింది. కరువు జిల్లాగా పేరుగాంచిన పాలమూరు ప్రాంతంలో పుట్టి అత్యున్నత నగరమైన న్యూయార్క్లో జరిగిన గ్లోబల్ స్టేజ్ ఐక్యరాజ్యసమితి వేదికపై టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రసంగించారు. యువతలో గ్రీన్ స్కిల్స్ నైపుణ్యాలు వాటిని పెంపొందించే లక్ష్యాల గురించి సభాముఖంగా వివరించారు. తెలంగాణ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ సహకారంతో గ్రీన్ స్కిల్స్ అకాడమీ ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్, టీ-హబ్, టీ-వర్క్స్ ద్వారా రాష్ట్రంలోని కళాశాలల్లో చదువుతున్న యువతలో గ్రీన్ స్కిల్స్ను పెంపొందించడమే లక్ష్యంగా అకాడమీ వర్క్స్ చేస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. వన్ ఎం. వన్ బి, గ్రీన్ స్కిల్స్ అకాడమీలో ఐదు నెలల నాయకత్వ శిక్షణ, సమస్య పరిష్కార నైపుణ్యాల శిక్షణ ఇస్తారని రాష్ట్రం నుంచి 200 మంది ఫైనలిస్టుల నుంచి యువ ఆవిష్కర్తలను ఎంపిక చేసి న్యూ యార్క్లోని ప్రధాన కార్యాలయంలో జరిగే ఇంపాక్ట్ సమ్మిట్కు పంపిస్తారని తెలిపారు. ఐక్యరాజ్యసమితి అంగీకారం పొందిన నాన్ ప్రాఫిట్ సంస్థ ద్వారా యువకులను భవిష్యత్తు అవసరాలకు సిద్ధపరచడంతో పాటు సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు నేర్పించడం దీని లక్ష్యమని, 2014లో స్థాపించబ డిన ఈ వేదికకు ఆర్థికంగా, సామాజికంగా ప్రత్యేక స్థానం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువ ఆవిష్కర్తల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లల్లో దాగివున్న సమర్థతను గుర్తించి వారిని గ్లోబల్ స్టేజ్ వరకు తీసుకెళ్లెలా చేసిన సీఎం రేవంత్ రెడ్డి దూర దృష్టి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నిబద్ధత, ఐటిఈ అండ్ సీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జైష్ రంజన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రోత్సాహం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.


## కేటీఆర్ దృష్టికి మున్సిపల్ ప్రైవేట్ ఉద్యోగుల సమస్యలు



**అల్వాల్, నవంబర్ 15 (నినాదం న్యూస్):** కేటీఆర్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు తెలియజేసి అసెంబ్లీలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కృషి చేయాలని అవుట్సోర్సింగ్ అల్వాల్ సంఘం అధ్యక్షులు వెంకటేష్ కేటీఆర్ కు తెలిపారు. తమ సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి పరిష్కార దిశముగా కృషి చేయాలని వెంకటేష్ కేటీఆర్ ను కోరారు ముఖ్యంగా ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ ద్వారా జీతాలు అందేలా కృషి చేయాలన్నారు

# విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

● మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్






**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాణిక్య నగర్, చింతల్ ఢిల్లీ వరల్డ్ స్కూల్ ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు ఐడిపిఎల్ చౌరస్తాలోని ఎంపీ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కెఎం ప్రతాప్ మాట్లాడుతూ, సీబీఎస్ఈ బోధనతో విద్యార్థులలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, క్రీడలతోపాటు మన దేశ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులలో అవగాహన కల్పించడం ఆదర్శప్రాయమని కొనియాడారూ. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక వేడుకలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఢిల్లీ వరల్డ్ స్కూల్ సంస్థల చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, మోటివేషనల్ స్పీకర్ కృష్ణ చైతన్య, ఢిల్లీ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ రమ్య, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**



రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పకడ్బందీగా ఆదివారం ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ సంపత్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలను పరిశీలించిన ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**



కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ జాక్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బిసి నాయకులు ముంజల బిక్షపతి గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న బీసీ జాక్ రాష్ట్ర నాయకులు కోల జనార్ధన్ మాట్లాడుతూ బీసీలు రాజ్యాధికార దిశగా పనిచేయాలని వచ్చే స్థానిక ఎన్నికలలో రాజకీయాలకతీతంగా బీసీలను గెలిపించుకోవాలని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బీసీ ముఖ్యమంత్రి చేయాలని, అన్ని రాజకీయ పార్టీలు సైతం బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బీసీ రాష్ట్ర నాయకులు జంపాల రవీందర్, సమ్మయ్య, రాణా ప్రతాప్, గంద్రకోట జాంబన్న, అనిల్, కోటన్న, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల మరణాలు ప్రతిపక్షాలకు పట్టవా

### - కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
ప్రముఖ సినిమా హిరో అల్లు అర్జున్ అరెస్టు గురించి మాట్లాడే ప్రతిపక్ష నాయకులకు సామాన్యుల మరణాలు పట్టవా అని ములుగు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ ప్రశ్నించారు. సామాన్య కుటుంబానికి చెందిన రేవతి అనే మహిళ మరణం గురించి కనీసం సానుభూతి కూడా తెలుపకపోవడం విడ్డూరమని ఆయన అన్నారు. తొక్కిసలాటలో చనిపోయిన రేవతి మరణం గురించి కనీసం మాట్లాడకుండా అల్లు అర్జున్ అరెస్టు గురించి మాట్లాడడం ప్రతిపక్ష నాయకుల విజ్ఞతకు నిదర్శనమన్నారు. ఇటీవల పుష్ప- 2 మూవీ విడుదల సందర్భంగా ముందస్తు ప్రయోజన ప్రదర్శన ప్రచారం కోసం సంధ్య సినిమా థియేటర్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి కేంద్రం వద్దకు సమాచారం ఇవ్వకుండా ప్రముఖ కథానాయకుడు అల్లు అర్జున్ వచ్చి హడావిడి చేయగా అభిమానులు అందరూ చుట్టుముట్టగా ఆ అభిమానుల జన సందోహంలో ఇరుక్కున్న రేవతి అనే మహిళ తన తొమ్మిది సంవత్సరాల కుమారుడిని కాపాడబోయి తొక్కిసలాటలో మృతి చెందిందని ఆయన గుర్తు చేశారు. రేవతి మరణం గురించి మాట్లాడని ప్రతి పక్ష నాయకులు ప్రముఖ కథానాయకుడు అల్లు అర్జున్ అరెస్టు గురించి మాట్లాడడం సిగ్గు చేటని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రజాక్షేత్రంలో ప్రజల ఓట్లతో గెలిచి ప్రజల కోసం కాకుండా ప్రముఖుల అరెస్టుల కోసం మాట్లాడడం విడ్డూరమన్నారు. ప్రతిపక్ష పార్టీలు కేవలం ప్రభుత్వం మీద బురద జల్లడం కోసం ప్రయత్నిచడం తప్ప ప్రజల కోసం మాట్లాడట్లేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందరికీ న్యాయం జరిగేలా చూస్తుందని, చట్టం ఎవరికి చుట్టం కాదని, తప్పు చేస్తే సామాన్యుడు అయిన ప్రముఖ సినీ హీరో అయినా ఒకేలా ఉంటుందని అన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే మహిళ మృతి

### - బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
### - నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి నాయకుల డిమాండ్

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**



ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగానే చిలుముల లక్ష్మి అనే మహిళ మృతి చెందిందని తెలంగాణ రాష్ట్ర నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కావేరి చిన్ని కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య, లీగల్ అడ్వైజర్ రత్నం సుదర్శన్ నేతలు ఆరోపించారు. ఆదివారం కన్నాయిగూడెం మండలం దేవదూల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్ ఎదుట అరగంట పాటు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 14న హ్యన్మకొండ 2 డిపోకు చెందిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు డ్రైవర్ గడ్డం రాజ మహేందర్ నిర్లక్ష్యం కారణంగా దేవదూల గ్రామానికి చెందిన చిలుముల లక్ష్మి మృతి చెందిందన్నారు. బుట్టాయిగూడెం గ్రామపంచాయతీలో ఆర్టీసీ బస్ స్టాప్ వద్ద చిలుముల లక్ష్మి బస్సు ఆపి ఎక్కే క్రమంలో బస్ డ్రైవర్ బస్ ఆపక పోవడంతో లక్ష్మి అనే మహిళపై నుంచి బస్సు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. లక్ష్మి మృతితోఆ కుటుంబం పెద్దదిక్కు కోల్పోయి రోడ్డున పడిందని, నిర్లక్ష్యం వహించిన డ్రైవర్ కండక్టర్లపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లక్ష్మి కుటుంబానికి రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తూ ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు చిలుముల రాంబాబు, జిల్లా అధ్యక్షులు ధికొండా నరసింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, కొండగొర్ల పోషయ్య, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జి శునార్కని శ్యామ్, జిల్లా నాయకులు మావూరి వెంకటయ్య, మండల నాయకులు చిలుముల బాలకృష్ణ, చిలుములు సారయ్య, దుర్గం వెంకటయ్య, చిలుముల ఐలయ్య, చిలుముల పాషయ్య చిలిములు సుశీల తదితరులు పాల్గొన్నారు.

## బీజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి



**చౌటుప్పల్ డిసెంబర్ 15(నినాదం న్యూస్):**
మండలంలోని గుండ్లబావి (రెడ్డిబావి) గ్రామం లో బీజేపీ బూత్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, చౌటుప్పల్ రూరల్ మండల అధ్యక్షులు చినకని మల్లేశం యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి కైరంకొండ అశోక్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ లు హాజరై మాట్లాడుతూ రాబోయే సంస్థాగత ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. అనంతరం రెడ్డిబావి( గుండ్లబావి) నూతన బూత్ కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా నందగిరి వెంకటేష్ గౌడ్, కార్యదర్శిగా నూకల సాయికిరణ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నందగిరి రమేష్ గౌడ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నాతి సురేష్, బీజేవైఎం మండల కార్యదర్శి నందగిరి శ్రావణ్, అనుముల రాఘవేంద్ర,రాంప్రసాద్,మహేష్, వంశీ, నవీన్, వినయ్, సాయి తేజ, కార్తీక్, లింగస్వామి, నర్సిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అక్షరాల ఒడి .. అమీనాబాద్ పల్లె

- కొలువుల నెలవు ఈ గ్రామం చైతన్యం దిశగా గ్రామం
- 150 మంది ప్రభుత్వ ఉద్యోగులు, 300లకు పైగా ప్రైవేట్ ఉద్యోగులు
- ఉద్యోగాల్లో ఉన్నతమైన బాధ్యతలు
- అభివృద్ధిలోనూ గ్రామం ముందంజ
- ఉద్యోగ మిత్ర మండలి పేరుతో సామాజిక కార్యక్రమాలు



**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):**
:ప్రతి ఊరికి ఒక ప్రత్యేకత ఉంటుంది.అలాగే ఈ ఊరికీ ఓ ప్రత్యేకత ఉంది.ఎన్నో గ్రామాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువు అబ్బలేదని మధ్యలోనే బడి మాన్పిస్తారు. ఇంట్లో వెసులుబాటు లేదనే కారణంతో కూలి పనులకు పంపిస్తారు. కానీ ఈ ఊరి గ్రామస్తుల సంగతి వేరే లెవల్.అందరికీ చదువంటే ఇష్టం.తాము చదువుకోకపోయినా తమ పిల్లలను విద్యావంతులను చేసి ప్రయోజకులను చేశారు.కొలువులు సాధించేలా ప్రోత్సహించారు. ఇంతకీ ఆ గ్రామం ఎక్కడ ఉంది ? ప్రభుత్వ బడుల్లో చదివి యువత ప్రభుత్వ కొలువులు ఎలా సాధించారు? అనే అంశాలు తెలుసుకోవాలంటే ఈ కథనం చదవాల్సిందే.సూర్యాపేట జిల్లా కోదాడ కు పది కిలోమీటర్ల దూరంలో అనంతగిరి మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ గ్రామమే అమీనాబాద్ బడి బాటే బతుక్కి బంగారు బాటని ఆ గ్రామస్తులు కొన్ని ఏళ్ళ క్రితమే గుర్తించారు. సర్వసాధారణంగా చాలా తక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగులుంటారు.కానీ అమీనాబాద్ లో వివిధ రకాల ప్రభుత్వ ఉద్యోగాలు చేసేవారు సుమారు150 మందికి పైగా, ప్రైవేట్ ఉద్యోగాలు చేసే వారు వందల మంది ఉండటంతో గ్రామం ప్రత్యేక గుర్తింపు పొందుతోంది.గ్రామంలో ఎక్కువగా మధ్య తరగతికి చెందిన వారు వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు.కానీ తమ పిల్లలను చదివించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలన్న ఆతల్లిదండ్రుల సంకల్పమే నేడు ఆగ్రామంలో అనేక మంది ఉద్యోగులకు నిలయంగా చేసింది.మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో అమీనాబాద్ గ్రామం ఉంది.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించారు అమీనా బాద్ బిడ్డలు.ఉద్యోగం సాధించాలన్న దృఢసంకల్పం,పట్టుదలే మెజార్టీ ప్రభుత్వ ఉద్యోగాలతో నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు...

**ఉద్యోగాల్లో ఉన్నతమైన బాధ్యతలు**

గ్రామంలో జనాభా2500 పైగా,650 కుటుంబాలు, 1600 మంది ఓటర్లు ఉన్నారు.గ్రామంలో 70కి పైగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా,30కి పైగా పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో,రెవిన్యూ ఉన్నత అధికారులుగా,సైనికులుగా,విద్యుత్ శాఖలో తోపాటు వివిధ శాఖలలో ఉద్యోగాల్లో ఉన్నతమైన బాధ్యతలు స్వీకరించి సమాజాన్ని ముందుకు నడిపించేలా వ్యవహరిస్తున్నారు.ప్రభుత్వ శాఖల్లోనే కాకుండా దేశ,విదేశాల్లో ప్రైవేట్ రంగాల్లో ఈ గ్రామం నుంచి ప్రాతినిధ్యం ఎక్కువే.వివిధ ప్రైవేట్ కంపెనీల్లో సీఈఓలుగా,మేనేజర్లుగా,సూపర్‌వైజర్లుగా ఉన్నత స్థానాల్లో పని చేస్తున్నారు.వారంతా ఉద్యోగాలకే పరిమితం కాకుండా గ్రామంలో చదువుకున్న యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.నిత్యం వారిలో చైతన్యం నింపుతూ జీవనోపాధి మార్గాల అన్వేషణకు దారులు చూపిస్తున్నా రు.అలాగే అనేక మంది ఈ గ్రామం నుంచే బిల్డర్లుగా,కళాకారులుగా,సినీరంగంలో హైదరాబాద్‌లో తమదైన ప్రతిభ చాటుతున్నారు. అభివృద్ధిలోనూ గ్రామం ముందంజ... గ్రామంలోని అన్ని వీధుల్లో సిమెంటు రోడ్లే దర్శనమిస్తాయి.ప్రధాన వీధుల్లో మురుగు కాలువలు నిర్మించారు.పాఠశాల, అంగన్‌వాడీ స్కూల్లో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు.గ్రామంలో పశువుల పాకలు మినహా ఒక్క పూరిల్లు కనిపించదు.రెండు, ఒక అంతస్తు భవనాలు ఎక్కువగానే ఉన్నాయి.పురాతన ఆంజనేయ స్వామి ఆలయం రామాలయంతో పాటు,రెండు చర్చిలు,మసీదు ఉన్న ఈ గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తలపించేలా ఉంటుంది.సంక్రాంతి పండుగ వస్తే గ్రామంలోని ఉద్యోగులందరూ గ్రామానికి చేరుకుంటారు.దీంతో గ్రామం మొత్తం సందడిగా ఉంటుంది...

**ఉద్యోగ మిత్ర మండలి పేరుతో సామాజిక కార్యక్రమాలు**

ఉన్న ఊరు కన్నతల్లి వంటిదనే నానుడికి నిదర్శనంగా ఉద్యోగస్తులందరూ కలిసి ఊరికి సేవచేయాలన్న సంకల్పంతో ఉద్యోగ మిత్ర మండలి పేరిట స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారు.ప్రభుత్వ ఉద్యోగులు తమవంతు సహాయంగా డబ్బులు జమచేసి విద్యార్థులకు ఉచితంగా వివిధ సామగ్రి అందించడంతోపాటు,తమ తోటి ఉద్యోగుల తోపాటు మిత్రులు చనిపోతే వారి కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనందిస్తున్నారు.గ్రామంలో విద్యార్థుల్లో మేథాశక్తిని పెంపొందించడం, నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య వంతులుగా తీర్చిదిద్దుతున్నారు. ఏడాది సైతం ప్రకటించిన పలు ప్రభుత్వ ఉద్యోగులలో సైతం గ్రామంలో 15 మందికి పైగా కొలువులు సాధించారు. మరి కొంతమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారు ఉంటే మిగతావారు వారిని ఇన్స్పిరేషన్ గా తీసుకొని ఉద్యోగాలు సాధించేందుకు కృషి చేస్తారు అనేది నిజంగా ఈ గ్రామాన్ని చూస్తే అనిపిస్తుంది...

**చదువే ముఖ్యం.....**



తహశీల్దార్ తూనం నాగేశ్వరరావు, అమీనాబాద్ గ్రామవాసి... ఒక తరం కంటే మరో తరం మెరుగైన జీవితం గడపాలంటే చదువు ఒక్కదానితోనే సాధ్యం.బాగా చదువుకుంటే మంచి ఉద్యోగాలు వస్తాయి.ఉద్యోగాలు వస్తే జీవన ప్రమాణాలు వాటంతట అవే పెరుగుతాయి.మా అమ్మానాన్న అదే ఆలోచించారు.కష్టపడి మమ్మల్ని చదివించారు.వారి ఆకాంక్షేనిప్పుడు ఎమ్మార్వో గా ఉన్నత స్థాయిలో ఉంచింది.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 తొలిరోజు పరీక్ష





**కోదాడ, డిసెంబర్ 15(నినాదం న్యూస్):**
కోదాడలో ఆదివారం గ్రూప్-2 తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 19 సెంటర్లలో 7887 మంది విద్యార్థులకు గాను ఉదయం 3605 హాజరుకాగా 4282 గైర్హాజరు అయ్యారు. సాయంత్రం 3595 మంది హాజరుకాగా 4292 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను రెవెన్యూ అధికారులు తనిఖీ చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు పోలీసులు ఏర్పాటు చేశారు. కాగా నేడు పేపర్ మూడు, నాలుగు జరగనున్నాయి.

**ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులని అనుమతించిన అధికారులు...**
కోదాడ పట్టణ కేంద్రంలో ఆదివారం టీఎస్పీఎస్సీ గ్రూప్-2 పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను సిబ్బంది లోనికి అనుమతించలేదు. పట్టణ కేంద్రంలోని సన ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి ఇద్దరు, కిడ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇద్దరు, ఎస్వీ డిగ్రీ కళాశాల ముగ్గురు, గూగుల్ మ్యాప్ తప్పుగా చూపించడంతో వాగ్దేవి జూనియర్ కళాశాలలో కేంద్రానికి ఇద్దరు అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో అనుమతించలేదు.

## ఎస్సీ రిజర్వేషన్ అడ్డుకునే మాలలను బహిష్కరిస్తాం






- మాదిగల ఐక్య వేదిక

**జమ్మికుంట, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మాదిగల సమగ్ర అభివృద్ధి కోసం మాదిగల తక్షణ కర్తవ్యం అనే అంశం పైన ఆదివారం మాదిగల ఐక్య వేదిక ద్వారా హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్స్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మాదిగ జాతి కి ఏం కావాలో ఏం అన్యాయం జరుగుతుందో అని మాదిగ జాతి సోదరులు విశ్లేషణ చేసుకోవడం జరిగింది ఈ సభ ద్వారా అందాల్సిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలనీ అందరూ ఆకాంక్షించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా మూడు ముఖ్యమైన తీర్మానాలు చేయడం జరిగింది. (1) కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు వివేక్,కెఆర్ నాగరాజు మరియు రేంజర్ల రాజేష్ లను దలిత సమాజం మరియు మాదిగ సమాజం నుండి బహిష్కరణ(2)మాలలు యస్సి రిజర్వేషన్ పై వైఖరి మార్చుకోకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మాదిగలను ఓట్లు అడగకూడదు మీమ్మల్ని మా మాదిగలు ఓట్లు అడగరని తీర్మానం చేశారు.(3)మాదిగలు ఏం పార్టీ లో ఉన్న పార్టీలకు అతీతంగా గెలిపించాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ సభ నిర్వాహకులు తిప్పారపు సంపత్ సభాధ్యక్షులు రుద్రారపు రాంచందర్ మారపెల్లి శ్రీనివాస్ మాదిగ మహిళా విభాగం సోదరి ఆకినపెల్లి శిరీష మిడిదొడ్డి శ్రీనివాస్ కొంద్ర నరేష్ మొలుగూరి పూర్ణచందర్ పర్లపెల్లి రమేష్ మిడిదొడ్డి రాజు ఏర్ర రవీందర్ ఏర్ర రమేశ్ బోరగాల రాజయ్య సతీష్ మోరె మధు టేకుల శ్రావణ్ కొలుగూరి కిరణ్ మోలుగూరి ప్రభాకర్ వేల్పుల రత్నం బొడ్డు సంజీవ్ వేల్పుల విజయ్ ఏర్ర నాగరాజు అడ్వకేట్ మొలుగూరి సదయ్య తునికి సమ్మయ్య మిడిదోడ్డి స్వామి మునిగాల మధు మేకల రవీందర్ రవీతేజ ఎర్ర శ్రీధర్ ఆరపెల్లి ఎల్లయ్య లంకదాసరి కళ్యాణ్ శనిగరపు భాస్కర్ తదితరులు పాల్గొన్నడం జరిగిందిలి

## నాకు పార్టీ నాయకత్వం పెద్ద బాధ్యతలు అప్పగించింది

- ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు ప్రయత్నిస్తున్నా
- నాకు పార్టీ పగ్గాలు అప్పగిస్తారనేది ఊహాగానాలే
- కరీంనగర్ మీడియాతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్



**కరీంనగర్, డిసెంబర్ 15(నినాదం న్యూస్ ):**
బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులోనే తాను లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పార్టీ నాయకత్వం తనకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పెద్ద బాధ్యతలను అప్పగించింద న్నారు. ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు తాను చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నానని చెప్పారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగిస్తారని వస్తున్న వార్తలు, జరుగుతున్న ప్రచారమంతా ఊహాగానాలేనని కొట్టిపారేశారు. పార్టీ నాయకత్వం అసలు రాష్ట్ర అధ్యక్ష పదవిపై ద్రుష్టి సారించనేలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్ష నియామకం విషయంలో బీజేపీ అధిష్టానం తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని, అందరూ దానికి కట్టుబడి ఉండాలని కోరారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయూ) కరీంనగర్ జిల్లా ఎన్నికల్లో ఎన్నికల్లో విజయం సాధించిన నాయ కులు కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా గెలిచిన నాయకులం దరికీ పేరు పేరునా అభినందనలు తెలిపడంతోపాటు ఘనంగా సన్మానించారు. నూతన టీం జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి క్రుషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు భారతీయ జనతా పార్టీలో పోలింగ్ అధ్యక్షుడి నుండి జాతీయ అధ్యక్ష నియామకం వరకు సమిష్టి నిర్ణయాల మేరకే జరుగుతాయి. ప్రస్తుతం సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయి. జిల్లా, రాష్ట్ర అధ్యక్ష నియామకాల అంశమే చర్చకు రాలేదు. నాపై అభిమానంతో కొందరు ప్రచారం చేస్తున్నారు. పార్టీ నాయకత్వం నాకు హోంశాఖ సహాయ మంత్రిగా పెద్ద బాధ్యతలు అప్పగిం చింది. సమర్థవంతంగా నిర్వర్తించి న్యాయం చేసేందుకు ప్రయ త్నిస్తున్నా. అంతే తప్ప నేను రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులోనే లేను.

## హక్కుల కోసం చలో హైదరాబాద్



**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):**
గ్రామపంచాయతీ కార్మికుల హక్కుల కోసం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ఈనెల 17న జరిగే ధర్నా కార్యక్రమానికి అనంతగిరి మండలం నుండి పంచాయతీ కార్మికులు భారీ సంఖ్యలో హాజరుకావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ పిలుపునిచ్చారు. అనంతగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులతో సమావేశమై మాట్లాడారు...గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యం కాపాడుతున్న పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా కార్మికులు అందరం జేఏసీగా ఏర్పడి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేగ హనుమంతు, నెమ్మది ఉపేందర్, కష్టాల ఏసన్న, కుక్కల కిరణ్, కోకల హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాత్రేయ స్వామి వారి జయంతి వేడుకలు



**చింతపల్లి, డిసెంబర్ 15 ( నినాదం న్యూస్) :**
మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో కొలువై ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీ దత్తాత్రేయ స్వామి వార్ల విగ్రహాలకు పంచామృతాభిషేకం, పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వారి వ్రతాలను ఆచరించారు. భక్తులు ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య, పావని దంపతులు, ప్రధాన కార్యదర్శి కొమ్మరిశెట్టి వెంకటయ్య,చంద్రకళ దంపతులు, కోశాధికారి వూరే కృష్ణయ్య దంపతులు, కమిటి సభ్యులు కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గీతా మందిర్‌లో ధనుర్మాస ఉత్సవాలు

**జమ్మికుంట, డిసెంబర్ 15 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరంలో గత 304 సంవత్సరాలుగా ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాస మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజు ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం కుడారై పాయస నివేదన తోపాటు గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు ఉదయం పాశురాలు కృష్ణ గోదాదేవి అష్టోత్తరం తోపాటు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# విజయవంతంగా విశాఖ నేవీ మారథాన్..

• 15వేల మంది హాజరు



**అమరావతి, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** భారత నౌకాదళం ఈస్ట్రన్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో విశాఖ ఆర్‌కే బీచ్‌రోడ్‌లో ఆదివారం నిర్వహించిన 9వ వైజాగ్ నేవీ మారథాన్ 2024 విజయవంతం అయ్యింది. ఈ మారథాన్‌లో సుమారు 15 వేల మంది స్థానికులు, ఇతర రాష్ట్రాలు, 9 దేశాల నుంచి వచ్చిన మారథాన్ క్రీడకారులు పాల్గొన్నారు. నిర్వాహకులు నాలుగు విభాగాల్లో 42, 21, 10, 5 కి. మీల మారథాన్ నిర్వహించగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈస్ట్రన్ నేవల్ కమాండ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్ జెండాను ఊపి మారథాన్ ప్రారంభించారు. మారథాన్‌లో గెలిచిన విజేతలకు రూ. 10 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ అడ్మిర్ రాజేశ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య జీవన ప్రమాణాలు పెంచేందుకు మారథాన్ లాంటీ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. అందరూ ఆరోగ్యకరంగా ఉన్నప్పుడు ఆరోగ్య సమాజాన్ని తయారు చేసుకోవచ్చని సూచించారు.

## శ్రీశైలంలో మరోసారి చిరుత సంచారం

**శ్రీశైలం, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** శ్రీశైలంలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. శ్రీశైలం జలాశయం సమీపంలో రోడ్డు పక్కన గోడపై కూర్చొని చిరుత కనిపించింది. అటువైపుగా వెళ్తున్న వాహనదారులు ఒక్కసారిగా చిరుతను చూసి ఉలిక్కిపడ్డారు. మరికొందరు ప్రయాణికులు రోడ్డుపై కూర్చున్న చిరుతపులిని వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. చిరుత సంచారం నేపథ్యంలో స్థానికులు, శ్రీశైలం క్షేత్రానికి వచ్చే భక్తులు భయాందోళనలకు గురవుతున్నారు. శ్రీశైలంలో ఇటీవల చిరుత సంచారం ఎక్కువైంది. ఇటీవల ఆర్టీసీ బస్టాండ్, ఏఈవో నివాసానికి సమీపంలో కూడా చిరుత కనిపించిందనే వార్తలు వైరల్‌గా మారాయి. ఈ క్రమంలో భక్తులతో పాటు స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ, దేవస్థానం ఉన్నతాధికారులు సూచించారు. స్థానికులు రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లొద్దని సలహానిచ్చారు. మరోవైపు



నంద్యాల జిల్లా మహానంది క్షేత్రంలోనూ చిరుత సంచరం కలకలం రేపుతోంది. గాజులపల్లి సమీపంలో స్థానికులకు చిరుత కనిపించింది. దీంతో వారు వెంటనే పోలీసు సమాచారం అందించారు. దీనిపై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించామని.. అధికారులు బోను ఏర్పాటు చేసే వరకు స్థానికులు, యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒంటరిగా తిరగవద్దని హెచ్చరించారు.

## తల్లికిసాయం, తండ్రికి స్నేహం..

# అన్నదమ్ములకు ఆసరా

• మంత్రి నిమ్మల రామానాయుడు

**ప.గో. జిల్లా, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** మంత్రి నిమ్మల రామానాయుడు ఆదివారం ఉదయం పాలకొల్లులో 'సేవ్ గర్ల్ చైల్' పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 2కే రన్ ప్రారంభించారు. ఇందులో విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భారీగా బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక నేతలు, హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ నాగరాణి, తదితరులు హాజరయ్యారు. 'భ్రూణ హత్యలను నిర్మూలిద్దాం, ఆడపిల్లలను రక్షించుకుందాం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**మహిళలను గౌరవించే దేశం మనది**

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. మహిళలను గౌరవించే దేశం మనదని.. ఎమ్మెల్యే అంటే ప్రభుత్వ కార్యక్రమాలే కాదు.. సామాజిక చైతన్య కార్యక్రమాలు కూడా చేపట్టాలన్నారు. ఆడపిల్ల అంటే ఇంటికి ఎంతో అందమని, తల్లికి సాయం, తండ్రికి స్నేహం. అన్నదమ్ములకు ఆసరాగా ఉంటుందని అన్నారు. బాలికల పట్ల చిన్నచూపు పోవాలనే ఈ కార్యక్రమం చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే, ఆడపిల్లల సంఖ్య తగ్గుతోందన్నారు. వారిని కాపాడుకాల్సిన బాధ్యత మనపై



ఉందన్నారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని, ఆడపిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే, మంచి స్థాయికి వెళతారని వ్యాఖ్యానించారు. ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారన్న నమ్మకం గల దేశం మనదని, తాను మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రతి రెండేళ్లకోసారి ఈ కార్యక్రమం నిరహిస్తూ వస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. సామాజిక బాధ్యత కింద ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఒకప్పుడు ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టిందని అనుకునే వారని... ఇప్పుడు పరిస్థితులు మారి... ఆడపిల్ల అంటే భారంగా, గుండెలపై కుంపటిలా భావిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి నుంచి మార్పు రావాలని, మహిళలు ఎవరిపైనా ఆధారపడకూడదనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.

## పొట్టి శ్రీరాములు దేశం గర్వించే నాయకుడు..

• ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదివారం విజయవాడలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతుండగా గట్టిగా మాట్లాడాలని అభిమానులు కోరారు. వర్ధంతి కదా.. అరిస్తే బాగోదు అంటూ పవన్ ఛలోక్తి విసిరారు. మహనీయుల వర్ధంతి, జయంతిలు చేయాలని, భవిష్యత్తు తరాలకు వారి సేవలను తెలిసేలా చేయాలని అన్నారు. మనుషులకు మరుపు చాలా సహజమని, ఇటువంటి కార్యక్రమాలు ద్వారా మనం గుర్తు చేసుకుంటామని పవన్ అన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు 53 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు విడిచారని, కేవలం సమాజం కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం బతికిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పవన్ కల్యాణ్ కొనియాడారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత పొట్టి శ్రీరాములు గొప్ప తనం అర్థమైందన్నారు. ఆయన విగ్రహం వెతకాలంటే ఆర్య వైశ్య సమాజంలోనే దొరికేదని.. ఆయన ఒక కులానికి కాదు... దేశం మొత్తం గర్వించే నాయకుడని వ్యాఖ్యానించారు. ఆయన జివిత గాథతో ప్రదర్శించిన డాక్యుమెంటరీ బాగుందని, హిస్టరీ బుక్‌లు చదవడం ద్వారా తాను ఎన్నో విషయాలు తెలుసుకున్నానని, తెలుగు వారి ఉనికి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును ఆనాడు జాతీయ నాయకత్వం వ్యతిరేకించిందన్నారు. పొట్టి శ్రీరాములు మృతదేహాన్ని మోయడానికి నలుగురు రాకపోవడం కలచి వేసిందని, మనం తెలుగు వాళ్లం అని ఈరోజు గర్వంగా చెబుతున్నామంటే అది



పొట్టి శ్రీరాములు త్యాగమే కారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈరోజు ఆత్మార్పణ దినం చాలా గొప్పగా చేయాలని సిఎం చంద్రబాబు సంకల్పించారని, సమయం తక్కువగా ఉన్నందువల్ల ఇలా చేయాల్సి వచ్చిందని పవన్ అన్నారు. వచ్చే ఏడాది నుంచి తెలుగు వాళ్లంతా ఆత్మార్పణ దినం గొప్పగా చేయాలని పిలుపిచ్చారు. కుటుంబం కన్నా సమాజం ముఖ్యం అనుకున్న వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, ఆయన గొప్పతనం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాబినెట్ సహచరులకు చెప్పార్నారు. ఇంత గొప్ప గా చెప్పి, స్ఫూర్తి నింపిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. తనకు ఈ పదవి వచ్చిందన్నా, తెలుగు వాళ్లు అన్నా.. పొట్టి శ్రీరాములు త్యాగమే కారణమని పవన్ కల్యాణ్ అన్నారు. మదరాసీలు కాదు... నేను తెలుగు వాడిని అని చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఒక పార్టీ ని నడపటం చాలా కష్టం, పాలసీలు అమలు చేయడం కష్టమని.. చంద్రబాబు ఇలా పార్టీని నడిపి, ప్రజలకు చేరువ చేయడం గొప్ప విషయమని అన్నారు. 2047 విజన్ ద్వారా కుల మాతాలకు అతీతంగా అభివృద్ధి చెందుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. విజన్2047 ను విమర్శించే వాళ్లు..2020 విజన్ ను గుర్తు తెచ్చుకోండన్నారు. హైదరాబాదులో రాళ్లు, రప్పలు ఉన్న ప్రాంతాలు ఇప్పుడు ఎలా ఉన్నాయో చూడాలన్నారు. తప్పకుండా ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని. విజన్ 2047 ను ముందుకు తీసుకు వెళ్లేందుకు కంకణ బద్ధులై ఉంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## ఆ హక్కు వైసీపీకి లేదు..

• మంత్రి బాల వీరాంజనేయ స్వామి విసుర్లు



**ప్రకాశం, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** ధర్నాలు చేసే హక్కు వైసీపీ నాయకులకు లేదని మంత్రి బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నారో కూడా వారికి తెలియదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు. రైతులు, పేదల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో అందర్నీ మోసం చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అంకితభావంతో ఉందని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులు కూడా మంచి రిజల్ట్స్ సాధించే విధంగా పని చేస్తున్నామని మంత్రి బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

## తనలాగే అందరూ జైలుకెళ్లి రావాలని అనుకుంటున్నారేమో..


• సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. డబ్బు సంచులతో రెడ్ హ్యాండెడ్‌గా దొరికి జైలుకు వెళ్లొచ్చిన రేవంత్ రెడ్డి.. తనలాగే అందరూ జైలు జీవితాన్ని అనుభవించాలని భావిస్తున్నట్లు ఉన్నారని విమర్శించారు. ఈ మేరకు ఓ నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను ట్విట్టర్ (ఎక్స్) ద్వారా షేర్ చేస్తూ మండిపడ్డారు. ఓ ప్రభుత్వ స్కీమ్ ద్వారా తమ సంస్థపై ప్రభావం పడే అవకాశం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినందుకు జైలుకు పంపిస్తానని ప్రతిష్టాత్మక సంస్థ అయిన నెల్ అండ్ టీ కంపెనీకి చెందిన సీఎక్స్‌ఓను బహిరంగంగా, నిర్మొహమాటంగా బెదిరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇలాంటి పనికిమాలిన ప్రకటనలతో పారిశ్రామిక వర్గాలకు ఏం సందేశం ఇవ్వాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. పెట్టుబడులను ఆకర్షించడానికి ఇదేనా మీరు అనుసరిస్తున్న వ్యూహమని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీని నిలదీశారు.

# 2027లోనే ఎన్నికలు..

• అందరూ సిద్ధంగా ఉండాలి
• వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి



**అమరావతి, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి జమిలి ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికల్లో భాగంగా 2027లోనే ఎన్నికలు వస్తాయని, వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. విశాఖ నగరంలో వైసీపీ కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయని, అసెంబ్లీ, ఎంపీ స్థానాలు పెరుగుతాయని అన్నారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తారని వెల్లడించారు. గత ఆరు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో ఓడిపోయామన్న ఆందోళన అవసరం లేదని అన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నాయకులను ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. ఆరు నెలల్లో చంద్రబాబు ప్రభుత్వం 72 వేల కోట్లు అప్పు తెచ్చి సంక్షేమానికి 200 కోట్లు ఖర్చు చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, అరకు ఎంపీ తనూజ రాణి, వరుదు కల్యాణి, బుడి ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన వేదిక.. నాయకులకు తప్పిన ప్రమాదం




**అమరావతి, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** ఏపీలోని కాకినాడలో వేదిక కూలి పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి నష్టం జరుగలేదు. కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) చైర్మన్‌గా జనసేనకు చెందిన తుమ్మలబాబును ప్రభుత్వం నామినేట్ చేసింది. ఆదివారం పదవి ప్రమాణం స్వీకారం ఏర్పాటు సందర్భంగా అధికారులు వేదికను ఏర్పాటు చేశారు. ఈ వేదికపై చైర్మన్‌తో పాటు టీడీపీ సీనియర్ నాయకుడు. మాజీ మంత్రి యనమాల రామకృష్ణ , మరో నేత పంతం నానాజీతో పాటు పరిమితికి మించి వేదికపై వచ్చారు. దీంతో వేదిక ఒక్కసారిగా కూలిపోవడంతో అందరూ కింద పడ్డారు. వేదిక ఎత్తు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అనంతరం కింద పడ్డ నాయకులను సురక్షితంగా కాపాడారు. కొద్దిసేపు తరువాత ప్రమాణస్వీకారం యథావిధిగా కొనసాగింది.

## వైసీపీ హయాంలో రాష్ట్రం తిరోగమనం

• ఏపీ సీఎం చంద్రబాబు



**అమరావతి, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** ప్రజలకు మంచి చేసే వ్యక్తులను, చెడు చేసే నాయకులను ఎప్పుడూ గుర్తించుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలను కోరారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం తిరోగమనంలో పయనించిందని ఆరోపించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్ఫూర్తినిచ్చిన నాయకులను గుర్తుపెట్టుకుంటూనే 2014-19లో టీడీపీ అందించిన పాలనను గుర్తించుకోవాలని సూచించారు. 2019-24వరకు ఉన్న వైసీపీ అన్ని రంగాలను నిర్వీర్యం చేయడంతో పాటు టీడీపీ చేపట్టిన అభివృద్ధిని ప్రభుత్వం పక్కనపెట్టిందని విమర్శించారు. అమరావతిని, పోలవరాన్ని వైసీపీ నాశనం చేసిందని పేర్కొన్నారు. 2019లో వైఎస్ జగన్ ప్రజల నెత్తిన చెయ్యిపెట్టి, ఆస్తులే రాయించుకునే పరిస్థితి తీసుకొచ్చారని ఆరోపించారు. గత ఐదేళ్లు రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కేంద్రంలో ఏపీ పరపతి పెరిగింది కాబట్టి అప్పుడప్పుడు ఆర్థికంగా సహాయం చేస్తూ ఆక్సిజన్ అందిస్తున్నారని వివరించారు. ఆ సహాయం కూడా లేకపోతే అనేక ఇబ్బందులు వచ్చేవని అన్నారు. ఇంకా పేదవానికి ఏవిధంగా న్యాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. త్యాగాలు చేసిన నాయకులను చూసినప్పుడు ఇబ్బందులు అధిగమించడం కష్టం కాదని అన్నారు. దేశాన్ని ఐకమత్యంగా ఉంచడం కోసం పోరాడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్, సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ..

• శ్రీవారి దర్శనానికి 18 గంటల సమయం



**తిరుమల, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీవారి దర్శనానికి 18 గంటలకు పైగా సమయం పడుతోంది. ఉచిత సర్వదర్శనం కోసం 22 కపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టైమ్‌స్లాటెడ్ దర్శనాల కోసం 9 కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉండగా.. దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. నిన్న తిరుమల శ్రీవారిని 72,962 మంది భక్తులు దర్శించుకున్నారు. 30,645 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక్కరోజులో 3.37 కోట్ల హుండీ ఆదాయం వచ్చింది.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన టీజీవో సంఘ నాయకులు

**కరీంనగర్, డిసెంబర్ 15(నినాదం న్యూస్ ):**



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కరీంనగర్ జిల్లా ఎన్నికలల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన టీజీవో సంఘ నాయకులందరూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చమిచ్చి సంఘ సభ్యులను పరిచయం చేయడం జరిగింది ఈ సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు నూతనంగా ఎన్నికైనటువంటి గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్ గౌడ్ గారిని కార్యదర్శి డా,అరవింద్ రెడ్డి ని వారి కార్యవర్గాన్ని అభినందిస్తూ ఈ సందర్భంగా టిఎన్జీవోల నాయకులు టీజీవో నాయకులు మంత్రిని కేంద్ర ప్రభుత్వ పరధిలో ఉన్న మాకు ఎలాంటి భద్రత భరోసా గ్యారెంటీ లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంను సీ పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం ఓ పి ఎస్ ను ను పునరుద్ధరించే విధంగా, మరియు ఆదాయ పన్ను పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచేందుకు తమరు చొరవ తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మీరు కూడా మా ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మడి పెల్లి కాలే చరణ్ గౌడ్ ,కార్యదర్శి సంగేం లక్ష్మణరావు డాక్టర్ అరవింద్ రెడ్డి డి ప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ నాగరాజు లైబ్రేరియన్ రామ్మోహన్ వెంకటేశ్వరరావు రామచంద్రారెడ్డి రాజేశ్వరి గడ్డం సుధాకర్ లక్ష్మీనరసింహారావు రోహిత్ వీణ మమత అభినయ్ రెడ్డి రాజు కొండల్ రెడ్డి రాజమహేందర్ రెడ్డి చంద్రకళ రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ జోయల్ రాకేష్ హమీద్ షా రాజు నాయక్ పాల్గొన్నారు.

## రెనే హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

**కరీంనగర్, డిసెంబర్ 15(నినాదం న్యూస్ ):**




ఆదివారం రోజున రిషి కాన్వెంట్ పాత బజార్ లో రెనే హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి షుగర్ ,బిపి , టేస్ట్ లు, ఈసీజీ పరీక్షలు చేయడం చేసినారు .అనుభవజ్ఞులైన డాక్టర్లచే పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. సుమారు 500 మంది ఇందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిషి కాన్వెంట్ చైర్మన్ కామారావు చెన్నప్ప , యూత్ కాంగ్రెస్ ఎక్స ప్రేసిడెంట్ అబ్దుల్ రెహమాన్ , డాక్టర్ హీనం ఫిరదోస్ ,డాక్టర్ విజయ్ కృష్ణ , నర్సింగ్ టీం పాల్గొన్నారు. రిషి స్కూల్ యాజమాన్యం అభ్యర్థన మేరకు రెని హాస్పిటల్ చైర్మన్ బంగారు స్వామి రజని ప్రియదర్శిని హాస్పటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ టెస్ట్‌కు అన్యూహ్య స్పందన

**కరీంనగర్, డిసెంబర్ 15(నినాదం న్యూస్ )**



శ్రీ శ్రీనివాస రామానుజన్ సేవలు చాలా విశిష్టమైనవని చేసిన కృషి చానా చారిత్రాత్మకమైనదని, మరవలేనిదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో శ్రీ శ్రీనివాస రామానుజన్ స్మారకార్థం నిర్వహించినటువంటి అల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్ 2024 నిర్వహణ ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి భారతదేశ గర్వించదగ్గ శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామానుజన్ చిన్నతనం నుండే గణిత శాస్త్రంపట్ల శ్రద్ధ చూపెడుతూ గణిత శాస్త్రంలో అనేక విషయాలను కనుగొని గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని రచించారని వారి సేవలను కొనియాడారు. ప్రతి విద్యార్థి రామానుజన్ వలే కృషిచేసి వారి మార్గాన్ని అనుసరించి గణితంలో అద్భుతాలు సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. ఈ విధంగా రామానుజన్ విశిష్టతను విద్యార్థులు తెలపడానికై గణిత శాస్త్రంలో పట్టు సాధించే సాదింప చేయడానికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వారి వారు చేసిన సేవలు తెలపడానికై మరియు జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ 2024 ను చాలా అట్టహాసంగా తెలంగాణ మరియు మహారాష్ట్రలో అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వివిధ పాఠశాలల కు చెందినటువంటి 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది అని చెప్పారు.కరీంనగర్ జిల్లా కేంద్రంగా నిర్వహింపబడినటువంటి ఈ పరీక్షలో సుమారు 5197 విద్యార్థులు పాల్గొని వారు ప్రతిభను చాటారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షకు సుమారు 15809 మంది విద్యార్థులు హాజరై ప్రతిభను చాటానని చెప్పారు ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించినటువంటి విద్యాసంస్థల ప్రతినిధులకు విద్యార్థులకు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల యజమాన్యాలు, కరస్పాండెంట్లు , ప్రిన్సిపాల్స్ శ్రేయోభిలాషులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యా సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుల ఐదవ వార్షికోత్సవ సమ్మేళనం

**జమ్మికుంట, డిసెంబర్ 15 (నినాదం న్యూస్) :**



జమ్మికుంట జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి (1983- 84 బ్యాచ్ ) బాల్యమిత్రుల వార్షిక సమ్మేళనాన్ని ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించారు. పదవ తరగతి చదువుకొని 40 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంలో, కలుసుకున్న బాల్య మిత్రులు ఆటపాటలతో గడిపారు. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు.ఐదు సంవత్సరాలలో బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో కరోనా సమయంలో ఆహార పొట్లాల పంపిణీ,ఇల్లంతకుంట రామాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని,సామాజిక కార్యక్రమాలను ముమ్ముందు నిర్వహించేందుకు నిర్ణయించుకున్నామని బాల్యమిత్రుల సేవా సమితి సమావేశంలో నిర్ణయించారు. సమ్మేళనంలో నూతన బాల్యమిత్రుల సేవాసమితి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు . కన్వీనర్ గా ముకిరాల సంపత్ రావు కోకన్వీనర్ గా మంద వెంకటరెడ్డి కోశాధికారిగా గుండా సురేందర్. ఆర్గనైజర్ గా బత్తిని సాంబయ్య ,వట్టపల్లి ప్రకాష్ వాసుదేవరెడ్డి ,గౌరవ సలహాదారుడుగా గుడిమల్ల బలరాం సహాయ సలహాదారుడుగా రావికంటి అశోక్ వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సత్యాగ్రహ దీక్షని విజయవంతం చేయండి

- బీసీలు ఏకం అయ్యే సమయం ఆసన్నమైంది
- స్థానిక సంస్థలో 42% వాటా తో ఎన్నికలు నిర్వహించాలి.
- బీసీ బి ఏ ఎస్ ఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ పంజాల రేవంత్

**జమ్మికుంట, డిసెంబర్ 15 (నినాదం న్యూస్) :**



బీసీ కులాలంత ఏకం కావాలని మన హక్కుల కోసం పోరాడాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి వాటా పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ నేడు అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించే ఒక్కరోజు నిరాహార దీక్షను విజయవంతం చేయాలని బిసి ఆజాద్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ పంజాల రేవంత్ ఒక ప్రకటనలో తెలిపారు.జనాభాలో సగభాగం అయినా బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని అన్నారు. బీసీలు అందరూ సంఘటితమై బీసీ రాజ్యాధికారం కోసం పోరాడాలని ఆయన సూచించారు.

# నిరుద్యోగులు, పట్టభద్రులకు అండగా వీఎన్ఆర్

- అసోసియేషన్ బిల్డింగ్ మెటీరియల్ ఎంప్లాయిస్ యూనియన్ మద్దత
- సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి ప్రణాళికలు చేస్తూ
- మండలిలో మీ గొంతునవు తానంటూ హామీ
- ఓటర్ల అభిమానాన్ని చూరగొంటున్న నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 15(నినాదం న్యూస్ ):** ఏదైనా చేయాలనే ఆలోచన ఉన్నవాడు. నిరుద్యోగుల సమస్యలు తెలిసినోడు.. పట్టభద్రులకు అండగా నిలువాలనే ప్రణాళిక ఉన్నోడు.. ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి మార్గం చూపేవాడు అధికారం ఇస్తేనే కాదు సమస్య ఉందని చెబితేనే సాయం చేసే మనసున్నోడు ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలుస్తున్నానని చెప్పిన నాటి నుంచి ఉమ్మడి కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ జిల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం చేస్తున్నాడు. పాఠశాలలు, లైబ్రరీలు, కాలేజీలను సందర్శిస్తూ నిరుద్యోగులు, ఉద్యోగులు, పట్టభద్రులతో సమావేశం అవుతున్నాడు. అంతేకాదు.. నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చేందుకు ప్రత్యేక యాప్ ప్రారం భించారు. స్టడీ మెటీరియల్ నూ పంపిణీ చేస్తున్నారు. ఇక సమస్యలు తెలుసుకుంటూ సాధ్యమైనంత మేరకు సాయం చేస్తూ భరోసానిన్నాడు.. ఆత్మవిశ్వసమే ఆయుధంగా ముందుకు సాగుతూ పట్టభద్రులకు అండగా నిలుస్తున్నారు కరీంనగర్ జిల్లా అసోసియేషన్ బిల్డింగ్ మెటీరియల్ ఎంప్లాయిస్ యూనియన్ ను కరీంనగర్ లో ఆదివారం సంఘ సభ్యులందరితో కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాదు మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి హాజరై నూతన కమిటీని అభినంధించి శాలువాలతో సత్కరించారు.. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డికి మద్దతు తెలిపారు.. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని వెల్లడించారు..గౌరవ అధ్యక్షులుగా శ్రీరాం విజయ్, కట్ల భాస్కర్, అధ్యక్షులు గా కట్టనాగరాజ్, ముఖ్య సల హదారులు గా రామిడి మహేందర్ రెడ్డి, సతీష్ రాయ్ ,ఉపాధ్యక్షులుగా రమేష్,సిబ్బి నేటిగిరిధర్, శ్రీనివాస్, పవన్, జనరల్ సెక్రటరీగాఅంకం శివ రామ్ , సహాయ సెక్రెటరీలుగా దుబాక వెంకటేష్, సాగర్, మంగళపల్లి శ్రీకాంత్, బడికల శ్రవణ్,గుడిసె దీపక్, కోశాధికారి లు గా గూ డా నరేష్, పిట్టల పవన్ కార్య వర్గ సభ్యులు గా కుంభం సాగర్ కుమార్, గొనె విష్ణు వర్ధన్, సుంకరి శ్రీనివాస్, వరుకోలు రమేష్, గోపి కుమార్ లు నియామకం అయ్యారు.

## ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది

- మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారం
- ఆర్భాటాల కోసం తప్ప కౌశిక్ రెడ్డి చేసింది ఏమి లేదు.-ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలు తీర్చడంలో విఫలం.
- కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జ్ వొడితల ప్రణవ్





**జమ్మికుంట, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం కొనసాగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున కమలాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఆయన ఇంటి ఇంటికి వెళ్లి తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం కన్నూరు గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రుణమాఫీ,బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్నమని,కమలాపూర్ మండల అభివృద్ధికి నిధులు కేటాయించామని ఎస్డిఎఫ్ నిధులతో అంతర్గత సీసీ రోడ్స్,డ్రైనేజీ వ్యవస్థకు కేటాయించామని అన్నారు.ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాల కోసం కృషి చేస్తున్నామని,ఇప్పటికే నిధులు కేటాయించామని అన్నారు.అల్లు అర్జున్ కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని,థియేటర్ దగ్గర మహిళ మరణించినప్పుడు స్పందించని కౌశిక్ రెడ్డి ఇప్పుడు స్పందించడం విడ్డూరంగా ఉందని,పబ్లిసిటీ స్టంట్ కోసమే కౌశిక్ రెడ్డి డ్రామాలని,అందుకే లేని పోనీ అపోహలు సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ లో తన ఉనికి కోసం ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని,దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి తనకు లేదని మండిపడ్డారు.ఇలాంటి చిల్లర ఆరోపణలతో రాజకీయ పబ్బం గడుపుకునే కౌశిక్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు.

## గ్రామాలలో బిజెపి జెండా ఎగరవేస్తాం

**-బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్**



**జమ్మికుంట, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో అత్యధికంగా సభ్యత్వం నమోదు చేసి పోలింగ్ బూత్ కమిటీల నియామకంలో భాగంగా ఆదివారం జమ్మికుంట మండలంలోని మాచనపల్లి, పెద్దంపల్లి గ్రామాలలో బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిజెపి పోలింగ్ బూతు అధ్యక్షులుగా 191-పొలసాని సంపత్ రావు,192-గాండ్ల శ్రీనివాస్ ,193-వీర్ల సాంబమూర్తి,195-కేశిరెడ్డి రాజిరెడ్డి లను మండల ఎన్నికల అధికారి అలుగువెల్లి సమ్మిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దొంతరవీణ రమేష్ యాదవ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పైండ్ల మోహన్ రెడ్డి, వనమాల, బందారి బాలచందర్, పుట్టాల మల్లేష్, బందారి బాలరాజు, బందారి తిరుపతి, వేల్పుల మల్లేష్, బందారి రమేష్, బాల్ రెడ్డి, తిప్పారావు సురేష్, తిరుపతి రెడ్డి, రామ్ రెడ్డి సమక్షంలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని అందుకు అనుగుణంగా కార్యకర్తలు కష్టపడి పనిచేసి బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ సేవలు వినియోగించుకోండి

**కరీంనగర్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):**



అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చేస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో లబ్ది దారులకు సిఎంఅర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మూడు నెలల క్రితం సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని దాంట్లో భాగంగానే సిఎంఅర్ఎఫ్ సంభందించిన ఫైళ్లు ప్రభుత్వానికి పంపించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు అందజేయడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలుస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం కోసం ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షలకు పెంచిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. లబ్ధిదారులకు తాము పంపించిన 40 రోజుల్లోనే చెక్కుల రావడం జరిగిందని వారికి పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని చెక్కులను పంపిణీ చేస్తామన్నారు ఇది రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని చెప్పారు. చెక్కులు అందుకున్న వారు కొట్టె పోచయ్య, ఎన్.లక్ష్మి,ఉడుత కొమురయ్య,వి.ప్రకాష్ రావు,ఎం. రాజయ్య, జి.మధుసూధన్,జె.నర్సమ్మ, యాదగిరి తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వాడి వెంకట్ రెడ్డి,షబానా మహమ్మద్,ఊరడి లత,మహాలక్ష్మి, అస్తపురం తిరుమల,షెహెన్న,మాసుం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- విద్యార్థులు సేవాభావం కలిగి ఉండాలి
- పాఠశాల వ్యవస్థాపకులు పూజారి సాంబయ్య



**జమ్మికుంట, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన పదవ తరగతి పూర్వ విద్యార్థిని విద్యార్థులు తన చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సరస్వతి శిశు మందిర్ వ్యవస్థాపక ప్రధాన చార్యులు పూజారి సాంబయ్య, శ్రీ విద్యారణ ఆవాస గురుకుల విద్యాలయం సమితి అధ్యక్షులు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విద్యాపీఠ కార్యదర్శి తేల రాజమౌళి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడ్డారని వాళ్లు సేవా భావంతో మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడే విధంగా పనిచేస్తున్నారని అన్నారు. అలాంటి పూర్వ విద్యార్థులు మన విద్యాసంస్థలు కాపాడే విధంగా కృషి చేస్తున్నారని వారు తెలిపారు. పాఠశాల సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి ,ఆకుల రాజేందర్ ప్రపంచకారిణి అధ్యక్ష కార్యదర్శులు శీలం శ్రీనివాస్ , దాసరి రవీందర్ , కమిటీ సభ్యులు కేతుపల్లి మాధవరెడ్డి, బాదం రమేష్, బుర్ర శివయ్య, మంతెన శ్రీమన్నారాయణ, శీల జయప్రకాష్, గర్రెపల్లి నిరుపమ పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ ఆచార్యులు పూర్వ విద్యార్థులు పుల్లూరు శ్రీనివాస్, బొల్లం మనోహర్, అయితే చంద్రమౌళి, కెవివి వరప్రసాద్, చెట్ల కిరణ్, కంశెట్టి రమేష్, పొన్నగంటి రమ, భూపతి చంద్రకళ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిషేధిత గంజాయి పట్టివేత

**కరీంనగర్, డిసెంబర్ 15(నినాదం న్యూస్):**



నిషేధిత గంజాయి అశోక్ నగర్ గౌరీశెట్టి కాంప్లెక్స్ దగ్గర పట్టివేత నీరజ కుమార్ శంభో కామయిట్ , 19 ఇయర్స్ , క్యాస్ట్ మండలం పర్స బీర్బల్, సూరజాపూర్, సుపాల్ , బీహార్ స్టేట్, కూలి అశోక్ నగర్, కరీంనగర్, నీరజ్ కుమార్ శంభు కామత్, వయస్సు 19 , కులం : మండల్, సూర్జాపూర్, సుపోల్, బీహార్ స్టేట్, ప్రస్తుతం అశోక్ నగర్ నగర్, కరీంనగర్ లో నివాసం ఉంటూ కూలీ పని చేసుకొని జీవిస్తున్నాడు ఇతని ఇద్దరు అన్నలు, తల్లిదండ్రులు ఇతని స్వంత గ్రామం సూర్జాపూర్, బీహార్ స్టేట్ లో ఉంటూ కూలీ పని చేసుకొని జీవిస్తారు. ఇతను ఎనిమిది నెలల క్రితం కరీంనగర్ కు కూలీ పని చేసుకొని డబ్బులు సంపాదించడానికి వచ్చి ఐదు నెలల క్రితం ఇతని స్వగ్రామం సుర్జాపూర్ వెళ్లి పోయి, అక్కడ చాలా మంది నిషేదిత గంజాయిని అమ్ముచుండగా ఇతను గంజాయి త్రాగుటకు అలవాటు పడి ఇతను కూడా గంజాయి అమ్మి అధిక లాభం సంపాదించాలని నిర్ణయించుకొని ఇతని స్వగ్రామములో గంజాయి కొనుక్కొని కరీంనగర్ లో అమ్మాలని నిర్ణయించు కొని అదే క్రమములో అందాజా 15 రోజుల క్రితం ఇతని స్వగ్రామములో రెండు వేల రూపాయలకు అందాజా రెండు కిలోల గంజాయిని కొని ట్రైన్ లో కరీంనగర్ తీసుకు వచ్చి అప్పటినుండి అందులో నుండి కొంత గంజాయిని ఇతను త్రాగటానికి వాడుకొని మిగిలిన, గంజాయిని ఎవరికైన అమ్మి అధిక లాభం సంపాదించాలనే ఉద్దేశ్యముతో గంజాయిని తీసుకొని ఇతని రూమ్ నుండి బయలుదేరి బొమ్మ వెంకన్న బిల్డింగ్ వైపు నుండి కాపు వాడ బైపాస్ వైపు పాలిథిన్ కవర్ లో తీసుకొని వెళుతుండగా అక్కడ గౌరిశెట్టి కాంప్లెక్స్ దగ్గరలో పోలీస్ వాహనాన్ని చూసి అక్కడ నుండి పారిపోదామని ప్రయత్నం చేయుచుండగా ఇతని గంజాయి తో ఉన్న పాలిథిన్ కవర్ యుక్తముగా పట్టుకొని అతని వద్ద నుండి 1 కేజీ 655 గ్రాముల గంజాయి ని నా ఒప్పో, సెల్ ఫోన్ ను స్వాధీన పర్చుకోని .ఇతనిని అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పరచనైనదని వన్ టౌన్ సిఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.

## గ్రూప్ 2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ కుమార్





**మంచిర్యాల టౌన్ డిసెంబర్ 15 నినాదం న్యూస్ :** జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరుగుచున్న గ్రూప్ 2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్.బి.హెచ్.వి., కార్మల్ కాన్వెంట్ లలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆదివారం రోజున జరిగిన పరీక్షకు 14 వేల 951 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా ఉదయం పరీక్షకు 7 వేల 446 మంది అభ్యర్థులు, సాయంత్రం పరీక్షకు 7 వేల 363 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూ లు అనుమతించడం జరగదని, అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.

ఉదయం పరీక్షకు 9:30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు గేట్లు మూసి వేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రూట్ సలాడ్ తింటున్నారా?

**- అయితే ఇవి కలిపి తింటే ఆరోగ్యానికి లాభాలే లాభాలు..!**



ఫ్రూట్ అండ్ వెజిటబుల్ సలాడ్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. దీన్ని తినడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్, ఫైబర్ వంటి పోషకాలు అందుతాయి. అయితే ఈ రెండు సలాడ్లను కలిపి తినే ముందు కొన్ని ముఖ్యమైన విషయాలు తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సలాడ్ తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. కొంతమందికి ఫ్రూట్ సలాడ్ ఇష్టం ఉంటే మరికొందరికి వెజిటబుల్ సలాడ్ అంటే ఇష్టం ఉంటుంది. ఇంకా కొంత మందికి ఫ్రూట్ వెజిటబుల్ సలాడ్‌లను కలిపి తినడానికి ఇష్టపడతారు. అయితే ఈ రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, పొటాషియం, జింక్ ఐరన్‌తో సహా అనేక పోషకాలు శరీరంలో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని శ్రీ బాలాజీ యాక్షన్ మెడికల్ ఇనిస్టిట్యూట్‌లోని చీఫ్ డైటీషియన్ ప్రియా పాలివాల్ మాట్లాడుతూ.. పండ్లు కూరగాయల సలాడ్‌లను కలిపి తినడం ఆరోగ్యకరమైన ఎంపిక అని తెలిపారు. తాజా పళ్లు, కూరగాయలతో కూడిన సలాడ్‌ని కలిపి తింటే వాటి నుంచి విటమిన్లు, మినరల్స్, పీచు పదార్థాలు ఎక్కువగా లభించడమే కాకుండా వాటిల్లో కేలరీలు కూడా తక్కువగా ఉంటాయని ఆమె చెప్పారు. అయితే, ఈ రెండూ పండ్లు కూరగాయల సలాడ్‌లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే వీటిని తినే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవడం ముఖ్యం. ఈ రెండు సలాడ్లను కలిపి తింటే ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో నిపుణుల చెబుతున్న విషయాలు ఏంటంటే? కూరగాయలు ఫ్రూట్ సలాడ్‌లను కలిపి తింటుంటే మంచి కాంబినేషన్‌ను ఎంచుకోవాలి. ఆపిల్, క్యారెట్, ఎర్ర ముల్లంగి దుంపలను సలాడ్‌గా తీసుకుంటే మంచిది. ఇలా కూరగాయలు ఫ్రూట్ తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. అలాగే ఫైబర్, విటమిన్ ఎ పుష్కలంగా లభిస్తాయి. మధుమేహం కిడ్నీ రోగులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పండ్లు కూరగాయలను సలాడ్ చేయడానికి ముందు, వాటిని బాగా కడిగి శుభ్రం చేసుకోవాలి. ఫ్రూట్, వెజిటబుల్ సలాడ్‌లను కలిపి తినే ముందు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. కొన్నిసార్లు అవి ఆరోగ్యానికి కొంత హాని కలిగించే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. కొన్ని పండ్లు, కూరగాయలు జీర్ణక్రియలో సమస్యలను కలిగిస్తాయి. అంతే కాదు, కొన్ని పండ్లు, కూరగాయలను కలిపి సలాడ్ రూపంలో తినడం వల్ల కూడా అలర్జీ సమస్యలు వస్తాయి. నిపుణులు కూడా వాటిని సరైన క్వాంటిటీలో తీసుకోవాలని సూచిస్తున్నారు.

# రోజు అరటిపండు తినడం ఆరోగ్యానికి ఎందుకు మంచిది

**- నిపుణులేమంటున్నారు**

ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం. మారుతున్న జీవనశైలి కారణంగా రకరకాల వ్యాధులు వెంటాడుతున్నాయి. జంక్ ఫుడ్డుకు దూరంగా ఉంటూ పండ్లను తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు.. మీరు ప్రతిరోజూ ఒక పండు తింటే మీ ఆరోగ్యం ఎంతో బాగుంటుందన్న విషయం అందరికి తెలిసిందే. మీ రోజువారీ మెనూలో కనీసం ఒక అరటిపండును చేర్చండి. మీరు ఒకటి కంటే ఎక్కువ అరటిపండ్లను తినవచ్చు. కానీ ఎక్కువగా తినవద్దు. రెండు కంటే ఎక్కువ అరటిపండ్లు తినడం వల్ల కడుపు నొప్పి, ఇతర కడుపు సమస్యలు, అసిడిటీ-గ్యాస్ మొదలైనవి వస్తాయని నిపుణులు చెబుతున్నారు. కానీ మీరు ప్రతిరోజూ ఒక అరటిపండు తినవచ్చు. అయితే ప్రతిరోజూ అరటిపండు ఎందుకు తినాలి? తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి. అరటిపండ్లలో సోడియం తక్కువగా ఉంటుంది. ఫైబర్, పొటాషియం అధికంగా ఉంటుంది. ప్రీబయోటిక్స్ కూడా ఉంటాయి. నిత్యం అరటిపండు తినడం వల్ల అధిక రక్తపోటు అదుపులో ఉంటుంది. అంతే కాకుండా మధుమేహం సమస్యను కూడా దూరం చేసుకోవచ్చు. కానీ అరటిపండ్లలో సహజ చక్కెరలు ఉంటాయి. అందుకే అరటిపండు తినకూడదు. రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవచ్చు. అరటిపండులోని వివిధ పదార్థాలు మన శరీర కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. పీచు పుష్కలంగా ఉండే ఈ పండు చాలా కాలం పాటు పొట్ట నిండుగా ఉంచుతుంది. పుష్కలంగా శక్తిని అందిస్తుంది. మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఇది కాకుండా మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే, అరటి పండ్ల ధర అనేక ఇతర పండ్ల కంటే చాలా తక్కువగా ఉంటుంది. అందుకే అరటి పండ్లను సామాన్యులకు కూడా అందుబాటులో ఉంటుంది. మధుమేహం, అధిక రక్తపోటు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు అరటిపండ్లు తినడంలో జాగ్రత్త వహించాలి. ఎందుకంటే అరటిపండులో మంచి మొత్తంలో



సహజ చక్కెర, కార్బోహైడ్రేట్లు ఉంటాయి. కేలరీలు కూడా చాలా ఉన్నాయి. కానీ మీరు తక్కువ తింటే చింతించాల్సిన అవసరం లేదు. తినే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. అరటిపండ్లు తినడం పిల్లలు, పెద్దలు ఇద్దరికీ మేలు చేస్తుంది. ఎందుకంటే అలా చేస్తే దంతాలు బలవంతంగా నమలాల్సిన అవసరం ఉండదు. రోజులో అరటిపండ్లు తినడానికి ప్రయత్నించండి. ఇంకో విషయం జాగ్రత్తగా ఉండాలి. చాలా మంది పాలతో అరటిపండ్లు తింటారు. ఈ అలవాటును మానుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే అరటిపండుతో పాలు తాగడం వల్ల మీ శరీరంలో తీవ్రమైన ఎసిడిటీ సమస్య వస్తుంది. ఇది కాకుండా, కడుపు నొప్పి, వికారం, వాంతులు కూడా సంభవించవచ్చు. అందుకే జాగ్రత్తగా ఉండటం ముఖ్యం.

## అవని

### కాఫీ తాగేవారికి శుభవార్త..

# మీ ఆయుష్షుకు డోకాలేదిక!



ఎందుకంటే రోజూ ఉదయాన్ని ఘుమఘుమలాడే కాసిన్ని కాఫీ నీళ్లు గొంతు తడపగానే వచ్చే హుషారు, ఆనందం.. అది అస్వాధించేవారికే తెలుస్తుంది. అయితే ఇలా రోజును కాఫీతో ప్రారంభించేవారికి నిపుణులు శుభవార్త తెలిపారు. అదేంటంటే.. ఘుమ ఘుమ లాడే కాఫీ ముక్కుకు తగిలిందంటే తాగకుండా ఉండలేరు. రోజూ కప్పు కాఫీ తాగితే మంచిదే. అయితే రోజంతా అదేపనిగా లెక్కకు మించి కాఫీ తాగడం మాత్రం ఆరోగ్యానికి హానికరం. ఎక్కువగా తాగితే అమృతం కూడా విషం మాదిరి పనిచేస్తుంది. అయితే రోజూ 3 కప్పుల వరకు మితంగా కాఫీ తాగడం వల్ల ఆయుష్షు పెరుగుతుందని తాజా పరిశోధనలో తేలింది. పొద్దున్నే లేవగానే కప్పు కాఫీ తాగితే రోజంగా హాయిగా ఉంటుందని చాలా మంది భావిస్తుంటారు. అయితే కొందరికి గంటకోసారి కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే రోజుకు మూడు కప్పుల వరకు కాఫీ తాగడం వల్ల ఆయుష్షు పెరుగుతుందట. పొద్దున్నే లేవగానే కప్పు కాఫీ తాగితే రోజంగా హాయిగా ఉంటుందని చాలా మంది భావిస్తుంటారు. అయితే కొందరికి గంటకోసారి కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే రోజుకు మూడు కప్పుల వరకు కాఫీ తాగడం వల్ల ఆయుష్షు పెరుగుతుందట. పోర్చుగల్‌లోని కోయింబ్రా విశ్వవిద్యాలయానికి చెందిన ఓ బృందం నేతృత్వంలోని ఇటీవలి అధ్యయనం ప్రకారం.. జీవితకాలం మెరుగుపరచడానికి కాఫీ సరైన పానీయం అని చెబుతున్నారు. యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, ఆసియా అంతటా దాదాపు 85 అధ్యయనాల నుంచి సేకరించిన నివేదికలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. పోర్చుగల్‌లోని కోయింబ్రా విశ్వవిద్యాలయానికి చెందిన ఓ బృందం నేతృత్వంలోని ఇటీవలి అధ్యయనం ప్రకారం.. జీవితకాలం మెరుగుపరచడానికి కాఫీ సరైన పానీయం అని చెబుతున్నారు. యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, ఆసియా అంతటా దాదాపు 85 అధ్యయనాల నుంచి సేకరించిన నివేదికలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. రోజుకు కనీసం మూడు కప్పుల కాఫీ తాగే వ్యక్తుల జీవితకాలానికి అదనంగా 1.84 సంవత్సరాలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. రెగ్యులర్ కాఫీ వినియోగం కండరాల, హృదయ, మానసిక, రోగనిరోధక వ్యవస్థలపై సానుకూల ప్రభావాలను చూపుతుంది. స్ట్రోక్, కొన్ని రకాల క్యాన్సర్లు, మధుమేహం, చిత్తవైకల్యం, మేజర్ డిప్రెషన్‌ను నివారించడంలోనూ కాఫీ సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన జీవితానికి కాఫీ, కెఫిన్ మాత్రమే కారణం కాదు. వాటి సానుకూల ఆరోగ్య ప్రభావాలు జీవిత నాణ్యతను మెరుగుపరిచే మార్గాన్ని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

### చలికాలంలో ఉసిరికాయ వీరికి విషంతో సమానం..

# పొరపాటున కూడా తినకండి

ఉసిరికాయ తింటే రకరకాల రోగాలు దూరమవుతాయని వైద్య నిపుణులు చెబుతూ ఉంటారు. ఉసిరికాయ తింటే మంచి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అలాగే కొందరికి ఈ ఉసిరికాయ హాని కూడా చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చలికాలంలో ఉసిరికాయ తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ సీజన్‌లో శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి చాలా మంది ఉసిరికాయ తింటారు. ఉసిరికాయ తింటే రకరకాల రోగాలు దూరమవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉసిరికాయను ఎక్కువగా తీసుకుంటే ఎంత ప్రయోజనమో అంతే దుష్ఫలితాలు కూడా ఇస్తాయి. ఉసిరికాయ ఎవరు తినకూడదో తెలుసుకోండి. ఉసిరికాయను ఎక్కువగా తీసుకుంటే ఎంత ప్రయోజనమో అంతే దుష్ఫలితాలు కూడా ఇస్తాయి. ఉసిరికాయ ఎవరు తినకూడదో



తెలుసుకోండి. ఉసిరి వారికి విషంతో సమానమాని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉసిరికాయ పెద్ద మొత్తంలో తీసుకోవడం వల్ల సాధారణం కంటే రక్తపోటు తగ్గుతుంది. రక్తంలో షుగర్ లెవల్స్ తక్కువగా ఉన్న వారు ఉసిరికాయ తీసుకోవడం మంచిది కాదు. సిరి తీసుకోవడం మంచిది కాదు. ఉసిరిలో మంచి పోషకాలు ఉంటాయి. కానీ దీన్ని ప్రతి ఒక్కరు తీసుకోవడం మంచిది కాదు. కడుపు సమస్యలు ఉన్నవారు, గుండెల్లో మంటతో బాధపడేవారు ఉసిరి తీసుకోవడం మంచిది కాదు. మలబద్ధకం సమస్య ఉన్నవారు ఉసిరికాయను తినకూడదు. ఉసిరికాయను ఎక్కువగా తినడం వల్ల డీహైడ్రేషన్ సమస్య వస్తుంది. చలికాలంలో ఉసిరికాయ తినడం వల్ల కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు ఉన్నాయి. వాటిలో ఒకటి రోగనిరోధక శక్తిని పెంచడం. ఉసిరికాయలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఉసిరిలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది చర్మాన్ని రక్షిస్తుంది. అలాగే కాంతివంతం చేస్తుంది. జుట్టు రాలడాన్ని నివారిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## నినాదం మార్కెట్ — NINADAM MARKET

### 7 పైసలతో కిలోమీటరు ప్రయాణం..!

# ఈవీ స్కూటర్‌తో సాధ్యం

ఎలక్ట్రిక్ వాహన్నాల మార్కెట్ లోకి మరో కొత్త స్కూటర్ ఎంట్రీ ఇచ్చింది. మెరుగైన రేంజ్, అందుబాటు ధరతో ఆకట్టుకుంటోంది. మోటారు కెపాసిటీ, గరిష్ట వేగం అదరహో అనిపిస్తున్నాయి.. వార్డ్ విజార్డ్ ఇన్నోవేషన్స్, మొబిలిటీ లిమిటెడ్ విడుదల చేసిన ఈ కొత్త స్కూటర్ పేరు నెమో. కేవలం రూ.99 వేలకే అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం బుక్కింగ్ లు ప్రారంభమయ్యాయి. దీనిపై ప్రయాణానికి కిలోమీటరుకు కేవలం 17 పైసలు మాత్రమే ఖర్చువుతుందని కంపెనీ తెలిపింది. నమో స్కూటర్ ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 130 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. పట్టణ వాసుల కోసం ప్రత్యేకంగా దీన్ని రూపొందించారు. ఈ స్కూటర్ చ్లాలా తేలికగా ఉండడం వల్ల ట్రాఫిక్ రద్దీలో చాలా సులభంగా డ్రైవింగ్ చేయవచ్చు. ఎకో, స్పోర్ట్, హైపర్ అనే మూడు రకాల డ్రైవింగ్ మోడ్ లలో అందుబాటులో ఉంది. కొత్త స్కూటర్ లో 1500 దబ్ల్యూ సామర్థ్యం కలిగిన బీఎల్ డీసీ మోటారు ను ఏర్పాటు చేశారు. మూడు రకాల స్పీడ్ కంట్రోల్ ఆప్షన్లతో అందుబాటులోకి వచ్చింది. గంటకు 65 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఆకర్షణీయమైన సిల్వర్, వైట్ కలర్ స్కీములలో నెమో విడుదలైంది. నెమో స్కూటర్ లో



లిథియం-అయాన్ బ్యాటరీ ప్యాక్ ను ఏర్పాటు చేశారు. ముందువైపు టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక వైపు డ్యూయల్ షాక్ అబ్జార్వర్ అమర్చారు. రెండు వైపులా హైడ్రాలిక్ బ్రేకులతో వాహనాన్ని సమర్థవంతంగా నియంత్రణ చేయవచ్చు. వీటితో పాటు కాంబి బ్రేకింగ్ సిస్టమ్ కూడా ఏర్పాటు చేశారు. ఎలక్ట్రిక్ స్కూటర్ పై ప్రయాణం చేయడానికి కిలోమీటరుకు కేవలం 17 పైసలు మాత్రమే ఖర్చువుతుంది. పూర్తి చార్జింగ్ తో దాదాపు 130 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. ఈ స్కూటర్ లో ఎల్ఈడీ యూనిట్ తో ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్, ఐదు అంగుళాల ఫుల్ కలర్ టీఎఫ్టీ డిస్ ప్లే, స్మార్ట్ సీఏఎన్ కలిగిన బ్యాటరీ సిస్టమ్ రిమోట్ పర్యవేక్షణ, ట్రాకింగ్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. అలాగే మొబైల్ పరికరాలను చార్జింగ్ చేసుకోవడానికి యూఎస్ బీ పోర్టు, పార్కింగ్ స్థలం నుంచి స్కూటర్ ను బయటకు తీయడంలో రైడర్ కు సహాయ పడే రివర్స్ అసిస్ట్ ఫీచర్ కూడా ఏర్పాటు చేశారు. కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ యతిన్ గుప్తా మాట్లాడుతూ జాయ్ ఇ బైక్ కేటగిరీ కింద నెమో స్కూటర్ ను ప్రారంభించినట్టు చెప్పారు. తమ పోర్ట్ పోలియోలోని బలపేతం చేయడంతో పాటు వినియోగదారులు ఆకాంక్షలకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్దినట్టు వెల్లడించారు. స్థిరమైన, సమర్థవంతమైన, వినూత్నమైన రవాణా సాధనాన్ని కోరుకునేవారికి నెమో స్కూటర్ మంచి ఎంపిక అవుతుందన్నారు. మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. పర్యావరణానికి అనుకూలంగా ఉండడంతో పాటు పెట్రోలు ధరల బాధ లేకపోవడంతో వీటిని కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. దాదాపు అన్ని రకాల ద్విచక్ర వాహన తయారీ సంస్థలు ఈ విభాగంలో తమ వాహనాలను విడుదల చేస్తున్నాయి. రానున్న పదేళ్లలో ఈ రంగం విపరీతంగా ప్రగతి సాధిస్తుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వాట్సాప్ ద్వారా ఎల్ఐసీ సేవలు షురూ..



భారతదేశంలో జీవిత బీమా అంటే అందరికీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) టక్కున్న గుర్తు వస్తుంది. ఎల్ఐసీ పాలసీ తీసుకుంటే జీవిత బీమాతో పాటు పెట్టుబడికి భరోసా ఉంటుందనే నమ్మకం అందరికీ ఉంది. ఈ నేపథ్యంలో పెరిగిన టెక్నాలజీకు అనుగుణంగా పాలసీదారులకు అందుబాటులో ఉండేలా ఎల్ఐసీ వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. కాబట్టి ఎల్ఐసీ వాట్సాప్ సేవల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఎల్ఐసీ సేవలను పొందేందుకు పాలసీదారులు ముందుగా ఎల్ఐసీ అధికారిక సైట్‌లో నమోదు చేసుకోవాలి. వాట్సాప్‌లో ఎల్ఐసీ వినియోగదారులకు 24/7 ఇంటరాక్టివ్ సర్వీస్ అందుబాటులో ఉంది. ఇందులో బీమా సంస్థ 11 కంటే ఎక్కువ సేవలను అందిస్తుంది. ఎల్ఐసీ వాట్సాప్ సేవల్లో లోన్ అర్హత, రీపేమెంట్ అంచనాలు, పాలసీ స్టేటస్, బోనస్ సమాచారం, యూనిట్‌ల స్టేట్‌మెంట్, ఎల్ఐసీ సేవలకు లింక్‌లు, ప్రీమియం గడువు తేదీల అప్‌డేట్‌లు, లోన్ వడ్డీ గడువు తేదీ నోటిఫికేషన్‌లు, చెల్లించిన ప్రీమియంల కోసం సర్టిఫికెట్లు వంటి వివరాలను తెలుసుకోవచ్చు. మీ ఫోన్‌లో ఎల్ఐసీ అధికారిక వాట్సాప్ నంబర్‌ను 89768 62090ను సేవ్ చేయాలి. అనంతరం మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను ఎల్ఐసీ నంబర్‌కరు 'హాయ్' పంపాలి. ఎల్ఐసీ అందించే 11 సేవల్లో ఒకదాన్ని ఎంచుకోవచ్చు. సేవల ఎంపిక కోసం మీకు అందించిన ఎంపిక నంబర్‌తో చాట్‌లో ప్రత్యుత్తరం ఇవ్వాలి. వాట్సాప్ చాట్‌లో మీ ప్రశ్నకు సంబంధించిన వివరాలను ఎల్ఐసీ షేర్ చేస్తుంది. అలాగే మీరు మూడు-దశల ప్రక్రియను అనుసరించడం ద్వారా ప్రీమియర్ సేవల కోసం నమోదు చేసుకోవచ్చు. ఎల్ఐసీ వెబ్‌సైట్ ప్రకారం వారి సొంత బీమా లేదా వారి మైనర్ పిల్లల బీమా పాలసీని కలిగి ఉన్న ఏ కస్టమర్‌లు అయినా ఈ సేవలను పొందవచ్చు.

# స్కోడా కార్ల యజమానులకు షాక్..

కంగారు పెట్టిస్తున్న సెక్యూరిటీ సంస్థ నివేదిక సాధారణంగా కార్లలో అనేక భద్రత, రక్షణ పరమైన ఫీచర్లు ఉంటాయి. సురక్షిత ప్రయాణానికి అన్ని విధాలుగా ఉపయోగపడతాయి. పెరిగిన సాంకేతికత ద్వారా ఇలాంటి పరికరాలను కార్లలో ఏర్పాటు చేస్తున్నారు. అయితే అలాంటి పరికరాలే కారు భద్రతకు ముప్పుగా మారుతున్నాయి. యజమానులకు ప్రమాదకరంగా తయారవుతున్నాయి. ఇటీవల స్కోడా కార్లలోని ఇన్ఫోటైన్ మెంట్ యూనిట్ లో వైఫల్యాన్ని పరిశోధకులు కనిపెట్టారు. వీటి ద్వారా కారును హ్యాక్ చేసే అవకాశం ఉందని తెలిపారు. స్కోడా కార్లంటే ప్రపంచ వ్యాప్తంగా ఎంతో డిమాండ్ ఉంది. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా వీటిలో అనేక అప్ డేట్లు చేస్తూ, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. స్కోడా సూపర్బ్ త్రీ సెడాన్ లోని ఇన్ఫో టైన్ మెంట్ సిస్టమ్ లోని 12 భద్రతా లోపాలను పీసీ ఆటోమోటివ్ అనే సైబర్ సెక్యూరిటీ సంస్థ వెలుగులోకి తీసుకువచ్చింది. వీటివల్ల కార్ల యజమానులకు కలిగే ప్రమాదాలను తెలిపింది. స్కోడా కారులోని భద్రతా లోపాల కారణంగా వాహనాన్ని హ్యాకర్లు నియంత్రించే ప్రమాదం ఉంది. కారును సైబర్ నేరగాళ్లు చాలా సులభంగా ట్రాక్ చేయగలుగుతారు. కారు వెళ్లే లోకేషన్ తెలిసి పోవడం వల్ల అపాయం పొంచి ఉంది. అలాగే కారు



యజమాని వ్యక్తిగత డేటాను తస్కరించే అవకాశం ఉంది. అలాగే కారు ఫంక్షన్లలను సైతం నియంత్రించే వీలు కలుగుతుంది. పీసీ ఆటోమోటివ్ సంస్థకు యూరప్ లోని ఆటో మార్కెట్ లో ఎంతో మంచి గుర్తింపు ఉంది. స్కోడా కారులోని భద్రతా లోపాలను దీని పరిశోధకులు గుర్తించారు. స్కోడా సూపర్బ్ త్రీ సెడాన్ లోని ఇన్ఫోటైన్మెంట్ లోని 12 రకాల లోపాలను వెల్లడించారు. వోక్స్ వాగన్ యాజమాన్యంలోని స్కోడా ఎంఐబీ త్రీ అనే ఇన్ఫోటైన్మెంట్ యూనిట్లను తన కార్లలో వినియోగిస్తుంది. వీటి లోని లోపాల కారణంగా హాకర్లు మీడియా యూనిట్ కు కనెక్ట్ అనే అవకాశం ఉంది. జీపీఎస్, స్పీడ్ డేటా ను తెలుసుకోవడానికి, కారు మైక్రోఫోన్ ను ఉపయోగించి సంభాషణలను రికార్డు చేయడానికి, డిస్ ప్లే స్క్రీన్ షాట్ లు తీయడానికి, కారులో శబ్దాలను ప్లే చేయడానికి హాకర్లను అవకాశం కలుగుతుంది. వోక్స్ వ్యాగన్, స్కోడా మోడళ్లలో ఎంఐబీ 3 యూనిట్లను వినియోగిస్తున్నారు. దాదాపు 1.4 మిలియన్లకు పైగా వాహనాలకు ఈ ప్రమాదం పొంచి ఉంది. కార్లలోని ఆపరేటింగ్ సిస్టమ్ తో పాటు బ్లూటూత్ కనెక్టివిటీ సిస్టమ్ లో సైతం లోపాలు ఉండే అవకాశం ఉన్నట్టు నివేదికలో వెల్లడైంది. కారు యజమాని తన ఫోన్ కాంటాక్ట్ లిస్టును వాహనానికి కనెక్ట్ చేస్తే హ్యాకర్లు.. దానిలోని డేటాను దొంగిలించే అవకాశం ఉంది. కాబట్టి ఈ కార్లను వాడుతున్న వారు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సంచలనం రేపిన ఈ నివేదకపై స్కోడా కంపెనీ ప్రతినిధి టామ్ డ్రెచ్లర్ స్పందించారు. తమ కార్లలోని ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ లో లోపాలు ఉన్నట్టు నివేదిక వచ్చిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తమ కస్టమర్లకు, వారి వాహనాలకు భద్రతకు ఎప్పుడు ముప్పు ఏర్పడలేదన్నారు.

# మీరు ఆర్డర్‌ను రద్దు చేస్తే ఫ్లిప్‌కార్ట్‌కు జరిమానా చెల్లించాలి!



చాలా మంది ఆన్‌లైన్ షాపింగ్‌కు అలవాటు పడ్డారు. ఇంట్లో కూర్చుని ఆన్‌లైన్‌లో వివిధ ప్రోడక్ట్‌లను ఆర్డర్ చేస్తున్నారు. కొందరు వినిమోగదారులు ఆర్డర్ చేసిన తర్వాత రద్దు చేసుకుంటారు. మరి ఫ్లిప్‌కార్ట్‌లో ఆర్డర్‌ను రద్దు చేసుకుంటూ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. మరి ఎంత చెల్లించాలి? సంస్థ ఏం చెబుతోందో చూద్దాం.. ఆన్‌లైన్ షాపింగ్ విషయంలో మీరు ఆర్డర్‌ను రద్దు చేస్తే మీరు జరిమానా చెల్లించాలా? ఈ విషయం సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు చాలా మంది ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తారు. కొన్ని సందర్భాల్లో తమకు నచ్చకపోతే వస్తువును తిరిగి ఇచ్చే అవకాశం ఉంది. అయితే, ఇక నుంచి ఆన్‌లైన్ షాపింగ్‌కు క్యాన్సిలేషన్ ఫీజు (ఫ్లిప్‌కార్ట్) ప్రవేశపెట్టనుంది. అంటే, నిర్దిష్ట వ్యవధి తర్వాత ఆర్డర్ రద్దు చేసినట్లయితే దానికి ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఇక నుంచి రూ.20 వసూలు చేస్తుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే అసలు నిజాన్ని ఫ్లిప్‌కార్ట్ సంస్థ అందరికీ తెలియజేసింది. ఇటీవల, ఎక్స్ హ్యాండిల్‌లో ఒక పోస్ట్ సంచలనం సృష్టించింది. ఇక్కడ ఇ-కామర్స్ కంపెనీ ఫ్లిప్‌కార్ట్ ఇప్పటి నుండి రూ. 20 రద్దు రుసుమును వసూలు చేసిందని పేర్కొంది. అయితే ఈ క్యాన్సిలేషన్ ఛార్జీ కొత్తదేమీ కాదని ఫ్లిప్‌కార్ట్ ఓ మీడియాకు స్పష్టం చేసింది. ఇది 2 సంవత్సరాల క్రితం నుండి అమలులో ఉంది. ఆర్డర్ చేసిన 24 గంటల తర్వాత ఆర్డర్‌ను రద్దు చేస్తే కస్టమర్‌కు రద్దు ఛార్జీ విధించబడుతుంది. మొదటి 24 గంటల్లో ఆర్డర్‌ను రద్దు చేసినందుకు ఎటువంటి ఛార్జీ ఉండదు. కస్టమర్ ఆర్డర్ చేసిన 24 గంటల తర్వాత ఆర్డర్‌ను రద్దు చేస్తే, అతని నుండి రూ. 20 రద్దు రుసుము వసూలు చేస్తారు. ఎందుకంటే అమ్మకందారులు చాలా నష్టాలను చవిచూడాల్సి వస్తుంది. అందుకే విక్రేత, కస్టమర్ మధ్య మంచి సంబంధాన్ని కొనసాగించడానికి %ఖీశ్రీఱజూఎఖితీ% ఇలా చేస్తుంది. ఏదైనా అనవసరమైన ఛార్జీలు లేదా రుసుములను నివారించడానికి ఆర్డర్‌ను రద్దు చేసే ముందు అన్ని నిబంధనలు, షరతులను చదవాలి.

## విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే ఆల్ఫోర్స్ లక్ష్యం

### -ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్ డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభనువెలికితీయడమే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల లక్ష్య మని ఆల్ఫోర్స్ అధి నేత నరేందర్ రెడ్డి ధీమవ్యక్తం చేశారు. ఈ మేరకు గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సంద ర్భంగా ఆదివారం సుల్తానా బాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఏమాట్ 2024 పేరిట మ్యాథ్స్ ఒలంపియా టెస్ట్ ను నిర్వహించారు. జి ల్లాలోని పలుపాఠశాలలనుంచి 517మంది విద్యా ర్థులు పాల్గొని తమ ప్రతిభకు పదును పెట్టారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా రామానుజన్ జయంతి సందర్భంగా మాథ్స్ ఒలంపియాడ్ టెస్టు నిర్వహించి ఎంతోమంది వి ద్యార్థులకు బాసటగా నిలుస్తున్నామన్నారు. ప్రతి భగల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తు న్నామనీ, ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్వం పొందుతుందన్నారు. ప్ర తిభావంతులను గుర్తించి వారికి పారితోషంతో పా టు సర్టిఫికెట్స్ అందజేస్తున్నామని అన్నారు. ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు అధిక సంఖ్యలో పాల్గొనీవిజయవంతం చేసిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపా ల్ తో పాటు అధ్యాపబృందం పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల బస్సు యాత్రను జయప్రదం చేయండి



**మంథని టౌన్ డిసెంబర్ 15 (నినాదం న్యూస్) :** ఆశా వర్కర్ల సమస్యల సాధనకై జరిగే బస్సు యాత్ర కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని సిఐటి నాయకులు పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఆది వారం మంథని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వస్తున్న ఆశ వర్కర్ల బస్సు యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి జి జ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు హామీ ఇచ్చిన విధంగా 18 వేలరూపాయల ఫిక్స్ వేతనం నిర్ణయించాలని,పిఎఫ్ ,ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని,అధిక పని భారాన్నితగ్గించాలని పెండింగ్ సర్వే బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు )రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర బస్సు యాత్ర కార్యక్రమంలో మంథని మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లానాయకులు బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్ ,అశోక్,మహేందర్ పాల్గొన్నారు.

## పల్లె దంత సేవా కార్యక్రమానికి భారీ స్పందన

### -150 మంది ప్రజలు, విద్యార్థులు దంత వైద్య పరీక్షలు




**సుల్తానాబాద్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** పల్లె దంత సేవా కార్యక్ర మానికి భారీ స్పందన ల భించిందని, వివిధ ప్రాంతాల నుండి ప్రజలు దంత వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్,జిల్లా కో-ఆ ర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆదివా రం సుల్తానా బాద్ మండల కేంద్రంలోని ఐపీఎస్ పాఠశాలలో లయన్స్ క్లబ్, తెలంగాణ డెంటల్ స్టూ డెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న,ఈ కార్యక్ర మాన్ని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు,జిల్లా కోఆర్డినేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత దంత సే వ కార్యక్రమానికి భారీ స్పందన లభించిందని అ న్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు, వి ద్యార్థులు దంత పరీక్షలు నిర్వహించుకున్నా, వా రికి ఉచితంగా మందులు పంపి చేశామని తెలిపా రు. ఈ సందర్భంగా ఇండి యన్ పబ్లిక్ పాఠశాల పూర్వ విద్యార్థి మణిదీప్ పల్లె దంత సేవా కార్యక్ర మాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టి డి ఎస్ ఏ ఉపాధ్య క్షురాలు డాక్టర్ శ్రీజ గజవెల్లి,లయన్స్ క్లబ్ సభ్యు లు జూలూరి అశోక్, పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి,దీకొండ భూమేష్,నోముల వేణుగో పాల్,నాగమల్ల ప్రశాంత్ కుమార్,పల్ల అనిల్ కు మార్,వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, వి ద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ నూతన చైర్ పర్సన్‌గా ప్రమాణ స్వీకారం

- ఘనంగా సన్మానించిన దళిత లేబర్ అసోసియేషన్ అధ్యక్షులు
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన బొంకూరి కైలాసం



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 12 నినాదం:** పెద్దపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్గా ఈర్ల స్వరూప ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఈర్ల స్వరూపకు షాలువ కప్పి ఘనంగా సన్మానించిన బొం కూరి కైలాసం. ఈ సంద ర్భంగా కైలాసం మాట్లాడు తూ, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ ఈర్ల స్వరూపకు సరైన గుర్తింపు లభించిందని కైలాసం అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా ఈర్ల స్వరూపమ నియమించినందుకు స్థానిక ఎమ్మెల్యే విజయ రమణకు,మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైలాసం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు దళితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కారిడార్ ప్రతిపాదనను విరమించుకోవాలి

- డా.పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే



**కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 15(నినాదం న్యూస్):** ఆసిఫాబాద్ సిర్పూర్ నియోజకవర్గాలను టైగర్ కారిడార్లుగా మార్చాలని ప్రతిపాదనను అటవీ శాఖ అధికారులు విరమించుకో వాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. ఆదివారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పిసిసిఎఫ్ ఇటీవల జిల్లాను సందర్శిం చినప్పుడు ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లో టైగర్ కారిడార్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని తెలియజేయడం అన్యాయమన్నారు. ప్రజలను గాని, ప్రజాప్రతినిధులను గాని సంప్రదించకుండా ఇలా ప్రతిపాదనలు చేసి ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తే ప్రతిఘటిస్తామన్నారు. తగు ప్రణాళికలు లేకుండా ఊర్లను తరలిస్తామని చెప్తున్నారని, ఈ విధానాన్ని భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుందని తెలియజేశారు. వెంటనే టైగర్ కారిడార్ ప్రతిపాదనను విరమించుకొని, పెద్దపులి వలన ఉత్పన్నం అవుతున్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. భాజపా జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, మాజీ జడ్పీటిసి అరిగేలా నాగేశ్వర్ రావు, మాజీ ఎంపిపి అరిగేలా మల్లికార్జున్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న జిల్లాస్థాయి డ్రాయింగ్, ఫోక్ డాన్స్ పోటీలు











**8ఇంక్లైన్ కాలనీ,డిసెంబర్ 15, నినాదం న్యూస్:** ఈరోజు స్థానిక కమ్యూనిటీ హాల్లో డ్రీం జూనియర్ కాలేజ్ సౌజన్యంతో స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన రెండవ జిల్లా స్థాయి డ్రాయింగ్ మరియు ఫోక్ డాన్స్ పోటీలు ఘనంగా జరిగాయి. జిల్లా నలుమూల నుండి 18 పాఠశాలలకు చెందిన సుమారు 800 మంది విద్యార్థిని విద్యార్థులు పోటీలో పాల్గొని వాళ్ళ సృజనాత్మకతను ప్రదర్శించారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు విజయానంద్, టంగుటూరి రాజయ్య, మాటేటి మాటేటి సంజీవ్, ఉమామహేశ్వర్, జాయింట్ సెక్రెటరీ కుమార్, వెంకట్ రెడ్డి, రామ్మూర్తి, పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్, పాఠశాల పోషకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు .

## ఎస్సారెస్పీ కాలువల మరమ్మతులు

- చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**పెద్దపల్లి,డిసెంబర్ 15(నినాదం న్యూస్):** పెద్దపల్లి ఎస్ఆర్ఎస్పి కాలువ నుండి కాల్వ శ్రీరాంపూర్ చివరి ఆయకట్టు వరకూ సాగునీరు అందిస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి శివారులోని బందారుకుంట ప్రాంతంలో ఉన్న ఎస్సారెస్పీ డి 83/22ఆర్ నుంచి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇదిలాపూర్ వరకు ఉన్న 83 కాలువను స్థానిక నాయకులతో మరియు ఎస్సారెస్పీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ డి 83 /22ఆర్ ఎస్సారెస్పీ కాలువలో అక్కడక్కడ పూడికతో నిండిపోయి ఉందని ఈ కాలువల పూడికను తొలగించడంతోపాటు,ఎస్సారెస్పీ కాలువ ఎక్కడెక్కడ కొంత డ్యామేజి ఉన్న చోట మరమ్మత్తులు చేయించి,రాబోయే వేసవిలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు చివరి ఆయకట్టు ప్రాంతాలకు కాల్వ మరమ్మతులు చేయించి రైతుల పంటలకు సాగునీరు అందిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత వేసవిలో కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పేట్ శివారులో ఎస్సారెస్పీ కాలువ పూటికతో నిండిపోవడంతో స్వయంగా ఎక్స్వేటర్ సహాయంతో సుమారు మూడు కిలోమీటర్ల మేర గుర్రాంపల్లి శివారు వరకు పూడిక తీయించడం జరిగిందని గుర్తు చేశారు. ఎక్కడైనా కాలువలు డ్యామేజి ఉన్నచోట త్వరగా మరమ్మతులు చేపట్టాలని ఎస్ఆర్ఎస్పి అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎస్పి అధికారులు,మాజీ ఎంపిపి సారయ్య గౌడ్,మాజీ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,సింగిల్ విండో చైర్మన్లు నర్సింహా రెడ్డి, రామిడి తిరుపతి రెడ్డి,ఎనగందుల ప్రదీప్,భూతగడ్డ సంపత్,అరె సంతోష్,గజానావేణి సదయ్య,తూముల శుభాష్,ఉప్పు రాజు, కలవేణి మహేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్‌లు... నిర్వహణ శూన్యం





- పట్టించుకోని పాలకవర్గం
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో చెడిపోతున్న పరికరాలు
- పట్టణ ప్రజల ఆరోగ్యంపై పట్టింపేది

**సుల్తానాబాద్, డిసెంబర్ 15(నినాదం న్యూస్):** మున్సిపల్ ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదా నంలో,శంభు చెరువు కట్ట పై (పూసాలరోడ్) ఏర్పా టు చేసిన ఓపెన్ జిమ్ లుమరమ్మత్తులకునోచు కో క మూలనపడేపరిస్థితులునెలకొన్నాయి. గత ప్ర భుత్వం పట్టణ ప్రగతి నిధుల ద్వారా 13 లక్షలు వెచ్చించి మున్సిపల్ ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్ లు 6.10. 2021 తేదీన ప్రారంభించారు. ఇలా ఏర్పా టైన 2 జిమ్ లతో ఎందరో ప్రజలు,యువకులు, మ హిళలు, క్రీడాకారులువాకర్స్ తమ ఆరోగ్యాన్ని మె రుగు పరుచుకొంటుండగా ఇటీవలి కాలంలో జిమ్ పరికరాలు ఒక్కొక్క టిగావిరిగిపోతువినియోగా ని కి దూరమవుతున్నాయిని,అలాంటి ప్రాధాన్యత క లిగిన ఓపెన్ జిమ్ లో పై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాకర్స్,యువత క్రీడాకా రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పరికరాలకు గ్రీస్ పెట్టక పోవడంతో శబ్దం వస్తున్నాయని, బాగు చేసే నాధుడే లేరని వాకర్స్, క్రీడాకారులు,యువత చెబుతున్నారు. మున్సిపల్ అధికారులు బాగు చే యించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో ఓ పెన్ జిమ్ నిర్వహణ మున్నాళ్ళ ముచ్చటగా మా రిందని ప్రజ లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్ర జల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రారంభించిన జిమ్ ల ను మునిసిపల్ పాలకవర్గం ఏర్పాటు చేయించినా వీటి మరమ్మత్తుల నిర్వహణ కు ఒక విభాగాన్ని ఏ ర్పాటు చేయకపోవడంతో ఒక మంచి ఆలోచనతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ల లక్ష్యం నీరుగారి పోతూప్రజా ధనం దుర్వినియోగం అయ్యే అవకా శాలున్నాయని వాకర్స్ అంటున్నారు. ఓపెన్ జిమ్ లోని పరికరాలు పూర్తి స్థాయిలో చెడిపోకముందే మున్సిపల్ పాలక వర్గం,అధికారులు మరమ్మత్తు లు చేయించి ఓపెన్ జిమ్ లను ప్రజలకు అందు బాటులో ఉంచాలని పట్టణయువత,క్రీడాకారులు వాకర్స్ కోరుతున్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే ఆల్ఫోర్స్ లక్ష్యం



**సుల్తానాబాద్ డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభనువెలికితీయడమే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల లక్ష్యమని ఆల్ఫోర్స్ అధి నేత నరేందర్ రెడ్డి ధీమవ్యక్తం చేశారు. ఈ మేరకు గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆదివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఏమాట్ 2024 పేరిట మ్యాథ్స్ ఒలంపియా టెస్ట్ ను నిర్వహించారు. జి ల్లాలోని పలుపాఠశాలలనుంచి 517మంది విద్యా ర్థులు పాల్గొని తమ ప్రతిభకు పదును పెట్టారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా రామానుజన్ జయంతి సందర్భంగా మాథ్స్ ఒలంపియాడ్ టెస్టు నిర్వహించి ఎంతోమంది వి ద్యార్థులకు బాసటగా నిలుస్తున్నామన్నారు. ప్రతి భగల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తు న్నామనీ, ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్వం పొందుతుందన్నారు. ప్ర తిభావంతులను గుర్తించి వారికి పారితోషంతో పా టు సర్టిఫికెట్స్ అందజేస్తున్నామని అన్నారు. ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు అధిక సంఖ్యలో పాల్గొనీవిజయవంతం చేసిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపా ల్ తో పాటు అధ్యాపబృందం పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో నేటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు

**జమ్మికుంట, డిసెంబర్ 15 (నినాదం న్యూస్) :** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించే ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నేటి నుండి జనవరి 14 వరకు ధనుర్మాస ముక్కోటి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి కందుల సుధాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ధనుర్మాస నెల ప్రారంభం కావడంతో పాటు జనవరి 9వ తేదీన గురువారం రోజున స్వామివారిని గ్రామ దేవాలయం నుండి ప్రధాన దేవాలయానికి తీసుకొని రావడం జరుగుతుంది. జనవరి 10న శు క్రవారం ఉదయం 5:30 గంటలకు వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడంతో పాటు గరుడ సేవ చేయించే భక్తులు 500 రూపాయలు చెల్లించి రసీదు ఉండాలని ఆలయ ఈవో సుధాకర్ తెలిపారు.

జనవరి 11 శనివారం రోజున కూడారై ఉత్సవం అమ్మవారి నోము, జనవరి 13న గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సుధాకర్ పేర్కొన్నారు. ధనుర్మాస ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గ్రూప్ -2 పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్ -2 పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సెయింట్ క్లారెట్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రం ప్రాంగణం, ముఖ్య పర్యవేక్షకులు గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పర్యవేక్షించాలని, అవసరమైన ఫర్నిచర్, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల 15, 16 తేదీలలో ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం 2 పేపర్లు ఉంటాయని, పరీక్ష కేంద్రంలో అనుమతిలేని సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూలు గేటు బయట తీసుకొని పరీక్షా సమయం పూర్తయ్యే వరకు భద్రపరచాలని, అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఉదయం పరీక్షకు 9:30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు గేట్లు మూసి వేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించవద్దని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని తెలిపారు. అనంతరం కాగజ్ నగర్ పట్టణంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో దరఖాస్తుదారుల వివరాలు నమోదు చేసే సమయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదరికాన్ని జయించాలంటే చదువు ఒక్కటే మార్గం

### -డా.పాల్వాయి హరీష్ బాబు




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 14 (నినాదం న్యూస్):** పేదరికాన్ని జయించాలంటే చదువు ఒకటే మార్గం అని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కాగజ్ నగర్ మండలం లోని గన్నారంలో గల ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల, ఎం జె పి బాలికల గురుకుల పాఠశాల లను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం పెంచడం అభినందనీయమని, విద్యార్థులు మంచి ఆహారం తీసుకుని చదువులపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. పేదరికాన్ని జయించాలంటే చదువు ఒక్కటే శరణ్యమని అన్నారు. గురుకుల పాఠశాల అభివృద్ధి, అసంపూర్తి భవనాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు, అధ్యాపక బృందంతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ వేణు గోపాల్, ప్రిన్సిపల్స్ రమ్య, వేణి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్, మాజీ జడ్పీటిసి పంద్రం పుష్పలత, మాజీ సర్పంచ్ ధోతుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మంగిలాల్, సామల తిరుపతి, శేఖర్, బాబురావు, దిలీప్, భుజంగ్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక 'క్రానిక్ కిడ్నీ డిసీజ్'

- క్లినిక్‌ను ప్రారంభించిన యశోద హాస్పిటల్స్
- మూత్రపిండాల వ్యాధులపై ప్రజలకు అవగాహన తప్పనిసరి : నెఫ్రాలజిస్ట్‌లు




**హైదరాబాద్, డిసెంబర్15 (నినాదం న్యూస్) :** భారతదేశంలో కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోవడం ఆందోళనకరం. మన దేశ జనాభాలో 17శాతం మంది ప్రజలు మూత్రపిండాల సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల మంది డయాలసిస్ దశకు చేరుకుంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ, దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకోసం 'క్రానిక్ కిడ్నీ డిసీజ్' క్లినిక్‌ను ఈరోజు పవిత్ర జగద్గురువు శ్రీ శివరాత్రి దేశికేంద్ర మహాస్వామీజీతో కలిసి యశోద హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్, గోరుకంటి రవీందర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులు జస్టిస్ ఆర్. దేవదాస్ (కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి), ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్, గోరుకంటి రవీందర్ రావు, మాట్లాడుతూ.. భారతదేశంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల భారం పెరుగుతోంది, భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల మంది కొత్త కిడ్నీ రోగులు డయాలసిస్ దశకు చేరుకుంటున్నారు, వీరిలో కేవలం ఇరవై వేల మంది రోగులకు మాత్రమే కిడ్నీ మార్పిడి అందించ బడుతుంది. మిగిలిన వారు డయాల సిస్ లో ఉండి, మార్పిడి కోసం వేచి ఉన్నారు. కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో (తెలంగాణ-ఆంధ్రప్రదేశ్) జనాభాలో 20శాతం కంటే ఎక్కువ మందిలో ఈ 'క్రానిక్ కిడ్నీ డిసీజ్' ప్రాబల్యం పెరుగుతున్నట్లు నివేదికలు చెప్తున్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకోసం ఒక ప్రత్యేక క్లినిక్ ఉండాలనే ఉద్దేశంతో ఈ 'క్రానిక్ కిడ్నీ డిసీజ్' క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్లు యశోద హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్, గోరుకంటి రవీందర్ రావు తెలిపారు. యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ, సీనియర్ నెఫ్రాలజిస్ట్-కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్. రాజశేఖర చక్రవర్తి, మాట్లాడుతూ.. 'క్రానిక్ కిడ్నీ డిసీజ్' ప్రమాదంలో ఉన్న వారందరూ ఈ క్లినిక్ లో తమ పేరు నమోదు చేసుకోవచ్చు. సీనియర్ నెఫ్రాలజిస్ట్ కన్సల్టేషన్‌తో సహా



ప్రోటోకలైజ్డ్ కేర్, డైటీషియన్ అత్యాధునిక పరికరాలు, మందులను ఉపయోగించి సీకేడీ నిర్వహణకు సలహా ఇస్తారు. ప్రమాదం ఉన్నవారు డయాబెటిక్ మెల్లిటస్, హైపర్ టెన్షన్, కిడ్నీ స్టోన్స్, దీర్ఘకాలంగా మందులు వాడుతున్న రోగులు, (నొప్పి నివారిణి యాంటీబయాటిక్స్ వంటివి), ఊబకాయం ఉన్న వ్యక్తులు, యొక్క కుటుంబ చరిత్ర ఉన్న రోగులు కోసం ఈ ప్రత్యేక క్లినిక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోగికి త్వరగా ఈ క్లినిక్ కు వచ్చినట్లయితే, 'క్రానిక్ కిడ్నీ డిసీజ్' యొక్క పురోగతిని నివారించడం సాధ్యమవుతుందని, డాక్టర్. రాజశేఖర చక్రవర్తి, తెలియజేసారు.



# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

- కోదాడ మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే పద్మావతి

**కోదాడ/రూరల్, డిసెంబర్ 15 (నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ రూరల్ పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. రూరల్ పరిధిలోని గుడిబండ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో పిఎసిఎస్ 22 లక్షలతో ఏర్పాటుచేసిన నాలుగు షాపులను ప్రారంభించడంతోపాటు, సిఆర్ఆర్ నిధులు 70 లక్షల రూపాయలతో కాపుగలనుండి గుడిబండ వరకు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కాపుగల్లు గ్రామంలో నాబార్డు నిధులు 76 లక్షల రూపాయలతో పిఎసిఎస్ గౌడన్ ప్రారంభించారు. అనంతరం తొగరాయి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు పదిలక్ష రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం చిమిర్యాల గ్రామంలో నిధులు రూ 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనం కు శంకుస్థాపన, సి ఆర్ ఆర్ నిధులు రూ 49 లక్షలతో చిమిర్యాల నుండి కొత్తగూడెం రహదారి శంకుస్థాపన, ఎం ఆర్ ఆర్ నిధులు 52 లక్షలతో చిమిర్యాల నుండి మంగలి తండా వరకు రహదారి శంకుస్థాపన చేసారు. రెడ్లకుంట గ్రామంలో ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులు రూ 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, టి పి సి సి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు, మండల ముఖ్య నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# ఇంట్లో ఆ బాధ్యత తల్లులదే

## - కుటుంబ రక్షణపై హోంమంత్రి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, డిసెంబర్15 (నినాదం న్యూస్) :** ప్రతి ఇంట్లో తల్లి పోలీస్‌గా మారి కుటుంబాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ ఆడపిల్లలకు చెప్పే జాగ్రత్తలు.. ఇళ్లలో మగపిల్లలకు కూడా చెప్పాలని, అప్పుడే మహిళలపై ఆగడాలు, అరాచకాలు తగ్గిపోతాయని చెప్పారు. గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకోవడం హీరోయిజం కాదని, ఆడపిల్లలను రక్షించిన వాళ్లే అసలైన హీరోలని అనిత పేర్కొన్నారు. పాదయాత్రలో గంజాయి బాధితుల గోడు విన్నప్పుడే నారా లోకేష్ ఉక్కుపాదం మోపాలన్న నిర్ణయం తీసుకున్నారని అనిత వ్యాఖ్యానించారు. గంజాయి, మాదకద్రవ్యాల నివారణకు డేగకన్ను కోసం వేసేందుకే 'ఈగల్' తెచ్చామన్నారు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా దాని వెనుక గంజాయి ఉంటోందని చెప్పారు. యువత కూడా ఆడపిల్లల్లో తల్లిని, చెల్లిని చూడాలని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు.

# పుష్ప2 ది రూల్ బాక్సాఫీసు వసూళ్లు రికార్డు బద్దలు..

- పది రోజుల్లోనే రూ.1,292 కోట్ల వసూళ్లు..!



టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2: ది రూల్' సినిమా వసూళ్లలో రికార్డులు నెలకొల్పుతోంది. థియేటర్లలో రిలీజైన 10 రోజుల్లోనే రూ.1,292 కోట్లు రాబట్టిందని సినిమా నిర్మాతలు ఆదివారం తెలిపారు. ఇందులో కేవలం బాలీవుడ్ లోనే రూ.507.50 కోట్లు వసూలు చేసింది. ప్రముఖ దర్శకుడు సుకుమార్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న తెలుగు సినిమా 'పుష్ప2: ది రూల్' ను హిందీ, తమిళం, కన్నడం, బెంగాలీ, మలయాళం భాషల్లో డబ్బింగ్ చేశారు. ఈ సినిమాలో రష్మిక మందాన, ఫహద్ ఫాసిల్ కూడా నటించారు. 2021లో విడుదలైన బ్లాక్ బస్టర్ సినిమా 'పుష్ప'కు స్వీకెల్ 'పుష్ప2: ది రూల్'. ఈ నెల ఐదో తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది పుష్ప2: ది రూల్ సినిమా. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించారు. సినిమా బాక్సాఫీసు వసూళ్లపై మైత్రీ మూవీ మేకర్స్ 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా పోస్ట్ చేశారు. స్థూలంగా 2024 భారత సినిమా వసూళ్లలో ఇది అత్యధికం అని పేర్కొన్నారు. చపుష్ప2 ది రూల్ సినిమా రిలీజైన 10 రోజుల్లోనే రూ.1292 కోట్ల వసూళ్లతో రికార్డు సాధించింది అని తెలిపారు. చ2024 హయ్యర్ గ్రాసర్ పుష్ప2, చపుష్ప2, చవైల్డ్ ఫైర్ పుష్ప, చఐకాన్ స్టార్ ఏ అల్లు అర్జున్, దిసీజ్ డీఎస్పీ,చసుకుమార్ రైటింగ్స్, మైత్రీ అఫిషియల్ తదితర ట్యాగ్స్ జత చేసింది.

# మంచు కుటుంబంలో మరో వివాదం..

## - మనోజ్‌ను మళ్లీ టార్గెట్ చేసిన విష్ణు



మంచు ఫ్యామిలీలో వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. జల్‌పల్లిలో మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి.. మంచు మనోజ్ గేట్ బద్దలుకొట్టిన ఘటన మరవకముందే తాజాగా మరో వివాదం చోటుచేసుకుంది. ఇంట్లో కరెంట్ ఆపేసి తనను చంపాలని చూస్తున్నారని పహాడీషరీఫ్ పీఎస్‌లో మరోసారి ఫిర్యాదు చేయనున్నాడు మంచు మనోజ్ కుమార్. మోహన్ బాబు భార్య.. మంచు మనోజ్ తల్లి నిర్మల దేవి బర్త్‌డే పార్టీ శనివారం రాత్రి జరుగుతుండగా.. మంచు విష్ణుకి చెందిన మనుషులు జనరేటర్‌లో పంచదార పోశారంటూ ఆరోపించారు. దీంతో తన ఇంట్లో విద్యుత్ సరఫరా ఆగిపోయిందని.. చీకట్లో ఉన్న మమ్మల్ని అటాక్ చేయాలనే ఇలా చేశారంటూ మనోజ్ వెల్లడించారు.


## మీడియాకు బహిరంగ క్షమాపణలు

# తెలిపిన మోహన్ బాబు



టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు మీడియాకు బహిరంగ క్షమాపణలు తెలిపాడు. మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో జర్నలిస్ట్‌కు తీవ్రగాయాలు కాగా.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలి అంటూ జర్నలిస్ట్ సంఘాలు అన్నీ ధర్నా చేయడం మొదలు పెట్టాయి. ఈ క్రమంలోనే యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ రంజిత్‌ను కలిసిన మోహన్ బాబు అతడికి బహిరంగ క్షమాపణలు తెలిపాడు. అనంతరం అతడి కుటుంబాన్ని పరమర్శించి.. ఆయన కుటుంబసభ్యులకు సారీ చెప్పారు. మోహన్ బాబుతో పాటు మంచు విష్ణు కూడా జర్నలిస్ట్ రంజిత్‌ను కలిసి పరమర్శించాడు. కాగా.. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.

## విడుదల తేదీ ప్రకటించిన అనుష్క 'ఘాటి'.. రిలీజ్ ఎప్పుడంటే.?



అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాట ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ మూవీని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను వదిలింది. ఈ సినిమాలో అనుష్క ట్రైబల్ అమ్మాయి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. భారతదేశంలోని కొండ లోయలలో నివసించే జీవితాల ఆధారంగా ఈ సినిమా రానుంది. ఇందులో అనుష్క ఒక బాధితురాలి నుంచి క్రిమినల్‌గా, అనంతరం లెజెండ్‌గా ఎలా మారింది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే అంటూ మేకర్స్ తెలిపారు. ఇక కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది. ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.


# మెగాస్టార్ చిరంజీవితో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్..



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జైలు నుంచి విడుదలైన అనంతరం మొదటి సారిగా చిరంజీవి ఇంటికి వెళ్లిన విష యం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని చిరం జీవి నివాసానికి బన్నీనే స్వయంగా కారు నడుపుకుంటూ తన ఫ్యామిలీతో కలిసి వెళ్లాడు. ఇక మెగాస్టార్ ఇంట్లో దాదాపు గంటన్నరసేపు గడిపిన అల్లు అర్జున్ చిరంజీవి ఫ్యామిలీతో కలిసి లంచ్ చేశాడు. అనంతరం తన అరెస్ట్‌కు సంబంధించి కేసు ఘటనపై చిరు అల్లు అర్జున్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నా డు. కేసుకు సంబంధించిన వివరాలు తెలుసుకున్న చిరు అనంతరం బన్నీకి న్యాయపరమైన సలహాలు ఇచ్చినట్లు తెలుస్తుంది. అల్లు అర్జున్ బయటికి రావ డానికి లాయర్ నిరంజన్ రెడ్డి కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ కోసం నిరంజన్ రెడ్డి వాదించడంలో చిరుతో పాటు ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక పాత్ర పోషించాడు.

# బిగ్‌బాస్ సీజన్ 8 గ్రాండ్ ఫినాలే

## - ప్రైజ్ మనీ ఎంతో చెప్పేసిన నాగార్జున




బుల్లితెర ప్రేక్షకుల ఫేవరేట్ రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగు సీజన్ 8 మరికొన్ని గంటల్లో ముగియనున్న విషయం తెలిసిందే. 15 వారాలుగా అభిమానులను అలరిస్తూ వస్తున్న ఈ షో నేడు గ్రాండ్ ఫినాలే జరుపుకుంటుంది. 22 మంది కంటెస్టెంట్‌లు పాల్గొన్న ఈ షోలో ప్రస్తుతం ఐదుగురు మాత్రమే మిగిలారు. ఇందులో అవినాష్?, నిఖిల్?, గౌతమ్?, ప్రేరణ, నబీల్ గ్రాండ్? ఫినాలేకు చేరుకోగా.. టైటిల్ విన్నర్ ఎవరు అనేది నేడు తెలియనుంది. ఈ ఐదుగురు కంటెస్టెంట్‌లలో నిఖిల్‌తో పాటు గౌతమ్‌ల మధ్య టఫ్ ఫైట్ నడుస్తుండగా.. గౌతమ్ టైటిల్ విన్నర్‌గా నిలవబోతున్నాడని ఇప్పటికే సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఈ సీజన్ టైటిల్ విన్నర్ అయ్యేవారికి సంబంధించిన ప్రైజ్ మనీని నాగార్జున రివీల్ చేశారు. బిగ్?బాస్? తెలుగు టైటిల్ విన్నర్‌కు దాదాపుగా రూ. 54.99, 999 లక్షల వరకు ప్రైజ్ మనీ రాబోతున్నట్లు వెల్లడించారు. అయితే ఈ ప్రైజ్‌మనీకి నాగార్జున ఒక్క రూపాయి యాడ్? చేస్తూ.. రూ.55 లక్షల ప్రైజ్ మనీ అని తెలిపారు. ఈ ప్రైజ్‌మనీతో పాటు విన్నర్‌కు మారుతి కారు కూడా బహుమతిగా అందుకోబోతున్నట్లు సమాచారం.

## బాలకృష్ణ అఖండ2తో పాపులర్ హీరోయిన్ కూతురు ఎంట్రీ..!

తెలుగు ప్రేక్షకులు ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో టాప్‌లో ఉంటుంది అఖండ 2 బాలకృష్ణ బోయపాటి శీను క్రేజీ కాంబోలో వస్తోన్న ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది.

ఈ సినిమాతో టాలీవుడ్ సీనియర్ నటి కూతురు సిల్వర్ స్క్రీన్‌పైకి ఎంట్రీ ఇవ్వబోతుందన్న న్యూస్ ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ ఆ నటి ఎవరనే కదా మీ డౌటు. అలనాటి అందాల తార లయ కూతురు శ్లోక. అఖండ 2తో శ్లోక ఎంట్రీ దాదాపు ఫైనల్ అయిపోయినట్టేనని తెలుస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఇదే నిజమైతే మరి శ్లోక కోసం బోయపాటి ఎలాంటి పాత్రను రెడీ చేశాయనేది ఆసక్తి నెలకొంది. ఈ అప్‌డేట్ అఫీషియల్ అయితే మాత్రం శ్లోక్‌కు గ్రాండ్ డెబ్యూ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సీక్వెల్‌ను మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరో స్థాయికి తీసుకెళ్లడం ఖాయమని రీసెంట్‌గా విడుదల చేసిన ప్రోమో చెప్పకనే చెబుతోంది. ఈ నేల అసురుడిది కాదురా.. ఈశ్వరుడిది అంటూ ప్రోమోలో బాలకృష్ణ చెబుతున్న డైలాగ్స్ అంచనాలు పెంచేస్తున్నాయి. బోయపాటి అఖండ 2లో బాలకృష్ణను ఎలాంటి రౌద్రరూపంలో చూపిస్తాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఫస్ట్ పార్టులో ప్రగ్యాజైశ్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ లో నటించగా.. శ్రీకాంత్, జగపతిబాబు, పూర్ణ కీలక పాత్రలు పోషించారు.

